పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 86 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) శనివారం 27-6-2026 పేజీలు 12 వెల 5/-

### మూసీ రివర్ బెడ్ నిర్వాసితులకు

## 'డబుల్' ఇళ్లు!

**నెక్లెస్ రోడ్డులో మూసీ ప్రాజెక్టు నమూనా**

**భూసేకరణకు.. పరిహారం లేదా టీడీఆర్**

**నిర్వాసితులే ఎంచుకోవాలి**

**మూసీ మొదటి దశ ప్రాజెక్టుపై సమీక్షలో సీఎం రేవంత్**



**హైదరాబాద్, జూన్ 26 మీడియా టుడే**
మూసీ రివర్ బెడ్‌లో ఉన్నవారికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికా రులను ఆదేశించారు. మూసీ మొదటి దశ ప్రాజెక్టుపై శుక్రవారం ఎంసీహెచ్ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివ్ష?సరెడ్డి, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయ్టు?షరంజన్, మూసీ రివర్ ఫ్రంట్ డెవల్‌పమెంట్ ఎండీ నర్సింహారెడ్డి, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, సీఎంఓ కార్యదర్శి మాణిక్‌రాజ్, పురపాలకశాఖ అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. భూ సకరణ కోసం ఆసక్తి ఉన్న వాళ్లకు టీడీఆర్ ఇవ్వాలని, లేకపోతే నష్ట పరిహారం చెల్లించాలని సూచించారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం తీసుకుంటున్న డిఫెన్స్ భూముల్లో ఉన్న నిర్మాణాలను రాష్ట్ర ప్రభుత్వమే తరలించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రజల సందర్శన కోసం మూసీ ఎక్స్పీరి యన్స్ సెంటర్‌ను నక్లెస్ రోడ్‌లో ఏర్పాటు చేయాలని, మూసీ ప్రాజెక్టు లో చేపట్టబోయే పనులు సెంటర్లో ప్రతిబింబించాలని, ప్రాజెక్టుపైన ప్రజల అభిప్రాయాలను తీసుకోవాలని సీఎం సూచించారు.

# అయ్యో రామా!

## అయోధ్య ఆలయంలో దొంగలు పడ్డారు

**కెమెరాల కళ్లుగప్పి కోట్లు కొల్లగొట్టారు**

**దోచుకున్న సొమ్ము టాయ్‌లెట్లలో దాచారు!**

**కౌంటింగ్ గదిలోనే సిబ్బంది చౌర్యం**

**అక్రమాలు తెలిసినా పట్టించుకోని ట్రస్టు**

**ప్రధాన కార్యదర్శి రాయ్ సన్నిహితుడు టిన్నూ**

**కీలక సూత్రధారి.. సిట్ నివేదికలో వెల్లడి**

**8 మంది అరెస్ట్.. రూ.79 లక్షలు స్వాధీనం**

**ట్రస్టుకు రాయ్, మిశ్రా రాజీనామా**



**లఖ్‌నవూ, జూన్ 26: మీడియా టుడే**
అయోధ్య రాముడి హుండీకే కన్నం వేశారు. రామ భక్తులు భక్తితో సమర్పించుకున్న సొమ్ములను కాజేశారు. 'ఇంటి దొంగలు' విచ్చలవిడిగా రెచ్చిపోయారు. అయోధ్య రామాలయానికి ఇచ్చిన నగలు, వెండి ఇటుకలు, భూరి విరాళాల మాయంపై ఇప్పటికే పలు ఆరోపణలు వెలువడుతుండగా.. ఆలయంలోనే జరిగిన హుండీ, విరాళాల సొమ్ము స్వాహా సంగతులను ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) బయటపెట్టింది. శ్రీరామజన్మభూమి తీర్థ్ క్షేత్ర ట్రస్టు ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్‌కు అత్యంత సన్నిహితుడైన టిన్నూ యాదవ్ ఇందులో కీలక సూత్రధారి అని తేల్చింది. అతడితో పాటు 8 మందిని గురువారం రాత్రి అరెస్టుచేసి.. శుక్రవారం కోర్టు ముందు హాజరుపరచింది. 'సిట్' ప్రాథమిక నివేదిక ప్రకారం.. రామాలయంలో విరాళాల లెక్కింపు గదిలోనే సిబ్బంది చేతివాటం ప్రదర్శించారు. ఎవరూ గమనించకుండా హుండీల నుంచి నగదు మాయం చేశారు. అలా దోచుకున్న డబ్బును టాయ్‌లెట్లలో దాచిపెట్టి, ఆ తర్వాత వీలు చూసుకుని తమతోపాటు తీసుకెళ్లి పంచుకునే వారు. ఇంకా... విరాళాల సొమ్ము వంద నోట్ల చొప్పున కట్టలుగా కట్టిన తర్వాత... ప్రతి కట్టలో అదనంగా మరిన్ని నోట్లు కుక్కేవారు. బ్యాంకుకు తీసుకెళ్లేటప్పుడు ఆ కట్టల నుంచి అదనపు నోట్లు తీసేసుకునేవారు. ఈ క్రమంలో సీసీ కెమెరాల కళ్లూ కప్పారు. ఒక ఉద్యోగి సీసీటీవీ కెమెరాకు అడ్డంగా నిలబడేవాడు. అదే సమయంలో మరో ఉద్యోగి నోట్ల కట్టల నుంచి డబ్బు మాయం చేసేవాడు. వాస్తవానికి బ్యాంకుల్లో జమచేసిన నిధుల వివరాలపై ఆరా తీస్తుండగా.. డబ్బు దొంగతనంపైనా ఆలయ ట్రస్టు అధికారులకు అనుమానం వచ్చింది. విరాళాల పెట్టెల్లో డబ్బు తగ్గడం వీరు గుర్తించారు. రూ.500 నోట్ల పెట్టెల్లో రూ.6-7 లక్షలు తగ్గడం గమనించారు. కొన్ని వారాల పాటు ఇలా జరిగినట్లు తేలింది. అనుమానం పెరగడంతో విరాళాలు లెక్కించే గదిలో రహస్య కెమెరాలు అమర్చారు. వాటిలో వారంపాటు రికార్డయిన దృశ్యాలను పరిశీలించినపుడు ఈ వివరాలు తెలిశాయి. 2024లో అయోధ్య మందిర ద్వారాలు తెరచినప్పటి నుంచి... అంటే ఆలయ ప్రారంభోత్సవం జరిగిననాటి నుంచే ఈ రాకెట్ నడుస్తున్నట్లు సిట్ నివేదికలో పేర్కొన్నట్లు సమాచారం.

## రాష్ట్ర బీజేపీకి అధిష్ఠానం చికిత్స!

- రేపు రాష్ట్రానికి పార్టీ జాతీయాధ్యక్షుడు నితిన్ నబీన్
- అంతర్గత సమస్యలు, పని చేయని నేతలపై నజర్
- 4 మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికలపై దిశానిర్దేశం

**హైదరాబాద్, జూన్ 26 మీడియా టుడే**
తెలంగాణలో అధికారంలోకి రావటమే లక్ష్యంగా పావులు కదుపుతున్న బీజేపీ.. అందుకు క్రమంగా కార్యాచరణ మొదలు పెడుతోంది. ప్రధాని మోదీ ఇటీవలే రాష్ట్ర పర్యటనకు వచ్చి వెళ్లగా.. ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ఆదివారం రాష్ట్రానికి రానున్నారు. పార్టీ బలోపేతం, నాయకుల మధ్య సమన్వయం పెంచటం, త్వరలో జరిగే నాలుగు మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ఆయన మూడు రోజులపాటు రాష్ట్ర నేతలతో సమావేశాలు నిర్వహించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మల్కాజిగిరి, వరంగల్ మున్సిపల్ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సత్తా చాటేలా రాష్ట్ర నేతలకు దిశా నిర్దేశం చేస్తారని పేర్కొన్నాయి. రాష్ట్ర బీజేపీలో కొంతమంది నాయకులు పెద్ద పదవుల్లో ఉన్నా.. క్రియాశీలంగా పనిచేయటం లేదని అధిష్ఠానానికి ఫిర్యాదులు వెళ్లాయి. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు కష్టపడుతున్నా, ఆయన బృందంలోని ఎక్కువ మంది సొంత పనులకే పరిమితమవుతున్నారన్న విషయం ఢిల్లీకి చేరింది. ఒకటిరెండు మోర్చాలు తప్ప.. జిల్లా పార్టీ అధ్యక్షులు కూడా ఆశించిన స్థాయిలో పనిచేయడం లేదన్న అభిప్రాయం క్యాడర్‌లో ఉంది. ప్రధానిగా మోదీ 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా 15 రోజులపాటు నిర్వహించిన కార్యక్రమాలకు కూడా కొందరు నేతలు హాజరు కాలేదు. అలాంటి నేతలందరికీ నితిన్ నబిన్ హెచ్చరికలు జారీచేయబోతున్నారని కొందరు ముఖ్యనేతలు పేర్కొంటున్నారు.



మున్సిపల్ ఎన్నికల సమయంలో చైర్మన్, వైస్ చైర్మన్ ఓటింగ్ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎ?సకు సమాన దూరం పాటించాలని హైకమాండ్ నిర్దేశించినా కొందరు పట్టించుకోలేదని పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి అభయ్ పాటిల్ అధిష్ఠానానికి నివేదిక అందించినట్లు సమాచారం. ఈ అంశంపైనా నబిన్ దృష్టి పెట్టనున్నారని తెలిసింది. కాగా, రాష్ట్ర బీజేపీ ముఖ్యనేతలు శుక్రవారం అర్ఎస్ఎస్ సహ కార్యవాహ్ అరుణ్‌కుమార్‌తో సమావేశమయ్యారు. సమావేశంలో రాంచందర్‌రావు, కిషన్‌రెడ్డి, సంజయ్ సహా ముఖ్యనేతలు పాల్గొన్నట్లు సమాచారం.

## ఆస్తి కోసం హత్య

**నాగర్‌కర్నూల్ క్రైం, జూన్ 26 మీడియా టుడే**
ఆస్తి కోసం కట్టుకున్న భర్తనే అల్లుడు, కూతురు సహకారంతో హత్య చేసింది. తర చూ గొడవ పడుతూ అమ్మపల్లి యాదయ్య (54)ను ఆయన భార్య అమ్మపల్లి అలివేలు, కూతురు బండారి పద్మ, అల్లుడు బండారి ఆంజనేయులు తలపై ఇనప రాడ్డుతో కొట్టి గొంతు నులిమి చంపేశారు. ఈ సంఘటనలో ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తు న్నట్లు డీఎస్పీ శ్రీనివాస్‌యాదవ్, సీఐ అశో క్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డీఎస్పీ వివరాలు వెల్ల డించారు. తిమ్మాజిపేట మండలం ఆవంచ గ్రామానికి చెందిన అమ్మపల్లి యాదయ్య అలి వేలు దంపతులకు ఒకే ఒక కూతురు పద్మ ఉన్నా రు. పద్మకు గత 12ఏళ్ల క్రితం మిడ్జిల్ మండలం బోయినపల్లి గ్రామానికి చెందిన ఆంజనేయులుతో వివాహమైంది. అత్త అలివేలు, అల్లుడుతో చ నువుగా మెలిగి ఉండేది. ఇదే అదునుగా అత్త తో అల్లుడు వివాహేతర సంబంధం కొనసాగించాడు. అత్తను మచ్చిక చేసుకున్న క్రమం లో అల్లుడు మామ యాదయ్య పేరున ఉన్న భూమి (ఒక ఎకరం 20గుంటలు)ని తన పే ర చేయాలని తరచూ ఒత్తిడి తెచ్చేవాడు.

## 'రైతు భరోసా'లో

# కొత్త రైతులు!


**ఈ నెల 15 నాటికి పాస్‌పుస్తకం వచ్చినవారికే**

**జూలై 5 వరకు లబ్ధిదారుల నమోదుకు అవకాశం**

**పథకం కోసం నిధులు సమీకరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం**

**బహిరంగ మార్కెట్ నుంచి రూ.7 వేల కోట్ల రుణం**

**ఈ నెల 30న రైతుల ఖాతాలకు నగదు బదిలీ**



**హైదరాబాద్, జూన్ 26 మీడియా టుడే**
రైతు భరోసా పథకంలో కొత్త రైతులు చేరేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పటివరకు ఈ పథకంలో నమోదు చేసుకోని రైతులు, కొత్తగా పట్టాదారు పాస్‌పుస్తకాలు పొందిన రైతులు.. సంబంధిత ధ్రువపత్రాలు సమర్పించి, తమ పేర్లు నమోదు చేసుకునేందుకు గడువు తేదీలు ప్రకటించింది. ఈ నెల (జూన్) 15వ తేదీ నాటికి పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు.. రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. అర్హులైన రైతులు తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణాధికారి (ఏఈవో)కి గానీ, మండల వ్యవసాయ అధికారి (ఎంఏవో)కి గానీ దరఖాస్తులు, ధ్రువపత్రాలు సమర్పించాలని ఉత్తర్వులు జారీ చేసింది. దరఖాస్తుతోపాటు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్ మొదటి పేజీ జిరాక్సు కాపీలతోపాటు రైతుభరోసా దరఖాస్తు ఫారాలను సమర్పించాలని పేర్కొంది. దరఖాస్తులు, ధ్రువపత్రాలు సమర్పించేందుకు జూలై 5 చివరి తేదీగా ప్రకటించింది. కాగా వ్యవసాయశాఖ అధికారులు సీసీఎల్ఏ డేటా ఆధారంగా దరఖాస్తులు తీసుకొని.. రైతుభరోసా పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తే లబ్ధిదారుల జాబితాలో కొత్త రైతులు చేరిపోతారు. రైతుభరోసా పథకానికి ప్రభుత్వం నిధులు సమీకరిస్తోంది. 30న రైతుల ఖాతాల్లో రైతుభరోసా పెట్టుబడి సాయం జమ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. ఖమ్మం జిల్లా చింతకాని మండలంలో నిర్వహించే బహిరంగసభలో ఈ నిధులను సీఎం విడుదల చేయనున్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం బహిరంగ మార్కెట్ నుంచి ఒకేసారి 7 వేల కోట్ల రుణం తీసుకునేందుకు ఏర్పాట్లు చేసింది. ఈ మేరకు ఆర్బీఐకి ఇండెంట్ పెట్టింది. 13 ఏళ్ల కాలపరిమితితో రూ.1000 కోట్లు, 18 ఏళ్ల కాలపరిమితితో రూ.2 వేల కోట్లు, 23 ఏళ్ల కాలపరిమితితో రూ.2 వేల కోట్లు, 29 ఏళ్ల కాల పరిమితితో రూ.2 వేల కోట్ల చొప్పున ప్రభుత్వం రుణంతీసుకోనుంది. ఈ నిధులు ఈ నెల 30న ప్రభుత్వ ఖజానాలో జమ కానున్నాయి. వీటిని రైతుభరోసా పథకానికి ప్రభుత్వం వినియోగించనుంది. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 73 లక్షల మంది పట్టాదారులు ఉన్నారు. నిరుడు ఖరీఫ్ సీజన్‌లో వీరికి ప్రభుత్వం 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల నగదు బదిలీ చేసి రికార్డు సృష్టించింది. ఇప్పుడు కూడా అదే పద్ధతిలో వేసే అవకాశాలున్నాయి. ఈ మేరకు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేసినట్లు తెలిసింది. మొదటి రోజు ఒక ఎకరం వరకు భూ విస్తీర్ణం ఉన్న పట్టాదారులకు ఎకరానికి రూ.6 వేల చొప్పున చెల్లించాలంటే రూ.900 కోట్ల నిధులు అవసరమవుతాయి. ఒకవేళ రెండెకరాల వరకు నగదు బదిలీ చేస్తే రూ.2,400 కోట్లు అవసరం పడతాయి. రోజుకో ఎకరం చొప్పున పెంచుకుంటూ.. 10 ఎకరాలకు మించి భూమి ఉన్న రైతులకు ఒకేసారి నగదు బదిలీ చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. ఈ నెల 30న ప్రారంభిస్తే.. మధ్యలో జూలై 5న ఆదివారం వస్తోంది. ఆ రోజు మినహాయిస్తే.. 8 రోజుల్లోనే నగదు బదిలీ ప్రక్రియ పూర్తిచేయాలని వ్యవసాయశాఖ నుంచి ప్రభుత్వానికి ప్రతిపాదనలు వెళ్లినట్లు సమాచారం. కాగా, రాష్ట్రంలో మొత్తంగా కోటిన్నర ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. ఎకరానికి రూ.6 వేల చొప్పున చెల్లించాలంటే రూ. 9 వేల కోట్లు అవసరమవుతాయి. రెండు పంటలకు కలిపి రూ.18 వేల కోట్లు అవుతాయి. అందుకే గత బడ్జెట్‌లో రూ.18 వేల కోట్లను రైతుభరోసాకు ప్రభుత్వం కేటాయించింది. గడిచిన యాసంగి సీజన్‌లో రెండెకరాల వరకు మాత్రమే ప్రభుత్వం రైతుభరోసా చెల్లించింది. ఈ ఖర?ఫలో మాత్రం పూర్తిస్థాయిలో చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. అప్పు తీసుకునే రూ.7 వేల కోట్లకు మరో రూ.2 వేల కోట్లు జోడించనుంది.

### మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై

## కొనసాగుతున్న ఉత్కంఠ



**న్యూఢిల్లీ, జూన్ 26: మీడియా టుడే**
కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై ఉత్కంఠ కొనసాగుతోంది. జూన్ 28 లేదా జూన్ 29వ తేదీన కేంద్ర మంత్రి వర్గ పునర్వ్యవస్థీకరణ జరిగే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. గురువారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా సమావేశమ య్యారు. ఈ సందర్భంగా ద్రౌపది ముర్ముతో మంత్రివర్గ విస్తరణకు అనుకూలమైన తేదీలపై ఆయన చర్చించినట్లు తెలుస్తుంది. కొత్త మంత్రివర్గంలోకి ఆర్బీఐ మాజీ గవర్నర్, ప్రధాని ముఖ్య కార్యదర్శి శక్తి కాంత దాస్‌కు మంత్రివర్గంలో స్థానం దక్కే అవకాశం ఉందని సమాచారం. అలాగే ప్రస్తుత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శాఖ మారుస్తారనే ప్రచారం సాగుతోంది. ఆమెకు విద్యాశాఖ కేటాయిస్తారనే చర్చ నడుస్తోంది. కేంద్ర మాజీ మంత్రి అనురాగ్ ఠాకూర్‌ను మళ్లీ మంత్రివర్గంలోకి తీసుకుంటారు. ఎన్‌డీఏకు మద్దతు ఇచ్చిన శివసేనకు ఈ మంత్రివర్గంలో చోటు లభించే అవకాశం ఉంది. ఆ పార్టీ ఎంపీ శ్రీకాంత్ షిండేకు మంత్రి పదవి లభించనుంది. కొత్త మంత్రుల జాబితాలో ఎంపీలు అరుణ్ గోవిల్, విష్ణుదత్ శర్మ, జనార్దన్ సింగ్ సిగ్రీవాల్ పేర్లు వినిపిస్తున్నాయి. వచ్చే ఏడాది ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అందుకోసం ప్రస్తుత ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరిని కేబినెట్ నుంచి తప్పించే అవకాశం ఉంది. పంజాబ్‌లో పార్టీ బలోపేతం కోసం రవ్‌నీత్ బిట్టు స్థానంలో తరుణ్ చుగ్‌కు స్థానం కల్పించనున్నారు. కేంద్ర మంత్రి ప్రతాప్ రావు జాదవ్‌తోపాటు మనోహర్ లాల్ ఖట్టర్ శాఖలు మార్చే అవకాశం ఉంది. కేంద్ర మంత్రులు ధర్మేంద్ర ప్రదాన్, హర్దీప్ సింగ్ పూరీతోపాటు అరడజను మంది సహాయ మంత్రులను మంత్రివర్గం నుంచి తప్పించే అవకాశం ఉందనే ప్రచారం కొనసాగుతోంది.

## చల్లారుతున్న చమురు మంట

**- 70 డాలర్లకు బ్యారల్ ధర - మార్కెట్లో మళ్లీ ఇరాన్ క్రూడ్**

**న్యూఢిల్లీ: మీడియా టుడే**
పెరుగట విరుగుట కొరకే అనే సామెత ముడి చమురు ధర విషయంలో మరోసారి రుజువవుతోంది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడితో చుక్కలంటిన ముడి చమురు ధర ప్రస్తుతం నేలచూపులు చూస్తోంది. శుక్రవారం అంతర్జాతీయ మార్కెట్లో బ్యారల్ బ్రెంట్ రకం ముడి చమురు ధర 70 డాలర్లకు దిగి వచ్చింది. ఒక దశలో ఇది 69 డాలర్లకు చేరి ఇంట్రాడే కనిష్ఠ స్థాయిని కూడా తాకింది. ఇది ఏడాది ఫిబ్రవరిలో యుద్ధం ప్రారంభమైనపుడు ఉన్న ధర కంటే తక్కువ.తీవ్ర బేరసారాల తర్వాత ఎట్టకేలకు అమెరికా-ఇరాన్ మధ్య 60 రోజుల శాంతి ఒప్పందం కుదిరింది. దీంతో ఇరాన్ కూడా తన వద్ద భారీగా పేరుకుపోయిన చమురును ఎగుమతి చేసేందుకు సిద్ధమవుతోంది. ఇరాన్ పెట్రోలియం శాఖ మంత్రి ఇందుకోసం ఇటీవలే మన దేశానికి వచ్చి వెళ్లారు. పశ్చిమాసియాలోని ఇతర దేశాలతో పోలిస్తే బ్యారల్‌కు 3 నుంచి 4 డాలర్ల డిస్కౌంట్‌తో భారత్‌కు చమురు సరఫరా చేసేందుకు సిద్ధమని ఈ పర్యటనలో ఆయన భారత్‌కు ఆఫర్ ఇచ్చినట్టు సమాచారం. మరోవైపు యుద్ధం చల్లారడంతో ఇతర గల్ఫ్ దేశాలూ భారీగా చమురు ఎగుమతులకు సిద్ధమయ్యాయి.

మీడియా టుడే
శనివారం,జూన్ 27, 2026

# అఖిల పక్షమా...!అక్రమార్కుల పక్షమా

**శశిధర్ గౌడ్ అడిగిన నిధుల దుర్వినియోగం పై ప్రభుత్వ చలానాతో ఆధారాలు చూపెట్టండి..!!**

**తప్పుడు వార్తలు అని నిందలు కాదు.. నిధుల ఆధారం ప్రజలకు చూపండి...!**

**ఆధారాలతో అడుగుతేనే ఇంతటి ఐక్యతన...! - మీ అన్ని పార్టీల ఐక్యతకు మా జర్నలిజం వందనాలు...!**

**కానీ అవకతవకల నిధులపై 100% ఆర్టిఐలో అడుగుతాం..!- ప్రజలకు సమాధానం చెప్పిస్తాం...!**

**నాన్ అక్రెడిటషన్ జర్నలిస్ట్ అసోసియేషన్...!**





**మీడియా టుడే న్యూస్ జూన్ 26**

వీపనగండ్ల ప్రజలకు అందవలసిన పథకాలు, రావలసిన నిధులు, బరా బర్ చేరవలసిందే.. ఇవ్వవలసిందే.. ఇక పై గ్రామ పంచాయతీ నిధులపై గ్రామ పంచాయతీ నోటీస్ బోర్డులోపొందపరచవలసిందే. లేకపోతే మా కలం కథనాలు ఆగవు. మీరు మా గొంతు నొకకెందుకు ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని కుతంత్రాలు పన్నినా ఎందరు ఏకమైనా 4000/- రూపాయల లెక్క తెలవలసిందే.. అదే విధంగా గత ఐదు సంవత్సరాల నుండి వచ్చిన నిధులు, వాడిన నిధులలో ప్రజలకు అందింది లెక్క తేలల్సిందే..? అక్రమార్కులు తిన్నది ఎంతఅన్నదికక్కవలసిందే.. అనే లెక్కనా నాన్ అక్రెడిటేషన్ జర్నలిస్ట్అసోసియేషన్ ఆధ్వర్యంలో డేగ కన్నుతో పర్యవేక్షణ జరుగుతూనే ఉంటుంది. అదేవిదంగా ప్రభుత్వం నిధుల దుర్వినియోగంపై ప్రజా అవసరాల కోసం నాజా జాతీయ అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్దారం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం సైతం అందజేస్తాం. ఆర్టిఐ ద్వారా ప్రజలకు ప్రతి సమాచారం చేరువ చేస్తాం. సొమ్ము ఒకరిది సోకు ఒకరిది అనే ప్రజా ధనంతో కాసులుసంపాదిస్తున్న అక్రమ అధికారులపై చరమగీతంపలుకుతాం. జర్నలిజం అంటే కాసుల కక్కుర్తికి ప్రజల ధనం ఎంత దుర్వినియోగం అయినాప్రశ్నించకపోవటం ఉండదు అనే నాణుడికి చరమ గీతం పలుకుతాం...!! ఇక అఖిల పక్షం అనేది అక్రమార్కుల కోసం కాదు, అభివృద్ధికి సహకరించటం కోసం అయ్యి సహకరిస్తే ప్రజావసరాలు వేగంగా తీరుతాయి అన్న అంశం గుర్తుకు చేస్తున్నాం. కావున జర్నలిస్ట్ రాసిన వార్తలో ఉన్న వాస్తవాన్ని ప్రక్కన పెట్టి ఇలాంటి దుర్మార్గం వైపు కదలటం ప్రజా వ్యతిరేక అక్రమార్కులకు వంతుపాడటం వంటిదే అవుతుందని అన్ని పార్టీల పెద్దలు గ్రహించక పోతే నష్టం మనకంటే ప్రజలకే ఎక్కువ నష్టం అని మరొక్కసారి జర్నలిస్టుగా గుర్తుకు చేస్తున్నాం.

# రోల్ల వాగు అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**రోల్లవాగును పరిశీలించిన సంక్షేమ శాఖ మంత్రి, జగిత్యాల ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్..**



**జగిత్యాల మీడియా టుడే- జూన్ 26**

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని రోల్ల వాగును సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూరోల్ల వాగు పరిసర ప్రాంతాలను సందర్శించిన మంత్రి, వాగు ప్రస్తుత పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో నీటి ప్రవాహం, వాగు సామర్థ్యం, ప్రజలకు ఎదురయ్యే సమస్యలపై సమగ్రంగా వివరాలు సేకరించారు.ఈ సందర్భంగా వాగు అభివృద్ధికి అవసరమైన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.రోల్ల వాగు గట్టు బలహీనంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని సూచించారు. వర్షాల సమయంలో వరద నీరు గ్రామాల్లోకి ప్రవేశించకుండా అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు.నీటి ప్రవాహానికి ఎటువంటి ఆటంకం లేకుండా వాగులో ఉన్న మట్టి, చెత్త, పొదలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ రోల్ల వాగు పరిసర ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. స్థానిక ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూవర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఏర్పడినా వెంటనే స్పందించేలా కార్యాచరణ సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం ప్రజల భద్రత, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.ఈ పరిశీలనలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# వెల్లటూర్ గ్రామంలో ఎస్ఐఆర్--2026 సర్వే ప్రారంభం

**మొదటగా వివరాలు నమోదు చేసుకున్న గ్రామ సర్పంచ్ సుజాతమ్మ ప్రతాప్ రెడ్డి**

**చిన్నంబావి, మీడియా టుడే న్యూస్ జూన్ 26:**

కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న ఎస్ఐఆర్--2026 (ప్రత్యేక ఓటరు జాబితా సవరణ) సర్వే కార్యక్రమాన్ని చిన్నంబావి మండలంలోని వెల్లటూరు గ్రామంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ బెక్కెం సుజాతమ్మ ప్రతాపరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, “ప్రతి ఓటు విలువైనది.. ప్రతి ఓటరు ప్రజాస్వామ్యానికి బలమైన పునాది” అని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ, యువకుడు ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని, ఇప్పటికే ఓటర్ల జాబితాలో పేరు ఉన్నవారు తమ వివరాలను పంచాయతీ కార్యాలయంలో పరిశీలించి అవసరమైన సవరణలు చేయించుకోవాలని సూచించారు.ఓటరు జాబితాను మరింత కచ్చితంగా రూపొందించేందుకు చేపడుతున్న ఈ సర్వేలో గ్రామ ప్రజలందరూ చురుకుగా పాల్గొని ఇంటింటికి వచ్చే బీఎల్‌వోలు కోరిన వివరాలను సక్రమంగా అందించాలని కోరారు. తప్పుడు వివరాలు ఇవ్వకుండా, ఒకరికి ఒకే ఓటు ఉండేలా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.సర్వే ప్రారంభోత్సవంలో భాగంగా సర్పంచ్ బెక్కెం సుజాతమ్మ ప్రతాపరెడ్డి తన వివరాలను నమోదు చేయించుకుని గ్రామంలో తొలి నమోదుదారుగా నిలిచారు. ఈ సందర్భంగా “మన ఓటే మన భవిష్యత్తును నిర్ణయిస్తుంది” అని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఎల్‌వో సుజాతతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.



# వరి వద్దు -ఆరుతడి పంటలు ముద్దు

**వ్యవసాయ విస్తరణ అధికారి ముప్పిడీ అశోక్ కుమార్**





**మీడియా టుడే, జూన్26/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి ముప్పిడీ అశోక్ కుమార్ రైతులకు వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా ఉండే పంటలు వేయాలని మండల రైతులకు సూచించారు. వారు మాట్లాడుతూ..ఎల్‌నినో ప్రభావం -- రైతులు అప్రమత్తంగా ఉండాలి.ప్రస్తుతం తెలంగాణలో ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం అసమానంగా కురిసే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు సూచిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో అధిక వర్షాలు, మరికొన్ని ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉండడమే కాక పొడి విరామాలు ఉండే అవకాశం ఉంది.కావున ఈ అసమాన వర్షపాతాలను దృష్టిలో ఉంచుకొని సాగులో స్వల్ప, మధ్యస్థ కాలిక రకాలను సాగు చేయడం వలన కరువు పరిస్థితుల నుండి కొంత వరకు రైతులు ఉపశమనం పొందే అవకాశం ఉంది.అలాగే సాగుకు అధిక వినియోగం అవసరం అయే హైబ్రిడ్ రకాల సాగుకంటే తక్కువ నీటి వినియోగం అవసరం అయ్యే సూటి రకాలు ఎంపిక చేసుకోవడం ఉత్తమం.వరి సాగుచేసే రైతులు ప్రస్తుత 50 శాతం వరి పంట విస్తీర్ణంలో ఆరుతడి పంటలైన కంది,పెసర,మినుములు,జొన్నలు,నువ్వులు,చిరుదాన్యాలు సాగు చేయడం మంచిది అందులో అంతర పంటలుగా కంది-పెసర, కంది-మినుములు సాగుచేస్తే రైతులు అధిక లాభాలు ఆర్జించవచ్చు.హైబ్రిడ్ రకాల కంటే సన్న వరి రకాలే మేలు: తప్పని పరిస్థితుల్లో రైతులు వరి సాగు చేసే రైతులు హైబ్రిడ్ రకాలకు బదులుగా సూటి రకాలు సాగు చేసుకోవాలి. సూటి రకాలలో స్వల్ప ఑ మధ్యకాలిక (120-135 రోజుల) వరి వంగడాలను ఎంపిక చేసుకోవాలి. వరి రైతులను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎంపిక చేసిన 8 వరి సన్నాలకు క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రకటించింది. దీనివల్ల రైతులకు కనీస మద్దతు ధరతో పాటు అదనపు ఆదాయం లభించే అవకాశం ఉంది. కావున రైతులు సన్నాల సాగు చేయడం ఎంతో ముఖ్యం.సాగుకు అనువైన వరి సన్నరకాలు : సాగుకు అనుకూలమైన స్వల్పకాలిక మరియు అధిక దిగుబడినిచ్చే సన్న రకాలలో: ఆర్ఎన్ఆర్ - 15048 (తెలంగాణ సోనా), కెఎన్ఎం -1638(కూనారం వరి-2),జేజీఎల్ -1798 (జగిత్యాల సన్నాలు), డబ్ల్యూ జీఎల్ -962(వరంగల్ వరి-2)ప్రధానమైనవి. ఈ రకాలు తక్కువ వ్యవధిలో పంట పూర్తిచేసి నీటి వినియోగాన్ని తగ్గించడంలో కూడా సహాయపడతాయి. పంట మార్పిడి ఎందుకు అవసరం?వాతావరణ మార్పులు, నీటి కొరత మరియు సాగు వ్యయాలు పెరుగుతున్న నేపథ్యంలో రైతులు పూర్తిగా వరిపైనే ఆధారపడకుండా పంట మార్పిడి విధానాన్ని అనుసరించాలి. వరుసగా వరి సాగు చేయడం వల్ల భూసారం తగ్గడం, తెగుళ్ల ఉధృతి పెరగడం మరియు నీటి వినియోగం అధికమవడం వంటి సమస్యలు ఎదురవుతాయి. కావున రైతులు పంట మార్పిడి విధానాన్ని అవలంబించి సాగులో అరుతడి పంటల సాగుకు మొగ్గు చూపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.కావున వరి విస్తీర్ణంలో కొంత భాగాన్ని పప్పుధాన్యాల పంట అయిన కందిని సాగుచేయడం మంచిదని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. కంది సాగు -- నీటి పొదుపుకు, ఆదాయ భద్రతకు మార్గం: పంట మార్పిడి కింద కంది పంట ఉత్తమ ప్రత్యామ్నాయంగా నిలుస్తోంది.కంది పంటకు తక్కువ నీరు అవసరం కావడం, వర్షాభావ పరిస్థితులను తట్టుకునే సామర్థ్యం ఉండటం, భూమిలో నత్రజని స్థిరీకరణ ద్వారా భూసారాన్ని పెంచడం వంటి అనేక ప్రయోజనాలు ఉన్నాయి.అలాగే పప్పుధాన్యాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో కందికి మార్కెట్లో మంచి ధర లభించే అవకాశాలు ఉన్నాయి.ప్రస్తుతం ప్రభుత్వం క్వింటాల్ కి రూ.8450 కనీస మద్దతు ధర కల్పించింది.కంది విత్తుకునే సరైన సమయం : వానాకాలంలో జూన్ రెండవ పక్షం నుండి జూలై చివరి వారం వరకు కంది విత్తుకోవడం అనుకూలమైన సమయం. సరైన సమయంలో విత్తడం ద్వారా మొలక శాతం పెరిగి మంచి దిగుబడులు పొందవచ్చు.

**అనుకూల కంది రకాలు :**

**తెలంగాణ పరిస్థితులకు అనువైన కంది రకాలలో :**

డబ్ల్యూఆర్జీఈ -97(వరంగల్ కంది),పీఆర్జీ -176(ఉజ్వల), ఐసీపీఎల్ -87119(ఆశా) ప్రధానమైనవి. అలాగే ఎన్.టి.ఎల్-30 (దుర్గా) అనే హైబ్రిడ్ కంది రకం కూడా అధిక దిగుబడుల సామర్థ్యం కలిగి రైతులలో బాగా ప్రాచుర్యం పొందినది.ముగింపు ప్రస్తుత ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని శాస్త్రీయ పద్ధతుల్లో పంటల ప్రణాళిక రూపొందించుకోవాలి. హైబ్రిడ్ రకాల కంటే ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న సన్న వరి రకాల సాగుకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా అదనపు బోనస్‌తో పాటు మంచి ఆదాయం పొందవచ్చు. అదే సమయంలో పంట మార్పిడి కింద కంది వంటి పప్పుధాన్యాల సాగు చేపట్టడం ద్వారా నీటి పొదుపు, భూసార పరిరక్షణ మరియు స్థిరమైన ఆదాయం సాధ్యమవుతుంది. వాతావరణ మార్పులను సవాళ్లుగా కాకుండా అవకాశాలుగా మలుచుకుంటూ, నీటి వినియోగాన్ని తగ్గించే పంటలను ఎంచుకోవడం నేటి అవసరం. రైతులు తమ సమీప వ్యవసాయ అధికారుల సూచనల మేరకు పంటల ఎంపిక చేసుకుని లాభదాయక వ్యవసాయాన్ని సాధించాలి.

## - బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను మర్యాద పూర్వకాంగా కలిసినా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూన్26**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శుక్రవారం హైదరాబాద్‌లో మర్యాద పూర్వకాంగా కలుసుకున్నారు . అక్రమ కేసులో బెయిల్ పై విడుదలైన బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ను కేటీఆర్ ,మాజీ మంత్రి సబితా రెడ్డి, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ లు పరమర్శించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకుల పై కక్షపూరితంగా అక్రమ కేసులు పెడుతున్నాట్లు వారు అరోపించారు.

## ఎన్యుమరేషన్ ఫారంల పంపిణీని పరిశీలించిన తహసిల్దార్

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 26 :**



ఆర్మూర్ పట్టణ పరిధిలోని ఎస్.ఐ.ఆర్ లో భాగంగా పట్టణంలో పలు పోలింగ్ స్టేషన్ల లో ఎన్యుమరేషన్ ఫారంల పంపిణీని పరిశీలించిన ఆర్మూర్ తహసిల్దార్ సత్యనారాయణ, అలాగే ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీకి సంబంధించి బి.ఎల్.ఓ లకు మరియు సూపర్వైజర్లకు తగు సూచనలను ఇవ్వడం జరిగింది. అలాగే ఎన్యుమరేషన్ ఫారంల పంపిణీ త్వరితగతిన పూర్తి చేయాలని వారికి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ నాయబ్ తహసిల్దార్, మండల గిర్ధవర్, మరియు సంబంధిత సూపర్వైజర్లు పాల్గొనడం జరిగింది.

## ఆత్మకూరు(ఎం)మండలానికి ఒక కోటి 20 లక్షల సిసి రోడ్లు మంజూరు


**మీడియా టుడే, జూన్26/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలానికి ఒక కోటి 20 లక్షల రూపాయల సిసి రోడ్లు మంజూరు చేయించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని బీర్ల ఫౌండేషన్ మండల చైర్మన్ బత్తిని ఉప్పలయ్య గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆత్మకూరు(ఎం)మండలాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకు వెళ్లే విధంగా ప్రజా నాయకుడు బీర్ల ఐలయ్య ప్రత్యేక శ్రద్ధతో ఆత్మకూరు(ఎం) మండలం అభివృద్ధి కోసం కృషి చేస్తున్నందుకు వారికి మండల ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అని తెలిపారు.

## ఆలేరులోని శ్రీదుర్గామాత11వ వార్షికోత్సవంలో పాల్గొన్న శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్

**మీడియా టుడే, జూన్26/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో శ్రీ దుర్గామాత 11వ వార్షికోత్సవాలలో భాగంగా శుక్రవారం రోజు దుర్గమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ , మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి మరియు ఆలేరు పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మందుల శామ్యుల్ ఎస్ఐ ఆర్‌ను వ్యతిరేకించడం బాధ్యతారాహిత్యం

**బీజేపీ మండల అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్**



**మీడియా టుడే, జూన్26/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**

భారత ఎన్నికల సంఘం రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర సంస్థ. అలాంటి సంస్థ చేపట్టిన సర్ (ఓటర్ల జాభితా సవరణ) (రాజూవఎఋశ్రీ ×త్వఅంఅజవ =వజఅంఅశీఅ) ప్రక్రియను ఒక బాధ్యతగల తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామ్యూల్ బహిరంగంగా వ్యతిరేకించడం అత్యంత విచారకరం, ఖండించదగిన విషయం.అదే భారత ఎన్నికల సంఘం నిర్వహించిన ఎన్నికల్లో ప్రజల ఓట్లతో గెలిచి ఎమ్మెల్యే శామ్యూల్ పదవిని పొందిన వారు, ఇప్పుడు అదే ఎన్నికల సంఘం నిష్పాక్షికతను ప్రశ్నించడం ద్వంద్వ వైఖరికి నిదర్శనం. ఎన్నికల సంఘంపై ప్రజల్లో అనవసర అనుమానాలు రేకెత్తించడం ప్రజాస్వామ్యానికి ఏమాత్రం మేలు చేయదు.ఎస్ఐఆర్(సర్) ప్రక్రియ ఉద్దేశ్యం అర్హులైన ఓటర్ల జాబితాను మరింత కచ్చితంగా రూపొందించడం. ఈ ప్రక్రియపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే వాటిని చట్టబద్ధంగా ఎన్నికల సంఘం ముందు ఉంచాలి. కానీ ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయ వ్యాఖ్యలు చేయడం బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధికి తగదు.రాజ్యాంగబద్ధ సంస్థల పట్ల గౌరవం చూపడం ప్రతి ప్రజాప్రతినిధి కనీస బాధ్యత. రాజకీయ లబ్ధి కోసం ఎన్నికల సంఘం ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నాలను మేము తీవ్రంగా ఖండిస్తున్నాము అని బిజెపి మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షులు గూధే మదుసుదన్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల పార్టీ అధ్యక్షులు భీమిడీ తిరుమల్ రెడ్డి,మండల, గ్రామ, తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# మత్తు వద్దు... ప్రగతి ముద్దు!

## నేడు అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం




**మీడియా టుడే, జూన్26/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**
"మాదకద్రవ్యాల మహమ్మారి నేడు ప్రపంచవ్యాప్తంగా యువత భవిష్యత్తును బుడిద చేస్తోంది. కేవలం ఒక వ్యక్తి వ్యసనం వల్ల ఒక కుటుంబం ఆర్థికంగా, సామాజికంగా రోడ్డున పడటమే కాకుండా, దేశ ఉత్పాదక శక్తి కూడా కుంటుపడుతుంది. నేడు డార్క్ వెబ్, సోషల్ మీడియా వేదికల ద్వారా సింథటిక్ డ్రగ్స్ సరఫరా కావడం కొత్త సవాలుగా మారింది. డ్రగ్స్ బారిన పడిన వారిని నేరస్థులుగా చూడకుండా, వారికి సరైన కౌన్సిలింగ్, రీహాబిలిటేషన్ (పునరావాసం) కల్పించాల్సిన బాధ్యత సమాజంపై ఉంది. యువత తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకోకుండా క్రీడలు, సృజనాత్మక రంగాల వైపు అడుగులు వేయడమే ఈ సమస్యకు నిజమైన పరిష్కారం!!"అని యాదాద్రి భువనగిరి జిల్లాపోలీస్ సూపరింటెండెంట్ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ అన్నారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక మొహర్రం పర్వదినం

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరులో షర్బత్ పంపిణీ**



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 26 :**
తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు, గంగా జమున తెహజీబ్ సంస్కృతికి మొహర్రం ప్రతీక అని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మొహర్రం పర్వదినం పురస్కరించుకొని జిఎంఆర్ యువసేన నాయకులు షకీల్ ఆధ్వర్యంలో శుక్రవారం పటాన్చెరు పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన షర్బత్ పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..త్యాగ నిరతికి, సహనానికి ప్రతీక మొహర్రం. పీర్ల రూపంలోని అమరవీరుల సంస్మరణం.. అన్ని మతాల ఐక్యతకు సఖ్యతకు చిహ్నం మొహర్రం అన్నారు. పటాన్చెరు నియోజకవర్గంలో కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, నర్రా బిక్షపతి, శ్రీధర్ చారి, పృథ్వీరాజ్, వెంకటేష్, మిరాజ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల సభ్యులకు కేంద్ర ప్రభుత్వ ఉచిత సోయా విత్తనాల పంపిణీ.



**భైంసా జూన్ 26 మీడియా టుడే జిల్లా ప్రతినిధి: దేగాం**
గ్రామంలోని మహిళా సంఘాలకు చెందిన మహిళలకు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉచిత సోయా విత్తనాలను గ్రామ సర్పంచ్ సీరం సుష్మా రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, మహిళలు వ్యవసాయం ద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. అందజేసిన విత్తనాలను సద్వినియోగం చేసుకుని మంచి దిగుబడులు సాధించాలని మహిళలకు సూచించారు.మహిళలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకుని స్వయం ఉపాధి, వ్యవసాయ రంగాల్లో ముందుకు సాగాలని ఆయన/ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారి గ్రామస్తులు పాల్గొన్నారు.

# చిన్నంబావి మండల కేంద్రంలోని ప్రయాణ ప్రాగణంను శుభ్రం చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

**చిన్నంబావి, మీడియా టుడే న్యూస్ జూన్ 26**



వర్షాకాలంలో ప్రయాణికులకు పరిశుభ్రమైన, సురక్షితమైన వాతావరణం కల్పించేందుకు చిన్నంబావి మండల కేంద్రంలోని బస్టాండ్‌లో పారిశుద్ధ్య కార్మికులు ప్రత్యేక శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. బస్టాండ్ ఆవరణను పూర్తిగా శుభ్రపరిచి, క్రిమిసంహారక ద్రావణంతో పరిశుభ్రంగా చేశారు. వర్షాల కారణంగా పేరుకుపోయే మురికి, దుర్వాసనలు, దోమల వ్యాప్తినిఅరికట్టేందుకు శుభ్రపరిచారు. ప్రతిరోజూ వందలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగించే బస్టాండ్‌ను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుద్ధ్య కార్మికులు నిరంతరం శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు కూడా చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు బాలస్వామి. కాలూరు పెద్ద దేవన్న

# చౌటుప్పల్ మండలంలో రేపటితో వరి ధాన్యం కొనుగోలు పూర్తి

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూన్ 26**



:యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల పరిధిలోని వద్ద కొనుగోలు కేంద్రాల్లో ఉన్నటువంటి వరి ధాన్యం కొనుగోలు రేపటితో పూర్తవుతుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి తెలియజేశారు.మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక దృష్టితో మండలంలో దాదాపు అన్ని ధాన్యం కేంద్రాలు పూర్తి అయ్యాయని లోడింగ్ చేస్తున్నారని, మిగిలిన అంకిరెడ్డి గూడెం రేపటితో ముగుస్తుందని దీనితో సంపూర్ణంగా అన్ని సెంటర్లు పూర్తి కావడం జరుగుతుందని,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి అన్నారు.శుక్రవారం అంకిరెడ్డిగూడెం సెంటర్ సందర్శించి రైతులతో మాట్లాడుతూ ఈ సారి ఎపుడూ లేని విధంగా ధాన్యం వచ్చిందని,రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేయడం జరిగిందని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అధికారులను, నాయకులను అపమత్రం చేసి, ధాన్యం కొనుగోలుకు అవసరమైన ఏ ఎం సి లో,అంకిరెడ్డిగూడెం , మల్కాపురం,ధర్మోజీ గూడెంలో(గిడ్డంగులు)గోదాంలు తీసుకోవాల్సి వచ్చిందని ,సహకరించిన ఎమ్మెల్యేకి, క్షేత్రస్థాయిలో సహకరించి రాత్రింబవళ్లు కష్టపడి పనిచేసిన,మునుగోడు కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పబ్బు రాజుగౌడ్ కి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్యకి వివిధ శాఖల అధికారులకు వివిధ హోదాలో ఉన్న నాయకులకు సహకరించిన రైతులకు అందరికీ పేరుపేరునా ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఓటర్ల జాబితాలో ఒక్క ఓటు కూడా మిస్ కాకూడదు

**బీఎల్‌వోలు, పార్టీ నాయకులతో సమన్వయం చేసుకోవాలి**

**ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి - మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మా దేవేందర్ రెడ్డి**




**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 26**
ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమాన్ని విజయవంతం చేసి, ఓటర్ల జాబితాలో ఒక్క ఓటు కూడా మిస్ కాకుండా చూడాలని మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మా దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. మెదక్ జిల్లా పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ఎస్ఐఆర్ అవగాహన సదస్సులో మాట్లాడారు.ఎస్ఐఆర్ కార్యక్రమం ద్వారా మరోసారి ఓటర్లను నేరుగా కలిసే అవకాశం లభించిందన్నారు. ప్రతి ఓటరిని కలిసి వారి ఓటు నమోదును నిర్ధారించడం పార్టీ కార్యకర్తల బాధ్యతగా భావించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.ఎస్ఐఆర్ కార్యక్రమం ద్వారా ఓటర్ల నమోదుపై కార్యకర్తలు, నాయకులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వార్డుల్లో ఓటర్ల నమోదుకు సంబంధించిన సందేహాలు ఉంటే పార్టీ నాయకులు, బీఎల్‌వో ఏజెంట్లను సంప్రదించాలని చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటర్ల జాబితాలో పేర్లు తొలగిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఇతర ప్రాంతాల్లో ఓటు నమోదు చేసుకోవడం వల్ల స్థానిక ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగిపోయే అవకాశం ఉంటుందని, అలాంటి సందర్భాల్లో వెంటనే బీఎల్‌వోలను కలిసి నమోదు ప్రక్రియ పూర్తి చేయించాలని తెలిపారు.మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ మాట్లాడుతూ.. మెదక్ నియోజకవర్గంలో ఒక్క ఓటు కూడా మిస్ కాకుండా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని కోరారు. వర్గాలకు అతీతంగా ఎస్ఐఆర్‌పై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ పార్టీ ఆదేశాలను అమలు చేయాలని సూచించారు.మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్ కార్యక్రమంలో నిర్దేశించిన గడువులోగా బీఎల్‌వోలను కలిసి ప్రతి అర్హుడి ఓటు నమోదు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు కంఠరెడ్డి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాలు, పట్టణాల్లో ప్రజలకు ఎస్ఐఆర్ కార్యక్రమంపై అవగాహన కల్పించి ప్రతి ఒక్కరి ఓటు నమోదు అయ్యే వరకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు యం. దేవేందర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ లు అరెళ్ళ. మల్లికార్జున్ గౌడ్,బట్టి జగపతి,పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు, కౌన్సిలర్లు బట్టి.ఉదయ్ కుమార్,దీపక్ కుమార్ జుబేర్ అహ్మద్, సోహెల్,మాజీ కౌన్సిలర్లు భీమరి. కిషోర్,మాయ మల్లేశం ఆర్కే. శ్రీనివాస్, నాయకులు ప్రభు రెడ్డి,కృష్ణ గౌడ్,సురేందర్ గౌడ్, అంజాగౌడ్, కిష్టయ్య, శ్రీనివాస్ రెడ్డి,మాణిక్య రెడ్డి, లక్ష్మీనారాయణ,ఇందాద్, మాయ.శ్రీనివాస్,ఇస్మాయిల్, సాయి, బీఎల్ఏలు, నియోజకవర్గంలోని మండలాల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేత్ బచావో అభియాన్ -- పోలం సంకర్షణ కార్యక్రమం విజయవంతం



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూన్ 26**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కేత్ బచావో అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు లి పానగల్ మండలం అన్నారం గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం, మదనపురం మరియు వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలోలి రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ మొహమ్మద్ వహీద్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి లికృషి విజ్ఞాన కేంద్రం నుండి డాక్టర్ భవాని నాగ రాజులిహాజరై రైతులకు ఎరువుల సమతుల్య వినియోగం, యూరియాకు ప్రత్యామ్నాయ ఎరువులు మరియు సేంద్రీయ ఇన్‌పుట్లు, నేల పరీక్ష ఆధారిత ఎరువుల వినియోగం, నేల ఆరోగ్య నిర్వహణ, పంట వైవిధ్యీకరణ, ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై సమగ్రంగా అవగాహన కల్పించారు.అలాగే రైతులకు బయో ఫెర్టిలైజర్లను ఉచితంగా పంపిణీ చేసి, నేల ఆరోగ్యాన్ని కాపాడుతూ అధిక దిగుబడులు సాధించే ఆధునిక వ్యవసాయ పద్ధతులను వివరించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటయ్య, వార్డు సభ్యులు అరిటి వెంకట్రాములమ్మ, అరుణ పరమేశ్వర్, భాగ్యమ్మ భాస్కర్, గ్రామ పెద్దలు దాసరి కృష్ణయ్య, అరటి నరసింహ, యువ రైతు నరేష్ రెడ్డి,మహిళా రైతులు, యువకులు మరియు గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. "నేల ఆరోగ్యం -- పంట భద్రత -- రైతు సంక్షేమం" అనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచింది.

# పార్కులు ప్రజల ఆరోగ్యానికి.. భవిష్యత్ తరాల ఆనందానికి చిరునామా

**పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..**

**అమీన్ పూర్ డివిజన్ పరిధిలో ఒక కోటి 51 లక్షల రూపాయలతో మూడు పార్కుల అభివృద్ధి పనులకు**

**శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి**



**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 26 :**
పార్కులు ప్రజల ఆరోగ్యానికి. భవిష్యత్తు తరాల ఆనందానికి చిరునామాగా నిలుస్తాయని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం అమీన్ పూర్ డివిజన్ పరిధిలోని పీజేఆర్ కాలనీ, హెచ్ఎంటి శిల్ప లేఔట్ కాలనీ, పిఎన్ఆర్ కాలనీలలో ఒక కోటి 51 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న పార్కుల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని తొమ్మిది డివిజన్లలో గల ప్రతి పార్కు అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. పార్కుల అభివృద్ధి ద్వారా ప్రజలకు ఆహ్లాద వాతావరణంలో పాటు పచ్చదనం పెరగడంతో పాటు కాలనీలలో స్వచ్ఛమైన గాలి లభిస్తుందని తెలిపారు. ప్రతి పార్కులో పిల్లలకు ఆట వస్తువులు, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, ఇంజనీరింగ్ సురేష్, డి ఈ వెంకటరమణ, పార్కుల విభాగం మేనేజర్ సతీష్, మాజీ కౌన్సిలర్లు ఉపేందర్ రెడ్డి, గోపాల్, జగదీష్, కృష్ణ, మహదేవ రెడ్డి, రాములు, బిజిలి రాజు, కాట సునీత, మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

# టిఎస్ఎస్ డబ్ల్యూ జేఏ ఆధ్వర్యంలో 29న ఐ పి ఆర్ కమిషనర్ కార్యాలయం ముట్టడి

**- అక్రిడేషన్ కమిటీల్లో ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టులకు ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్**

**- దళిత, గిరిజన జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని సంఘం నాయకుల వెల్లడి**

**- మేడ్చల్ జిల్లా ప్రెస్‌మీట్‌లో ప్రకటించిన నాయకులు**




**ఉప్పల్, జూన్ 26(మీడియా టుడే ప్రతినిధి):**
తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 29న హైదరాబాద్‌లోని ఐఅ పిఆర్ కమిషనర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం నిర్వహించనున్నట్లు సంఘం నాయకులు తెలిపారు.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర ఉత్సవ సమితి చైర్మన్ ఎల్ల సంతోష్ కుమార్, వైస్ చైర్మన్ ఇడపాక సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని దళిత, గిరిజన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డుల మంజూరులో జరుగుతున్న వివక్షను నిరసిస్తూ ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు.అక్రిడేషన్ కమిటీల్లో ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని, అర్హులైన జర్నలిస్టులకు వెంటనే అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కమిటీల్లో ఇతర వర్గాల ఆధిపత్యం కొనసాగిస్తూ దళిత, గిరిజన జర్నలిస్టులను పక్కన పెట్టే విధానాన్ని నిలిపివేయాలని కోరారు.దళిత, గిరిజన జర్నలిస్టులకు అక్రిడేషన్ కమిటీల్లో స్థానం కల్పించినప్పుడే సామాజిక న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలలో దళిత, గిరిజన జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న వారి పిల్లలకు నూరుశాతం రాయితీ కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ ముట్టడి కార్యక్రమానికి దళిత, గిరిజన జర్నలిస్టులు, సంఘాలు, ప్రజాసంఘాలు, సామాజిక న్యాయవాదులు మద్దతు తెలిపి పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ పిలుపునిచ్చింది.ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దత్తపు దేవా, నెమ్మది వెంకన్న, మేడ్చల్ జిల్లా నాయకులు కందుకూరి ప్రశాంత్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# 5కె రన్" లో జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ తో కలిసి. పాల్గొన్నా మున్సిపల్ చైర్మన్ , మార్కెట్ కామిటి చైర్మన్ లు




**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూన్26**
అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదిలాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన "5కె రన్" కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్,ఎమ్మెల్యే.పాయల శంకర్ తో కలిసి మున్సిపల్ చైర్మన్ బండారి అనూష సతీష్, ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాకాంత్ రెడ్డిలు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా మాదకద్రవ్యాల వ్యతిరేక పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం జెండా ఊపి 5ఖ రన్‌ను ప్రారంభించారు. యువత, క్రీడాకారులు, విద్యార్థినీ, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పోలీసు అధికారులు, విద్యార్థులు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి తమ సంఘీభావాన్ని చాటారు.అనంతరం పురుషులు, మహిళల విభాగాల్లో విజేతలైన తొలి పది మందికి సైకిళ్లు, ప్రశంసా పత్రాలను వారు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష సతీష్, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డిలు మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలనలో జిల్లా పోలీస్ శాఖ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమనీ అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను నిత్యం గమనిస్తూ చెడు అలవాట్లకు దూరంగా ఉంచాలని, వ్యసనాలకు గురైన వారికి డీ-అడిక్షన్ కేంద్రాల ద్వారా చికిత్స అందుబాటులో ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు పి. మౌనిక, బి. సురేందర్ రావు, ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే, డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్, ఎప్పిఓ, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పోలీసు అధికారులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# పల్స్ పోలియోకు ఏర్పాట్లు పూర్తి

**నిండు ప్రాణానికి రెండు చుక్కలు"-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి**

**డాక్టర్ చల్లా మధుసూదన్**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూన్ 26:**
జిల్లాలో 34,728 మంది పిల్లలకు వ్యాక్సిన్ వేసేందుకు296 బూతులు 14 మొబైల్ టీం లతో వ్యాక్సిన్ పర్యవేక్షణవ్యాక్సిన్ పంపిణీకి ఏర్పాట్లు పూర్తి అయినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చల్లా మధుసూదన్ తెలిపారు. ఈనెల 28న దేశవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్నాయి ఆయన అన్నారు. చిన్నారులు నిండు ప్రాణానికి రెండు పోలియో చుక్కలు అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నాయి,పోలియో రహిత సమాజం కోసం ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాయి.0 నుండి 5 ఏళ్ల వయసు గల చిన్నారులు ఇలాంటి అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్న విధిగా రెండు పోలియో చుక్కలు వేయించాల్సిన బాధ్యత అందరి పైన ఉంది అన్నారు. ప్రతి ఒక్కరూ పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ కోరారు.ఈ నెల 28, 29, 30 తేదీలలో 0 నుండి 5 సంవత్సరాల పిల్లలకు పోలియో వ్యాక్సిన్ ఇస్తామని జిల్లా నందుగల 241 గ్రామ పంచాయతీలలో అంగన్వాడీ కేంద్రాలలో, పాఠశాలలలో ఆదివారంరోజు పోలియో చుక్కలు వేస్తామన్నారు. సోమవారం మంగళవారం లలో ఇంటింటికి తిరిగి మిగతా పిల్లలకు పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం పరుచుకొని మీ పిల్లల ఆరోగ్యాన్ని కాపాడాలని అన్నారు.

# మాతేశ్వరి చూపిన మార్గంలో నడవాలి

### -బ్రహ్మకుమారీలు చంద్రావతి, రాజేశ్వరి



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూన్ 26:**
విజన్ 2036 స్వర్ణిమ భారత్ సాకారానికై బ్రహ్మకుమారీలు నిర్వహిస్తున్న "అవినాశి రుద్ర గీతాజ్ఞాన మహాయజ్ఞం"లో ప్రజలంతా భాగస్వాములు కావాలని, విశ్వమాత జగదంబ సరస్వతి చూపిన జ్ఞాన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం భువనగిరి ఇన్చార్జిలు చంద్రావతి, రాజేశ్వరి దీదీలు పిలుపునిచ్చారు. విశ్వమాత జగదాంబ సరస్వతి 61వ స్మృతి దినోత్సవాన్ని స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీలో గల బ్రహ్మకుమారీస్ సేవా కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వ కళ్యాణం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహా తపస్విని "మమ్మా" అని కొనియాడారు. ఎంతోమంది యజ్ఞవత్సలను తల్లిగా పాలించి,జ్ఞాన యోగాలతో అలంకరించి, దైవీ గుణాలతో శృంగారించి వారిని యోగులుగా, యోగ్యులుగా తయారు చేసిందన్నారు. ఈ సృష్టి సత్య, త్రేతా, ద్వాపర, కలి యుగాలుగా విభజించబడి ప్రతి నాలుగు యుగాల తరువాత తిరిగి పునరావృతం అవుతుందని తెలిపారు. ఒక గంట ఆయుష్షు 60 ని"లు, ఒక రోజు ఆయుష్షు 24 గంటలైనట్లు ఈ సృష్టిచక్రం యొక్క ఆయుష్షు 5,000 సంవత్సరాలని తెలిపారు. సత్యయుగం 1250 స"లు, త్రే తాయుగం 1250 స"లు, ద్వాపర యుగం 1250 స"లు కలియుగం 1250 స "లుగా ఈ వరల్డ్ డ్రామా నడుస్తుందని తెలిపారు. రెండు గంటల నిడివి గల సినిమా షో తిరిగి తిరిగి ఏ విధంగా పునరావృతం అవుతుందో ఈ సృష్టి చక్రం కూడా అదే విధంగా పునరావృతం అవుతుందని తెలిపారు.ప్రస్తుతం మనం కలియుగం అంతిమ సమయంలో ఉన్నామని,రాబోయే స్వల్ప కాలంలో యుగ పరివర్తన జరగబోతుందని ధర్మభూమి, కర్మభూమి అయిన భారతదేశం తిరిగి స్వర్ణిమ భారత్ (సత్యయుగం)గా మారుతుందని తెలిపారు. అక్కడ ఒకే భగవంతుడు (సదా శివుడు ) ఒకే విశ్వపరివారముగా మనమంతా సుఖ సంతోషాలతో కూడిన జీవనం గడుప బోతున్నామని తెలిపారు. బ్రహ్మ కుమార్ రామేశ్వర్ బాయ్ మాట్లాడుతూ విశ్వ పరివర్తనకై బ్రహ్మకుమారీలు నిరంతర సేవలు కొనసాగిస్తున్నారని తెలిపారు. విశ్వవ్యాప్తంగా ఉన్న ప్రతి బ్రహ్మకుమారి సేవా కేంద్రంలో ఉచిత గీతా జ్ఞాన బోధన నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సామాజిక సేవకులు బాలేశ్వర్, రిటైర్డ్ ఎమ్మార్వో మోహన్ రెడ్డి, వాత్సల్య ఇంజనీరింగ్ కళాశాలకరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ లు మాట్లాడుతూ మాతేశ్వరి జీవితం భావితరాలకు ఆదర్శమన్నారు. బ్రహ్మకుమారీలు నిర్వహిస్తున్న విశ్వ పరివర్తన యజ్ఞంలో మేము కూడా భాగస్వాములమైనందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. సంస్థ అందిస్తున్న ఉచిత గీత జ్ఞాన ఏడు రోజుల కోర్స్ ను ప్రజలంతా సద్వినియోగం చేసుకుని తమ జీవితాలలో, కుటుంబాలలో సంతోషాలు నింపుకోవాలని కోరారు. బికె శివాని"మమ్మా" వేషధారణలో అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో బికె బ్రహ్మచారి, బికె శ్రీనివాస్, బికె సాంబశివుడు, బికె సత్తిరెడ్డి, బికె జహంగీర్ కుమార్, బికె అరుణ, బికె రాధమ్మ, బికె ప్రేమలత, బికె లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజ్ సమస్యను పరిష్కరించండి

**-మురుగునీరు ఇంటి ముందు నిలిచి అనారోగ్యాలు వస్తున్నాయి**

**-కార్పొరేషన్ అధికారులు పట్టించుకోవడం లేదు**

**-విలేకరుల సమావేశంలో బాధితురాలు పేర్ని త్రివేణి ఆవేదన**




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
ఖమ్మం కార్పొరేషన్ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య ధోరణి తో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని, ఇంటి ముందు మురుగునీరు నిలిచి తీవ్ర అనారోగ్య సమస్యలు వస్తున్నాయని ప్రకాష్ నగర్ కు చెందిన బాధితురాలు పేర్ని త్రివేణి ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పేర్ని త్రివేణి మాట్లాడుతూ. ఖమ్మం నగరంలోని 28వ డివిజన్ ప్రకాష్ నగర్ 5వ లైన్ 4-7-125/1 ఇంటి వద్ద ఎగువ నుంచి వచ్చే మురుగునీరు నిలిచి తీవ్ర అసౌకర్యంగా మారిందని, ఈ సమస్యను పరిష్కరించమని ఇప్పటికే అనేకమార్లు మున్సిపల్ అధికారులకు, సిబ్బందికి తెలియజేసిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఇంటికి ఎదురుగా ఉన్న కొంతమంది వ్యక్తులు రాంపులు ఎత్తుగా ఏర్పాటు చేసుకొని కార్లు, ఇతర వాహనాలు నిలుపుకుంటున్నారని, ఇష్టానుసారంగా చెత్త చెందారని కాలువలోకి నెట్టి మురుగునీరు నిలిచి ఉండేందుకు దోహదపడుతుందని తెలిపారు. కాల్వ నిర్మాణాలు కొంతవరకు చేపట్టి నిలిపివేశారని, కాలువ డైవర్షన్ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, కాల్వ నిర్మాణాలు సక్రమంగా చేయకపోవడం వల్ల మురుగు నీరు నిలిచి దోమలు వృద్ధి చెంది తీవ్ర అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేకమార్లు మున్సిపల్ అధికారులు వారి సిబ్బంది దృష్టికి తీసుకు వెళ్ళామని, ఆర్టిఐ కింద దరఖాస్తు చేశామని, సైడ్ కాల్వలను అధ్వానంగా చేసిన వారిపై పోలీసులకు సైతం ఫిర్యాదు చేశామని అయినా కూడా సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వెల్లుబుచ్చారు. ఇప్పటికే తన తండ్రి చనిపోయాడని,తనకు తీవ్ర అనారోగ్య సమస్యలు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు స్పందించి ఎగువ నుంచి వచ్చే మురుగునీరు సక్రమంగా దిగువకు వెళ్లే విధంగా సైడ్ కాల్వ నిర్మాణాలు చేపట్టాలని, మురుగు నీటి నిల్వ, చెత్తాచెదారం సమస్య లేకుండా చూడాలని , రోడ్డును ఆక్రమించి ఎత్తుగా ర్యాంపులు ఏర్పాటు చేసుకున్న వాటిని తొలగించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

# జొన్నల కొనుగోలు వెంటనే చేపట్టాలి ప్రారంభించాలి

**లేదంటే కలెక్టరేట్ ముట్టడి**

**పంట మార్పిడితో రైతులు నష్టపోయారు మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి.**

**కేంద్రం--రాష్ట్రం నిందలాట.. రైతుకు అన్యాయం.**



**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 26**
లిజొన్న రైతులను ఆదుకోవాలిసోమవారంలోగా కొనుగోళ్లు ప్రారంభించకపోతే కలెక్టరేట్ ముట్టడిలి.మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మా దేవేందర్ రెడ్డి.ెదక్ జిల్లా రామాయంపేట మండలం దంతపల్లి, కాట్రియాల, పర్వతాపూర్ గ్రామాల్లో జొన్న సాగు చేసిన రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం రామాయంపేట మార్కెట్ యార్డును బిఆర్ఎస్ నాయకులతో కలసి సందర్శించారు. జొన్న రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...నెల రోజులుగా మార్క్ఫెడ్ ద్వారా జొన్నల కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. గతంలో వరి ధాన్యం కొనుగోలు విషయంలో కూడా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకాలు నిర్వహించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంతోనే కొనుగోళ్లు ప్రారంభించారని గుర్తు చేశారు. అధికారుల సూచనల మేరకు పంట మార్పిడిలో భాగంగా రైతులు జొన్న సాగు చేశారని, ఇప్పుడు పంట చేతికొచ్చినా కొనుగోళ్లు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు నిందలు వేసుకోవడం తప్ప రైతులకు న్యాయం చేయడం లేదని మండిపడ్డారు. మార్పిడి ద్వారా నాలుగు లారీల జొన్నలను కొనుగోలు చేసి,మట్టిపెళ్లలు ఉన్నాయనే సాకుతో తిరస్కరించారని రైతులు తన దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ విషయాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మార్క్ఫెడ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి కొనుగోళ్లకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. సోమవారంలోగా జొన్నల కొనుగోలుపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోకపోతే రైతులతో కలిసి కలెక్టరేట్ వద్ద భారీ ఉద్యమం చేపడతామని పద్మా దేవేందర్ రెడ్డి హెచ్చరించారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కొత్త పేరు విబి-జీ రామ్ జీ రద్దు చేయాలి



**నిర్మల్ జూన్ 26 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**
కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం అమలులో ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం వాటి స్థానంలో వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ ఆజీవికా మిషన్ గ్రామీణ పేరుతో కొత్త చట్టాన్ని అమలు చేయనుంది. ఈ కొత్త విధానం జూలై 1, 2026 నుంచి అమల్లోకి రానుంది. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన కొత్త పేరు, మార్పులను వెంటనే రద్దు చేయాలని కార్మిక సంఘం, రైతు సంఘం, సిఐటియు సంఘం, వారు శుక్రవారం నిర్మల్ పట్టణంలోని టీఎన్జీవో భవనం వద్ద సమావేశంనిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తిరుపతి, నాయకులు నాగుల నరస గౌడ్, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి తొడసం. శంభు,దుర్గం నూతన్ కుమార్ మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టం గ్రామీణ పేదలు, వ్యవసాయ కూలీలకు జీవనాధారంగా నిలుస్తోందని, ఇందులో మార్పులు చేస్తే కూలీల ప్రయోజనాలకు భంగం కలిగే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత చట్టాన్ని యథాతథంగా కొనసాగించాలని, కూలీల హక్కులను పరిరక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కొత్త విధానాన్ని అమలు చేయకుండా వెనక్కి తీసుకోవాలని, జులై 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు ఉంటాయని వారు పిలుపు నిచ్చారు.

# మాదకద్రవ్యాలనిర్మూలనలో ప్రతి ఒక్కరూభాగస్వామ్యంకావాలి

### నేలకొండపల్లి అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ బి కోటేశ్వరరావు




**నేలకొండపల్లి జూన్ 26 మీడియట్ టుడే ప్రతినిధి**
యాంటీ-డ్రగ్ అవేర్నెస్ వీక్లో భాగంగా నేలకొండపల్లి పోలీస్ స్టేషన్. పరిధిలోనిపొట్టిశ్రీరాములుసెంటర్లోశుక్రవారంవిద్యార్థులు ప్రజలకుఅవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ. మాదకద్రవ్యాలదుష్పరి ణామాలను ఆయన ప్రజలకువివరించారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు, యువత. ప్రజానీకం కీలక పాత్ర పోషించాలని,డ్రగ్స్కు దూరంగా ఉంటూ విద్యలో రాణించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆయన సూచించారు. విద్యార్థులు మాదకద్రవ్యాలబారిన పడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరించాలని కోరారు. విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం వల్లకలిగే శారీరక ,మానసికదుష్పరిణామాల పైవిద్యార్థులకు. ప్రజలకు అవగాహనకల్పించారు. ఎన్డీపీఎస్ చట్టంప్రకారంమాదకద్రవ్యాలవినియోగం,రవాణా,విక్రయాలకుసంబంధించిన చట్టపరమైన శిక్షలను వివరించారు. చెడు స్నేహితుల ప్రభావం,సామాజిక ఒత్తిళ్లు యువతను డ్రగ్స్ వైపు మళ్లించే ప్రమాదంఉందని,వాటికిదూరంగా ఉండేందుకు అవసరమైన జాగ్రత్తలుపాటించాల నిసూచించారు. మాదకద్రవ్యాల వినియోగం విద్య,భవిష్యత్ కెరీర్, కుటుంబం మరియు సమాజంపైతీవ్రప్రతి కూలప్రభావంచూపుతుందని పేర్కొంటూ, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. డ్రగ్స్, గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధిం చిన సమాచారం ఉంటే తెలంగాణ చఈగల్ చఫోర్స్ చహెల్ప్లైన్ 8712671111 కు లేదాసమీపపోలీస్అధికారులకుతెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి పోలీసులుకృష్ణ. రాజేష్. తదితరులుపాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలకు త్వరలోనే పరిష్కారం

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :-**




టీజీవో రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఫ్యూచర్ సిటీ, కర్తల్, రంగారెడ్డి జిల్లాలో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పెండింగ్ లో ఉన్న పీఆర్సీ మరియు 5 డీఏలు వెంటనే విడుదల చేయాలని, సాధారణ బదిలీలు, పదోన్నతులు, పదవీ విరమణల కారణంగా జిల్లా శాఖలు మరియు కేంద్ర సంఘంలో ఏర్పడిన ఖాళీ పదవుల భర్తీ అనుమతించడం జరిగింది,తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ కేంద్ర సంఘం కార్యాలయ భవన నిర్మాణం కొరకు హైదరాబాద్ మరియు జిల్లాలలో కేటాయించిన స్థలాలు, నిర్మాణ పురోగతి తదితర అంశాలపై చర్చించడం జరిగింది ఇంకా పెండింగ్లో ఉన్న జిల్లాలోనూ వెంటనే యూనియన్ కార్యాలయం కు ఏర్పాటు చేసుకోవాలని సూచించడం జరిగింది, పెండింగ్ బిల్లులు, హెల్త్ కార్డులు, సీపీఎస్ సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో ఖమ్మం జిల్లా టిజిఓ కార్యదర్శి మోదుగు వేలాద్రి మాట్లాడుతూ ఉద్యోగులకు ఇన్సూరెన్స్ కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు, ఉద్యోగులకు హెల్త్ కార్డ్స్ తొందర్లోనే అందేలా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపల్లి శేష ప్రసాద్, అసోసియేట్ అధ్యక్షులు గంగవరపు నరేందర్, కార్యవర్గ సభ్యులు జాన్ పాటిల్ హాజరయ్యారు.

# గద్వాల మార్కెట్ యార్డ్ ప్రహరీ కూల్చిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి

**కాంగ్రెస్ పార్టీ నాయకుల డిమాండ్**

**కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీమతి సరిత తిరుపతయ్య, క్యాంప్ కార్యాలయంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు**




**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జీ నాగరాజు (జూన్ 26)**
గద్వాల నియోజకవర్గంలో కొందరు అడ్డదారుల్లో కాంగ్రెస్లో చేరినట్టు నటించి, పదవులు పొంది, దొంగ తీర్మానాలు చేస్తూ, అందిన కాడికి దండుకొని, ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తున్నవారికి కొమ్ముకాసిన సన్యాసులపై, వెనక ఉండి నడిపించే నాయకులపై, క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు గద్వాల పట్టణంలోని నియోజకవర్గ ఇన్చార్జి సరితా తిరుపతయ్య నివాసం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల కాలంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన స్థానిక నాయకుడు నియోజకవర్గం లో ఆంధ్ర గాడికి దోచుకునేందుకు పార్టీలో చేరారని ఆరోపించారు. నియోజకవర్గంలో అభివృద్ధిని పక్కనపెట్టి ప్రభుత్వ స్థలాలు అమ్ముకునేందుకు తనకు నమ్మినబంటులా ఉండే నాయకులను నామినేటెడ్ పోస్టుల్లో పదవి బాధ్యతలు అప్పజెప్పి ఇష్టానుసారంగా వివరిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టేందుకు చట్టంలో నిలుచుకులను ఉపయోగించుకొని అవినీతి అక్రమాలకు పాల్పడుతుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలో చేరింది ఇలాంటి దొంగ తీర్మానాలు చేసి, ప్రభుత్వ స్థలాన్ని భూస్వాములకు కట్టబెట్టేందుకేనా? అని ప్రశ్నించారు అధికారులను తన గుప్పట్లో పెట్టుకొని ఆడింది ఆట, పాడింది పాటగా, వ్యవహరిస్తున్న మీకు, ప్రజాస్వామ్యంలో గుణపాఠం తప్పదు. వ్యవసాయ మార్కెట్ ప్రహరీ కూల్చివేతలో ప్రమేయం ఉన్నవారందరిపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో డిసిసి జనరల్ సెక్రెటరీ శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, గోన్పాడు శ్రీనివాస్ గౌడ్, పెద్దపల్లి రాజశేఖర్ రెడ్డి, ఆరగిద్ద సర్పంచ్ బాలకృష్ణ, సుధీర్ గౌడ్, పేతురు రాజు, నర్సప్ప తదితరులు పాల్గొన్నారు.

# షాబాద్ గిరిజన తాండాలో ఘనంగా సేవాలాల్ మహారాజ్ ప్రతిష్టా ఉత్సవాలు

**మెదక్ జిల్లా జూన్26**



మెదక్ జిల్లా,టేక్మాల్ మండల పరిధిలోని షాబాద్ గిరిజన తాండాలో నిర్వహిస్తున్న సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలలో భాగంగా శుక్రవారం రోజు వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం రోజు షాబాద్ తాండాకు చెందిన విద్యుత్ లైన్మెన్ రమావత్ శంకర్ నాయక్ దంపతులు హోమం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉదయాన్నే ఆలయం వద్ద మండప పూజలు,అన్న దివాసం,మూల మంత్ర హోమం,కనక దివాసం, మండప దేవత హోమం తదితర పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. వేడుకలు తిలకించడానికి మండల పరిధిలోని ఆయా తండాలకు చెందిన గిరిజన భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి సేవాలాల్ ఉత్సవాలలో పాల్గొంటున్నారు. వేడుకలు తిలకించడానికి మండల పరిధిలోని ఆయా తండాలకు చెందిన గిరిజన భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి సేవాలాల్ ఉత్సవాలలో పాల్గొంటున్నారు. శనివారం రోజు ఆలయంలో సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

# "దైవకృప "వృద్ధుల ఆశ్రమంలో అన్నదానం



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
కోలిక పొంగు రమేష్,జ్యోతి దంపతుల పెళ్లి రోజు సందర్భంగా కుటుంబంతో అల్లిపురం 15 వ డివిజన్ లో "దైవ కృప "వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. ఫ్రెండ్స్ తో కేక్ కట్ చేసి ఎంజాయ్ చేసే దానికన్నా, ఇలా వృద్ధులకు అన్నదానం చేయడం చాలా ఆనందంగా ఉందని దంపతులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొలికపొంగు జ్యోతి మాట్లాడుతూ - ఈ స్ఫూర్తి మా బాబాయి అయిన ఎస్సీ సెల్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు నారపోగు సుదర్శన్, చేసే సేవా కార్యక్రమాలుచూసిమొదటిసారిగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని ప్రతి సంవత్సరము ఈ విధంగానే ఏర్పాటు చేస్తామని తెలిపారు.

# డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి

**ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి : పోలీస్ కమీషనర్ వెల్లడి**

**అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా**

**జిల్లా పోలీసు ల ఆధ్వర్యంలో 2 కే రన్ కార్యక్రమం నిర్వహణ**

**సే నో టు డ్రగ్స్ సే ఇస్ టు లైఫ్ అని పిలుపునిచ్చారు**

**వివిధ పాఠశాలల నుండి 3000 మంది విద్యార్థినీ విద్యార్థులు , ప్రజలు**



**నిజామాబాదు జూన్26 (మీడియా టుడే ప్రతినిధి):**
డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని , యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడటం అందరి బాధ్యత అని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయిచైతన్య అన్నారు.నేడు నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిజామాబాద్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ , ఐఎంఏ డాక్టర్స్ సహకారంతో డ్రగ్స్ నియంత్రణ అవగాహన కార్యక్రమం నిర్వహించిన 2కే రన్ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యఅతిథి మాట్లాడుతూ , వేదికపై ఉన్న నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ సభ్యులు , ఐఎంఏ ప్రతినిధులు , కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పోలీసు అధికారులు , సభ్యులకు అభినందనలు తెలిపారు.చిన్న చిన్న మంచి అలవాట్లతోనే సమాజంలో పెద్ద మార్పు తీసుకురావచ్చని అన్నారు. డ్రగ్స్ సమస్య కొత్తది కాదని , దేశాన్ని బలహీనపర్చేందుకు శత్రు దేశాలు యువతను లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్ వ్యాప్తిని ప్రోత్సహిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. దేశ బలం యువతేనని , వారిని మత్తు పదార్థాలకు బానిసలుగా మార్చే కుట్రలను ప్రతి ఒక్కరూ అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే 1908 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని , సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతామని తెలిపారు. డ్రగ్స్ నియంత్రణ కోసం కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు భారీగా నిధులు వెచ్చిస్తున్నాయని , ఈ సమస్య లేకుంటే ఆ నిధులను విద్య వంటి అభివృద్ధి రంగాలకు వినియోగించే అవకాశం ఉండేదని చెప్పారు. రానున్న రెండు నుంచి మూడు నెలల పాటు జిల్లాలోని అన్ని పాఠశాలలు , ఇంటర్మీడియట్ కళాశాలలు , ప్రొఫెషనల్ కళాశాలల్లో విస్తృత స్థాయిలో డ్రగ్స్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు. ప్రతి ఒక్కరూ "సే నో టూ డ్రగ్స్ -- సే ఎస్ టూ లైఫ్ అనే సందేశాన్ని సమాజంలోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకుని కృషి చేయాలని పోలీస్ కమీషనర్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా డాక్టర్ కవిత రెడ్డి మాట్లాడుతూ , రాష్ట్ర ముఖ్యమంత్రి డ్రగ్స్ నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. పోలీస్ శాఖలో ఈగల్ (జూూ+బాజు) బృందం డ్రగ్స్ నియంత్రణ కోసం నిరంతరం పనిచేస్తోందని చెప్పారు. అనంతరం సంతోష్ కుమార్ విద్యార్థులు, యువతతో కలిసి డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణ ప్రతిజ్ఞ చేయించారు. డ్రగ్స్ నియంత్రణ కోసము పోలీస్ కళాబృందం చేసిన నాటిక విద్యార్థులను ఎంతో ఆకట్టుకున్నది.2కె రన్ కార్యక్రమము పోలీస్ కమిషనర్ జెండా ఊపి ప్రారంభించిన అనంతరం జిల్లా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నుండి ప్రారంభమై - రైల్వే కమాన్ - పోలీస్ పరేడ్ గ్రౌండ్ - ఎన్టీఆర్ చౌరస్తా - ఆర్ అండ్ బి ఆఫీస్ - రైల్వే స్టేషన్ - జిల్లా ఫైర్ స్టేషన్ - పాత కలెక్టరేట్ గ్రౌండ్ వరకు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ(అడ్మిన్) శుభం ప్రకాష్ , జిల్లా ఇన్కమ్ టాక్స్ ఆఫీసర్ ఐశ్వర్య , ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ విశాల్ , నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ మెంబర్లు దర్శన్ సింగ్ , శిరీష్ కుమార్ , హితేన్ బిమాని , రజనీకాంత్ , శ్రీనివాస్ రెడ్డి , డి వై ఎస్ ఓ పవన్ కుమార్ , ట్రాఫిక్ ఏసీపీ శ్రీ మస్తాన్ అలీ , సీఐలు , ఎస్. ఐ లు పోలీసు సిబ్బంది , పోలీస్ కళాబృందం , నవ్య భారతి గ్లోబల్ పాఠశాల విద్యార్థులు , మెడికల్ కాలేజ్ విద్యార్థులు , ఎన్సిసి క్యాండిడేట్స్ వివిధ కళాశాల పాఠశాలల విద్యార్థులు , ప్రతినిధులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యంగా ముందుకు

**యువత, విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలి - తమ భవిష్యత్ ప్రణాళిక వైపు పయనించాలి**

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ - అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం**

**హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ - జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ**

**ఆలోచింపజేసిన విద్యార్థుల ప్రదర్శనలు - డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ**




**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్: మీడియా టుడే, జూన్ 26:**
డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈగల్ ఫోర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల్లో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలతో కలిగే నష్టాలపై జిల్లావ్యాప్తంగా విద్యాలయాల్లో వారం రోజులుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం, మాదక ద్రవ్యాల దుష్ప్రభావాల దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కార్యక్రమాన్ని అంబేద్కర్ చౌరస్తా వద్ద శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా నుంచి గాంధీ మీదుగా పద్మనాయక కల్యాణ మండపం వరకు నిర్వహించారు.అనంతరం మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలు, నష్టాలపై స్కూల్ విద్యార్థులు, సిరిసిల్ల నర్సింగ్ కళాశాల విద్యార్థుల ప్రదర్శనలు అందరినీ ఆలోచింపజేశాయి. డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. వివిధ స్టాళ్లను అతిథులు పరిశీలించి.. వివరాలు అడిగి తెలుసుకున్నారు

**పిల్లల భద్రత.. డ్రగ్స్ కు అడ్డుకట్టలి సే నో టూ డ్రగ్స్.. సే ఎస్ టూ లైఫ్ నినాదాలు చేశారు**

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని ప్రకటన చేశారని గుర్తు చేశారు ఇందులో భాగంగా డ్రగ్స్ ను నిర్మూలించేందుకు రాష్ట్రంలో ఈగల్ ఫోర్స్ ఏర్పాటు చేసి విస్తృతంగా దాడులు చేస్తుందని తెలిపారు. యువత, విద్యార్థులకు డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వివరించారు.యువత సన్మార్గంలో వెళ్లేలా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. యువత విద్యార్థులు మత్తు పదార్థాల బాట ను వీడండి.. మైదానం బాట పట్టండి అని సీఎం పిలుపు నిచ్చారని గుర్తు చేశారు. యువత సన్మార్గంలో నడవాలని పిలుపు నిచ్చారు. ఈగల్ ఫోర్స్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా డ్రగ్స్ పై దాడులు, డ్రగ్స్ కు వ్యతిరేకంగా ర్యాలీలు, కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వివరించారు.పోలీస్ శాఖ శాంతి భద్రతల తో పాటు పోలీసులు రోడ్డు భద్రతా చర్యలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టారని, హెల్మెట్ ధరించాలని కార్లలో ప్రయాణించేవారు సీటు బెల్ట్ పెట్టుకోవాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహించారని, సామాజిక బాధ్యతగా డ్రగ్స్ వ్యతిరేక చర్యలు తీసుకుంటున్నారని అభినందించారు. యువత, విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో రాణించేలా ఒలింపిక్స్ లో పతకాలు సాధించేలా రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి స్పోర్ట్స్ యూనివర్సిటీ తీసుకువచ్చారని తెలిపారు. అలాగే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశారని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో సీఎం కప్ పేరిట జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆధ్వర్యంలో వివిధ ఆటల పోటీలు నిర్వహించి నైపుణ్యం ఉన్న క్రీడాకారులు వెలుగులోకి వచ్చేలా కృషి చేశారని అభినందించారు. యువత, విద్యార్థులు ఏదో ఒక హాబీ తో ఉండాలని సూచించారు.

**డ్రగ్స్ రహిత జిల్లా కోసం కార్యాచరణ**

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. యువత, విద్యార్థులు తమకు నచ్చిన అంశాల్లో రాణించాలని పేర్కొన్నారు అందరికీ శారీరక, మానసిక ఆరోగ్యం చాలా అవసరమని వివరించారు. దేశంలో యువత ఎక్కువగా ఉన్నారని తెలిపారు. వారు అందరూ దేశ నిర్మాణంలో భాగస్వామ్యులు కావాలని పిలుపు నిచ్చారు. డ్రగ్స్ కు బానిస కావద్దని పేర్కొన్నారు. యువత, విద్యార్థులు ఖాళీగా ఉండవద్దని, తమకు నచ్చిన అంశాల్లో సమయం కేటాయించాలని సూచించారు. విద్యార్థులు చదువులో.. యువత తాము ఎంచుకున్న రంగం లేదా ఉద్యోగంలో ఉండాలని సూచించారు. ఎవరైనా మానసికంగా ఇబ్బంది పడితే సైకాలజిస్ట్ ను సంప్రదించాలని తెలిపారు. డ్రగ్స్ కు బానిస అయిన వారిని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి లో ఏర్పాటు చేసిన డీ అడిక్షన్ కౌన్సెలింగ్ కేంద్రం కు తరలించాలని సూచించారు. డ్రగ్స్ వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా డ్రగ్స్ తీసుకున్నట్లు దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. విద్యార్థులు యువత తమ అనుకున్న లక్ష్యాలు సాధించాలని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. జిల్లాలోని అన్ని విద్యాలయాలు, అన్ని గ్రామాలు మున్సిపాలిటీలు డ్రగ్స్ రహితం కావాలని పేర్కొన్నారు. ఆ దిశగా పక్కా కార్యాచరణ ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. ఈగల్ ఫోర్స్ టోల్ ఫ్రీ నంబర్ 1908, కంట్రోల్ రూం నంబర్ 8712671111, 112 నంబర్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీధర్ బాబు, డీఎస్పీలు నాగేంద్రచారి, శ్రీనివాసులు, ఎస్ బీ డీఎస్ పీ వెంకటేశ్వర్లు, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, తహసీల్దార్ మహేష్, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు


# ఎమ్మెల్యే ఎస్ఐఆర్‌ను వ్యతిరేకించడం బాధ్యతారాహిత్యం

**-బీజేపీ మండల అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్**



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూన్ 26:**
భారత ఎన్నికల సంఘం రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర సంస్థ. అలాంటి సంస్థ చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ ఐ ఆర్ ప్రక్రియను ఒక బాధ్యతగల ఎమ్మెల్యే బహిరంగంగా వ్యతిరేకించడం అత్యంత విచారకరం, ఖండించదగిన విషయం,అదే భారత ఎన్నికల సంఘం నిర్వహించిన ఎన్నికల్లో ప్రజల ఓట్లతో గెలిచి ఎమ్మెల్యే పదవిని పొందిన వారు, ఇప్పుడు అదే ఎన్నికల సంఘం నిష్పాక్షికతను ప్రశ్నించడం ద్వంద్వ వైఖరికి నిదర్శనం ఎన్నికల సంఘంపై ప్రజల్లో అనవసర అనుమానాలు రేకెత్తించడం ప్రజాస్వామ్యానికి ఏమాత్రం మేలు చేయదు.ఎస్ఐఆర్ ప్రక్రియ ఉద్దేశ్యం అర్హులైన ఓటర్ల జాబితాను మరింత కచ్చితంగా రూపొందించడం.ఈ ప్రక్రియపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే వాటిని చట్టబద్ధంగా ఎన్నికల సంఘం ముందు ఉంచాలి. కానీ ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయ వ్యాఖ్యలు చేయడం బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధికి తగదు,రాజ్యాంగబద్ధ సంస్థల పట్ల గౌరవం చూపడం ప్రతి ప్రజాప్రతినిధి కనీస బాధ్యత రాజకీయ లబ్ధి కోసం ఎన్నికల సంఘం ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నాలను మేము తీవ్రంగా ఖండిస్తున్నాము.ఈ కార్యక్రమంలోజిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు జితేందర్ రెడ్డి,ఉపాధ్యక్షులు బాల నరసింహ మండల ప్రధాన కార్యదర్శులు పైల్ల సతీష్,వేముల దశరథ,కిసాన్ మోర్చా అధ్యక్షులు భీముడు తిరుమల్ రెడ్డి కడమంచి సైదులు,తదితరులు పాల్గొన్నారు.

## రుయ్యాడిలో మొహర్రం పండుగ వేడుకల్లో పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూన్26**
మొహర్రం పండుగ కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి జరుపుకునే పండుగ అని, ఇది మన దేశ మత సామరస్యానికి సజీవ ప్రతీక అని ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం రుయ్యాడి గ్రామంలోని ప్రసిద్ధ 'హుస్సేన్ హుసేన్' దేవస్థానాన్ని డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్, మాజీ ఎంపీ సోయం బాపురావు, ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ బండారి అనూష సతీష్ , జిల్లా కాంగ్రెస్ నేతలతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శ్రీకాంత్ రెడ్డి కి ఇతర నాయకులకు ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. అనంతరం వారు మొహర్రం వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి గ, తలమడుగు మాజీ జెడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి , స్థానిక సర్పంచ్ ఉడుగు రాకేష్ , తలమడుగు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రతాప్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బొల్లారం బాబన్న, జనరల్ సెక్రెటరీ గౌలి సంజయ్ కుమార్, మాజీ టీటీడీ బోర్డు మెంబర్ బెజ్జంకి అనిల్ కుమార్, ఏఎంసీ మెంబర్లు పోశెట్టి, దివాకర్, గుడిహత్నూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు తొడసం దౌలత్ రావు, మాజీ ఎంపీపీ రాజేశ్వర్, తలమడుగు యూత్ కాంగ్రెస్ నాయకులు సాయికిరణ్, రుయ్యాడు గ్రామ కాంగ్రెస్ నాయకులు సాంబశివుడు, ప్రవీణ్ రెడ్డి మరియు స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మొహరం పండుగ సందర్భంగా మెగా అన్నదానం

**-హిందూ ముస్లింలకు అతీతంగా వేడుకలు**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :-**
మొహరం పండగా సందర్భంగా శుక్రవార పేట సెంటర్ నందు శుక్రవారి పేట్ యూత్ ఆధ్వర్యంలో మెగా అన్నదానం నిర్వహించారు. నిర్వాహకులు వాజిద్ (చంటి) మాట్లాడుతూ మొహరం అంటే మా ఇస్లామిక్ పద్ధతిలో నూతన సంవత్సరము అని గత కొన్ని సంవత్సరాలుగా మా తాతలు మా నాన్నల కాలం నుండి మొహరం పండగ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని అదే విధంగా ఈరోజు కూడా సుమారు 2వేల నుండి వవేల వరకు పాల్గొన్నారని హిందూ ముస్లిమ్స్ కి అతీతంగా అన్నదానం నిర్వహించామని హిందూ ముస్లిం అంతా కలిసి ఈ కార్యక్రమం పాల్గొంటారని ఇక్కడికి వచ్చే వారందరి కూడా ఆ అల్లా దయ ఉండాలని మొహరం పండుగ రోజు పీర్ల ఊరేగింపు కూడా మంచిగా జరగాలని ఈ కార్యక్రమానికి సహకరించిన నా మిత్రులందరికీ కుడా కృతజ్ఞతలుఎ తెలుపుతున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు సాజిత్, మున్నా ఆవేజ్ ఆవే సలీం నాగోల్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపపడ్డ వ్యక్తికి భూక్యా జాన్సన్ నాయక్ పరామర్శ.



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూన్26**
ఉట్నూర్ మండలం శ్యాంపూర్ గ్రామ మాజీ సర్పంచ్ శ్రీమతి మల్లిక భర్త గుండాల శంకర్ రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నా విషయం తెలిసిందే ,ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ శుక్రావారాం ఆసుపత్రికి వెళ్లి శంకర్ ను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకునారు ఈ సందర్భంగా , మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. శంకర్ గారు త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఈ కష్ట సమయంలో ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా కల్పించారు..

## అనాసాగరంగ్రామంలో ఓటర్లకు ఫామ్6ని అందజేసినబూత్ లెవెల్ ఆఫీసర్ సిహెచ్ వీరభద్రం



**నేలకొండపల్లి జూన్ 26 మీడియా టుడే ప్రతినిధి**
నేలకొండపల్లి మండల పరిధిలోని అనాసాగరం గ్రామపంచాయతీ లో బూత్ నెంబర్ 268లో శుక్రవారం ఓటర్ నమోదు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఓటర్లకు ఫామ్ 6 పంపిణీచేశారు.ఈసందర్భంగా వీరభద్రం మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుసుకొని కొత్త ఓటర్ నమోదు వివరాల సవరణ మరియు ఓటు హక్కు ప్రాధాన్యత పై అవగాహన కల్పించారు.అర్హులైన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు చేసుకొని ప్రజాస్వామ్య బలోపేతానికి సహకరించాలని ఆయనఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అనాసాగరం గ్రామపంచాయతీ సర్పంచ్ బొడ్డు రాంబాబు. గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ షేక్ మదర్ సాబ్. అనాసాగరం మాజీ గ్రామపంచాయతీ సర్పంచ్ మేళ్లచెరువు నాగేశ్వరరావు. అనాసాగరం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుమ్మలపల్లి వెంకటనారాయణ. తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో వర్షాలు కురవాలని బండార నిర్వహించిన బాసర రైతులు



**బాసర జూన్ 26 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**
సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తూ బాసర సరస్వతి ఆలయం వద్ద రైతులు కలసి సంప్రదాయ బండార కార్యక్రమాన్ని నిర్వహించారు.దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, పసుపు, కుంకుమ, కొబ్బరికాయలు, నైవేద్యాలతో మొక్కులు చెల్లించారు.ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ మంచి వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండితేనే రైతుల జీవనం మెరుగుపడుతుందని తెలిపారు. శాంతి, సుభిక్షాలు నెలకొని ప్రతి రైతు కుటుంబం ఆనందంగా ఉండాలని ప్రార్థించారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయ ఆచారాలను పాటిస్తూ బండారాన్ని ఘనంగా నిర్వహించారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.




**కోదాడ, జూన్ 26 (మీడియా టుడే)-:**
విద్యార్థి జీవితంలో ముఖ్యంగా ఇంటర్మీడియట్ స్థాయిలో విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, తద్వారా తమ ఆరోగ్యాన్ని, జీవితాన్ని కాపాడుకోవాలని కోదాడ డీ ఎస్ పీ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శుక్రవారం కోదాడ పట్టణంలోని ఎన్ ఆర్ ఎస్ జూనియర్ కాలేజ్ లో మత్తు పదార్థాలు --- వాటి వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డీ ఎస్ పీ మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ కీలక దశ అని, ఈ సమయంలో విద్యార్థులు ఎలాంటి చెడు అలవాట్లకు లోను కాకుండా చదువుపై దృష్టి పెట్టి జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. మత్తు పదార్థాల వినియోగంతో విద్యార్థి జీవితమే నాశనం అవుతుందన్నారు. ఇటీవలి కాలంలో యువత, విద్యార్థుల్లో గంజాయి, డ్రగ్స్ వినియోగం పెరుగుతున్నదని, దాన్ని అరికట్టేందుకు పోలీసు శాఖ కు సహకరించాలని కోరారు. అనంతరం విద్యార్థులతో మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీ ఐ శివశంకర్ నాయక్, ఎస్ ఐ లు సుధీర్ కుమార్, అంజిరెడ్డి, మల్లేష్, కాలేజ్ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాలరావు, అకడమిక్ డీన్ నటరాజ్, పీ ఆర్ వో మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్ మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**మీడియా టుడే, జూన్26/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**



యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం శుక్రవారం రోజు మండలంలోని పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్, మాజీ ఎమ్మెల్యే,ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి.వారు మాసాన్ పల్లి గ్రామ సర్పంచ్ పంగ జయసుధ మామ, పంగ సతీష్ రెడ్డి తండ్రి ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పెద్దపడిషాల గ్రామానికి చెందిన ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చర్లపల్లి రమేష్ తండ్రి ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.రామారం గ్రామానికి చెందిన అట్లా నర్సి రెడ్డి మాతృమూర్తి ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# శరవేగంగా కొనసాగుతున్న నూతన బస్టాండ్ నిర్మాణం పనులు

**మధిర నూతన బస్టాండ్ పనులను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు**

**మీడియా టుడే మధిర:**





ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందించాలనే లక్ష్యంతో పది కోట్లు నిధులతో నిర్మితమవుతున్న మధిర నూతన బస్టాండ్ పనులను శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి విద్యుత్తు, ఆర్థిక,ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క కృషితో పుష్కలంగా నిధులు మంజూరు కావడంతో బస్టాండ్ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని, మదిర పట్టణ ప్రగతి ప్రణాళికలో భాగంగా ఒక నూతన వర వడిని నెలకొల్పాలనే దృఢ సంకల్పంతో పట్న ప్రజల ఆకాంక్ష మేరకు అధునాతనమైనటువంటి కట్టడాలతో నిర్మితమవుతున్న నూతన బస్టాండ్ త్వరతిగతిన పూర్తి చేసి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి తేవాలనే ఆకాంక్షలతో భట్టి ఉన్నారని అందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కోన దని కుమార్, ఆర్టీసీ డిఎం దేవరాజ్, కౌన్సిలర్ బోడేపూడి రేవతి, బాణావత్ వెంకటరమణ, బెజ్జం రాజు, యన్నం కోటేశ్వరరావు,శ్రీపాల శెట్టి వెంకట్రావు,డివిజన్ అధ్యక్షులు దోర్నాల సునీల్, మోదుగు బాబు,బండారు నరసింహారావు,బిట్ర ఉద్దండయ్య, మైలవరపు చక్రి, బోడెపుడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# నిర్వహణ పనులతో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**- బాలాజీ హిల్స్, అయ్యప్ప టెంపుల్ ఫీడర్ల పరిధిలో నిలిపివేత**

**- ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు అంతరాయం**

**- వినియోగదారులు సహకరించాలని ఏఈ వినయ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి**

**ఉప్పల్, జూన్ 26 (మీడియా టుడే ప్రతినిధి):**

అత్యవసర నిర్వహణ పనుల కారణంగా శనివారం (జూన్ 27) విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుంది. బాలాజీ హిల్స్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ అంతరాయం వల్ల నార్త్ బాలాజీ హిల్స్, రాజశేఖర్ కాలనీ, బాలాజీ హిల్స్, వెస్ట్ బాలాజీ హిల్స్, మెక్‌డోవెల్ కాలనీ, న్యూ రామ్ నగర్, న్యూ హేమా నగర్, ఆదర్శ్ నగర్ ప్రాంతాలపై ప్రభావం పడనుంది.అదేవిధంగా అయ్యప్ప టెంపుల్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. ఈ సమయంలో ఈస్ట్ బాలాజీ హిల్స్, శ్రీనివాస కాలనీ, పద్మావతి కానీ, స్వరూప్ నగర్, వెస్ట్ బాలాజీ హిల్స్ ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుంది.నిర్వహణ పనుల సమయంలో వినియోగదారులు అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేసుకుని సహకరించాలని చిల్కానగర్ ఏఈ వినయ్ కుమార్ రెడ్డి కోరారు.

# జూన్ 29న సిపిఎం మండల రాజకీయ శిక్షణ తరగతులు

**శిక్షణ తరగతుల అనంతరం జరుగు బహిరంగ సభను**

**జయప్రదం చేయండి : సిపిఎం పిలుపు**

**మీడియా టుడే వలిగొండ జూన్ : 26**



జూన్ 29, 30 తేదీల్లో మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో జరిగే సిపిఎం మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను, జూన్ 29న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు మాట్లాడుతూ సిపిఎం మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను ఈనెల 29,30 తేదీల్లో సుంకిశాల గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా 29వ తేదీన సుంకిశాల లో జరిగే బహిరంగ సభకు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.డి జహంగీర్ లు ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారని తెలిపారు. ఈ శిక్షణా తరగతులకు మండల వ్యాప్తంగా సిపిఎం పార్టీ సభ్యులు 400 మంది హాజరుకానున్నారని ఈ శిక్షణా తరగతుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలు, స్థానిక సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాట కర్తవ్యాలను రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణా తరగతుల జయప్రదం కోసం ప్రజలు ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో పిఎన్ఎం జిల్లా కార్యదర్శి పీర్లపల్లి ముత్యాలు, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం, మండల కమిటీ సభ్యులు కవిడే సురేష్, బూడిద మణెమ్మ, పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, నాయకులు కొండూరు సత్తయ్య శీలం ఇందిర, బూడిద సైదులు తదితరులు పాల్గొన్నారు

# తొర్రూర్ వలిగొండ నుండి ఉప్పల్ కి బస్సులు నడపాలని మేనేజర్‌కి వినతిపత్రం అందజేత

**వినతిపత్రం అందజేస్తున్న సర్పంచ్,ఉపసర్పంచ్**

మీడియా టుడే,జూన్ 26/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:



తొర్రూర్ నుండి వయా వలిగొండ మీదుగా ఉప్పల్ కి రెండు బస్సులు నడపాలని లింగరాజుపల్లి స్టేజి వద్ద బస్సులు ఆపాలని తొర్రూర్ డిపో మేనేజర్ కి ఎన్నోల పద్మావతికి ఆత్మకూరు(ఎం)మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు లింగరాజుపల్లి గ్రామ సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి, ఉప సర్పంచ్ ఇంజమూరి బిక్షపతి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా డిపో మేనేజర్ స్పందించి బస్సులు నడిపేవిధంగా చేస్తామని హామీ ఇచ్చారు.

# "హలో ఉద్యమకారుడా చలో కొడంగల్" కృతజ్ఞత ర్యాలీ ని జయప్రదం చేయండి



**మీడియా టుడే వలిగొండ జూన్ : 26**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో శుక్రవారం తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం మండల అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ పిలుపుమేరకు తెలంగాణ ఉద్యమకారుల బంధువుగా తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కొరకు కేశవరావు కమిటీ ఏర్పాటు చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతగా కొడంగల్ నియోజకవర్గంలో జూన్,28 ఆదివారం రోజు ఉదయం 11.00 గంటలకు చేవెళ్ల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం 100 కారులతో కృతజ్ఞత భారీ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ భారీ ర్యాలీలో ఉమ్మడి నల్లగొండ జిల్లా తెలంగాణ ఉద్యమకారులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు బత్తిని రవి,బత్తిని సహదేవ్ గౌడ్, కొండూరు సత్తయ్య, మల్లం వెంకటేశం, బొడిగే సుదర్శన్, కొండూరు శ్రీరాములు, దండ మల్లికార్జున్ , పారుపల్లి నరసింహ,ఎదురుగట్ల పెద్ద యాదగిరి, చిన్న యాదగిరి, పల్లెర్ల రామచంద్రు, ఎదురుగట్ల సందయ్య, ఎదురుగట్ల లక్ష్మయ్య, తెలంగాణ ఉద్యమకారుల మహిళ అధ్యక్షురాలు ఐటిపాముల పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో "ఛాత్రోన్ కీ గూంజ్" కార్యక్రమాన్ని నిర్వహించిన

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ,డీసీసీ అధ్యక్షుడు బీర్ల అయిలయ్య

**మీడియా టుడే, జూన్26/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని యాదగిరిగుట్ట పట్టణంలో భారత లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ రాజస్థాన్‌లోని కోటలో విద్యార్థులు, యువత సమస్యలను తెలుసుకుని వారి గొంతుకగా ప్రారంభించిన "ఛాత్రోన్ కీ గూంజ్" (విద్యార్థుల స్వరం) కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు బీర్ల అయిలయ్య వేలాది మంది విద్యార్థులు, యువతతో కలిసి పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రాజస్థాన్ కోటలో రాహుల్ గాంధీ మాట్లాడిన అంశాలను ఎల్ఈడీ స్క్రీన్ లో వీక్షించారు.ఈ కార్యక్రమంలో మహిళ కార్పొరేషన్ చైర్ పర్సన్ బండ్రు శోభారాణి, యూత్ కాంగ్రెస్ ఇంచార్జి భవ్యశ్రీ ,యూత్ కాంగ్రెస్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఫైజర్, ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ రణధీర్, మున్సిపల్ చైర్ పర్సన్స్,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్యూఐ నాయకులు,సోషల్ మీడియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, విద్యార్థులు మరియు యువత ఎదుర్కొంటున్న సమస్యలను దేశవ్యాప్తంగా వెలుగులోకి తీసుకురావడమే "ఛాత్రోన్ కీ గూంజ్" కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.నాణ్యమైన విద్య, పారదర్శకమైన పరీక్షల వ్యవస్థ,ఉద్యోగాల భర్తీ, యువతకు సమాన అవకాశాలు కల్పించడం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందన్నారు.విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడే విధానాలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని, యువత ఆశయాలకు అండగా నిలవడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తన



అభిప్రాయాన్ని స్వేచ్ఛగా వ్యక్తపరచే హక్కు కలిగి ఉండాలని, వారి సమస్యలు ప్రభుత్వాల దృష్టికి చేరేలా ఈ కార్యక్రమం వేదికగా నిలుస్తుందని అన్నారు.వేలాది మంది యువత, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సమస్యలు, అభిప్రాయాలు, ఆకాంక్షలను వెల్లడించారు. కార్యక్రమంలో విద్య, ఉద్యోగాలు, పోటీ పరీక్షల నిర్వహణలో పారదర్శకత, నైపుణ్యాభివృద్ధి, యువత సాధికారత వంటి అంశాలపై చర్చ జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థి నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

# మణుగూరుకు డిప్‌సైడ్ బ్లాక్, ఎక్స్‌టెన్షన్ ప్రాజెక్టులే జీవనాడి

**- "సేవ్ మణుగూరు"నినాదం కాదు...అవసరం**

**- 244.78 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు.. - 40 ఏళ్ల ఉపాధికి భరోసా**

**- ఏఐటీయూసీ ఉద్యమ బాటలో.. ఇతర కార్మిక సంఘాల వైఖరి ఏమిటి..?**

**- ఏరియాను సందర్శించిన సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎన్.వి. సత్యనారాయణ.**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 26(మీడియా టుడే):**

మణుగూరు ప్రాంత భవిష్యత్తు, వేలాది మంది కార్మికుల ఉపాధి, స్థానిక ఆర్థిక వ్యవస్థకు జీవనాధారంగా నిలిచిన సింగరేణి ప్రాజెక్టుల కొనసాగింపుపై ఇప్పుడు సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. పీకేఓసీ–2 డిప్‌సైడ్ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలన్న డిమాండ్, మణుగూరు ఓసీపీ ఎక్స్‌టెన్షన్‌కు అనుమతులు మంజూరు చేయాలన్న ఉద్యమం క్రమంగా ప్రజా ఉద్యమంగా రూపుదిద్దుకుంటున్నప్పటికీ, అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, ఇతర కార్మిక సంఘాలు ఇప్పటివరకు స్పష్టమైన వైఖరిని ప్రకటించకపోవడం చర్చనీయాంశంగా మారింది.ఇప్పటికే పీకేఓసీ డీప్‌సైడ్ ప్రాజెక్టులో 244.78 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు, 40 సంవత్సరాల జీవితకాలం, 6.25 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యానికి పెంపు ప్రతిపాదనలు ఉండగా, మణుగూరు ఓసీ ఎక్స్‌టెన్షన్ ప్రాజెక్టు కూడా భవిష్యత్ ఉత్పత్తి, ఉపాధి అవకాశాల దృష్ట్యా కీలకంగా మారింది. ఈ రెండు ప్రాజెక్టులు మణుగూరు ప్రాంత ఆర్థిక, సామాజిక వ్యవస్థకు జీవనాడిగా నిలుస్తాయని విశ్లేషకులు భావిస్తున్నారు.మౌనంగా అధికార పార్టీ..పీకేఓసీ–2 డిప్‌సైడ్ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలని, ఎక్స్‌టెన్షన్ ప్రాజెక్టులకు అనుమతులు వేగవంతం చేయాలని వివిధ వర్గాల నుంచి డిమాండ్లు వినిపిస్తున్నప్పటికీ అధికార పార్టీ నాయకత్వం నుంచి ఇప్పటివరకు స్పష్టమైన ప్రకటన వెలువడకపోవడం కార్మిక వర్గాల్లో చర్చకు దారితీసింది. ప్రజా ప్రతినిధులు, అధికార పార్టీ నేతలు, ప్రభుత్వ పెద్దలు ఈ అంశాన్ని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక చొరవ చూపాల్సిన అవసరం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.డైరెక్టర్ దృష్టిలో డిప్‌సైడ్, ఎక్స్‌టెన్షన్ ప్రాజెక్టులు...మణుగూరు ఏరియాలో పర్యటించిన డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎన్.వి. సత్యనారాయణ కేకేచ్‌పీ, పీకేఓసీ–2 గనులను సందర్శించి ఉత్పత్తి, రవాణా వ్యవస్థలపై సమీక్ష నిర్వహించారు. పీకేఓసీ–2 డిప్‌సైడ్ బ్లాక్ వేలం ప్రక్రియ, మణుగూరు ఓసీ ఎక్స్‌టెన్షన్ ప్రాజెక్టు, భవిష్యత్ ఉత్పత్తి అవసరాలపై అధికారులు ఆయనకు వివరించారు. మణుగూరు ప్రాంతంలో మరో 15–20 సంవత్సరాల పాటు ఉత్పత్తి కొనసాగాలంటే ఎక్స్‌టెన్షన్ ప్రాజెక్టులు అత్యంత కీలకమని అధికారులు వివరించగా, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఉత్పత్తి వ్యవస్థలను బలోపేతం చేయాలని డైరెక్టర్ సూచించినట్లు తెలిసింది.ఇతర యూనియన్లు ఏ వైఖరి అవలంబిస్తాయి..?ఏఐటీయూసీ ఇప్పటికే "సేవ్ మణుగూరు" నినాదంతో ఉద్యమ బాట పట్టగా, మిగతా కార్మిక సంఘాలు కూడా ఈ అంశంపై తమ వైఖరిని స్పష్టం చేయాల్సిన అవసరం ఉందని కార్మికులు అభిప్రాయపడుతున్నారు. ఉత్పత్తి, రవాణా, సంక్షేమ అంశాలపై మాత్రమే కాకుండా భవిష్యత్ తరాల ఉపాధి, కొత్త ప్రాజెక్టుల సాధన, ప్రాంత మనుగడ వంటి అంశాలపై కూడా అన్ని యూనియన్లు ఉమ్మడి కార్యాచరణ చేపట్టాలన్న డిమాండ్ వినిపిస్తోంది.ఇది ఒక్క సంఘం పోరాటం కాదు.. ప్రాంత భవిష్యత్తు కోసం ఉద్యమం..మణుగూరు మనుగడకు సంబంధించిన ఈ అంశం కేవలం కార్మిక సంఘాల సమస్య మాత్రమే కాదని, వేలాది కుటుంబాల జీవనాధారానికి సంబంధించిన అంశమని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, వివిధ కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార వర్గాలు, యువజన సంఘాలు, సామాజిక సంస్థలు, రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజాప్రతినిధులు ఒకే వేదికపైకి రావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు.మరో ఇల్లందు.. మరో కొత్తగూడెం కాకూడదంటే..!గతంలో గనుల ఉత్పత్తి తగ్గడం, కొత్త ప్రాజెక్టులు లేకపోవడం వల్ల ఇల్లందు, కొత్తగూడెం ప్రాంతాల్లో ఏర్పడిన పరిస్థితులను మణుగూరు ఎదుర్కోకూడదంటే ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని పలువురు గుర్తుచేస్తున్నారు. బొగ్గు ఉత్పత్తి తగ్గితే దాని ప్రభావం కేవలం సింగరేణి కార్మికులపైనే కాకుండా వ్యాపారులు, రవాణా రంగం, చిన్న చిన్న ఉపాధి రంగాలు, విద్యాసంస్థలు, వైద్య రంగం సహా మొత్తం ప్రాంత ఆర్థిక వ్యవస్థపై పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది.'మన బొగ్గు మనకే' అనే నినాదం బలపడుతోంది..మణుగూరు ఓసీ–2 డిప్‌సైడ్ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలని, ఇతర సంస్థలకు అప్పగించరాదనే డిమాండ్ బలపడుతోంది. 135 సంవత్సరాల అనుభవం కలిగిన సింగరేణి సంస్థ చేతుల్లోనే ఈ బొగ్గు సంపద ఉంటే స్థానికులకు ఉపాధి, ప్రాంతానికి అభివృద్ధి.. రాష్ట్రానికి ఆదాయం లభిస్తుందని కార్మిక వర్గాలు, ప్రజా సంఘాలు అభిప్రాయపడుతున్నాయి.సేవ్ మణుగూరు సాధ్యమవ్వాలంటే..? పీకేఓసీ–2 డిప్‌సైడ్ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించేలా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెరగాలి. మణుగూరు ఓసీపీ ఎక్స్‌టెన్షన్‌కు అవసరమైన పర్యావరణ, అటవీ అనుమతులను వేగవంతం చేయాలి. అన్ని కార్మిక సంఘాలు ఉమ్మడి కార్యాచరణ కమిటీ ఏర్పాటు చేయాలి. రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజాప్రతినిధులు ఢిల్లీ స్థాయిలో ప్రత్యేక చొరవ తీసుకోవాలి. స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించాలి. ప్రభావిత గ్రామాల పునరావాసం, పర్యావరణ పరిరక్షణపై స్పష్టమైన విధానాలు అమలు చేయాలి. ప్రజా సంఘాలు, వ్యాపారవేత్తలు, మేధావులు, ఉద్యోగులు, సాధారణ ప్రజలు ఉద్యమంలో భాగస్వాములు కావాలి.మణుగూరు కోసం ఎవరు ముందుకొస్తారు..?మణుగూరు భవిష్యత్తు గురించి ఆందోళన వ్యక్తమవుతున్న ఈ సమయంలో రాజకీయ భేదాలు, సంఘాల మధ్య విభేదాలు పక్కనబెట్టి అందరూ ఒకే వేదికపైకి వస్తారా..? అధికార పార్టీ నాయకత్వం స్పందిస్తుందా..? ఇతర కార్మిక సంఘాలు ఉద్యమంలో భాగమవుతాయా..? ప్రజా సంఘాలు, వ్యాపార వర్గాలు తమ గళాన్ని వినిపిస్తాయా..? అనే ప్రశ్నలకు సమాధానం రానున్న రోజుల్లో తేలనుంది.ఎందుకంటే...సింగరేణి ఉంటేనే మణుగూరు ఉంటుంది..మణుగూరు ఉంటేనే వేల కుటుంబాల భవిష్యత్తు ఉంటుంది..అందుకే "సేవ్ మణుగూరు" ఇప్పుడు ఒక నినాదం కాదు... కాలానుగుణ అవసరం.

# డ్రగ్స్ రహిత తెలంగాణే లక్ష్యం

**- యువత బంగారు భవిష్యత్తును కాపాడుకుందాం:**

**- డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి - మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం: ఏసీపీ కిషన్**

**చేవెళ్ల, జూన్ 26 (మీడియా టుడే)**



డ్రగ్స్, మాదకద్రవ్యాలకు భారతీయ సమాజం, సంస్కృతిలో ఎలాంటి స్థానం లేదని, పెరుగుతున్న డ్రగ్స్ సంస్కృతిని సమూలంగా నిర్మూలించి డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. చేవెళ్లలోని డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి వైద్య కళాశాల జనరల్ హాస్పిటల్‌లో ఫ్యూచర్ సిటీ పోలీసులు, ఈగల్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఏసీపీ కిషన్ నిర్వహించిన అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం--2026 అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మెడికల్, నర్సింగ్, ఫిజియోథెరపీ విద్యార్థులతో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. డాక్టర్ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ క్షణిక ఆనందం కోసం కొందరు యువత తెలియక డ్రగ్స్, గంజాయి, మద్యానికి బానిసలవుతున్నారని అన్నారు. ఇలాంటి చెడు అలవాట్లు యువత బంగారు భవిష్యత్తును నాశనం చేస్తాయని పేర్కొన్నారు. డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని తెలిపారు.వైద్య విద్యార్థులు డ్రగ్స్‌కు అలవాటు పడిన వారిలో మార్పు తీసుకురావడానికి తమ వంతు కృషి చేయాలని సూచించారు. డ్రగ్స్ నియంత్రణలో భాగంగా ప్రతి విద్యాసంస్థలో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి యువతకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.ఏసీపీ కిషన్ మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం నేర ప్రవృత్తిని పెంచుతుందని, ఇది సమాజానికి అత్యంత ప్రమాదకరమని అన్నారు. గంజాయి, డ్రగ్స్ వినియోగించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తెలియక అలవాట్లకు గురైన వారిని నేరస్తులుగా చూడటంతో పాటు వారి మార్పు కోసం వైద్యులు సహకరించాలని కోరారు. డ్రగ్స్ వినియోగిస్తూ చికిత్స కోసం ఆస్పత్రులకు వచ్చే వారి వివరాలను పోలీసులకు తెలియజేయాలని వైద్యులను కోరారు. ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సీపీ తరుణ్ జోషి, డీసీపీ యోగేష్ గౌతమ్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలనలో వైద్య విద్యార్థులు, డాక్టర్ల పాత్ర ఎంతో కీలకమన్నారు. చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ దుష్పరిణామాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరరావు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఎస్సై తేజశ్రీ, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ జోయారాణి, సీఈఓ అజ్మల్ హస్సన్, సీనియర్ నాయకులు మాణిక్‌రెడ్డి, రఘువీరారెడ్డి, వినోద్‌రెడ్డి, మల్లారెడ్డి, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

# దయకు నిలువెత్తు నిదర్శనం

**నిరుపేద సిద్ధయ్యకు కొత్త ఇంటితో కొత్త జీవితం!**

**సామాజిక కార్యకర్త గార్లపాటి మహేశ్వర్ రెడ్డి**

**నడిగూడెం జూన్ 26(మీడియా టుడే)-:**

**రూ.1.50 లక్షల వ్యయంతో నివాస గృహం నిర్మాణం**



**నడిగూడెం, జూన్ 26,**
ఆర్థిక ఇబ్బందులతో సొంత ఇల్లు లేక ఎన్నో ఏళ్లుగా అవస్థలు పడుతున్న నిరుపేద సిద్ధయ్య జీవితంలో ఆశాకిరణం వెలిగింది. సూర్యాపేట జిల్లా నడిగూడెం మండల పరిధిలోని కరివిరాల గ్రామానికి చెందిన సిద్ధయ్యకు , అదే గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త గార్లపాటి మహేశ్వర్ రెడ్డి రూ. 1,50,000ల వ్యయంతో తన సొంత డబ్బుతో నివాస గృహాన్ని నిర్మించి అందించేందుకు సిద్ధం చేశారు.సమాజ సేవే ధ్యేయంగా ముందుకు సాగుతున్న మహేశ్వర్ రెడ్డి, గ్రామంలోని పేదలు, నిరుపేదలకు ఎన్నో సందర్భాల్లో ఆర్థిక సహాయం చేయడమే కాకుండా, వారి కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందిస్తూ అండగా నిలుస్తున్నారు.ఇప్పుడు సొంత ఇంటి కల నెరవేరని సిద్ధయ్యకు నివాస గృహాన్ని నిర్మించి అందించడం గ్రామస్థుల ప్రశంసలను అందుకుంటోంది."సమాజంలో సేవాభావం ఇంకా సజీవంగానే ఉందని నిరూపించే ఈ ఉదంతం, అవసరంలో ఉన్నవారికి చేయూతనివ్వాలనే మానవత్వానికి అద్దం పడుతోంది" అని గ్రామస్థులు కొనియాడుతున్నారు.మహేశ్వర్ రెడ్డి చేపట్టిన ఈ సేవా కార్యక్రమం పలువురికి ఆదర్శంగా నిలుస్తోందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# రాష్ట్రస్థాయి పద్మశాలి ఉద్యోగుల సదస్సులో భద్రాద్రి జిల్లా ప్రతినిధులు

**- సంఘ బలోపేతానికి రాష్ట్ర సదస్సు దోహదం**

**:అనంతుల లక్ష్మీనారాయణ.**







**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 26(మీడియా టుడే):**
తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం (టీపీయూఎస్) రాష్ట్ర సంస్థాగత అధ్యక్షుడు ఈగ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి పద్మశాలి ఉద్యోగుల సదస్సులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంఘ ఐక్యతను మరింత బలోపేతం చేస్తూ పద్మశాలి ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సంక్షేమ కార్యక్రమాల అమలు, సేవా కార్యక్రమాల విస్తరణకు సమిష్టిగా కృషి చేయాలని రాష్ట్ర నాయకత్వం పిలుపునిచ్చింది.జిల్లా అధ్యక్షుడు అనంతుల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి సదస్సులు సంఘ బలోపేతానికి, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి దోహదపడతాయని అన్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన ప్రతినిధులతో కలిసి ఉద్యోగుల సంక్షేమం, భవిష్యత్ కార్యాచరణ, సంఘ విస్తరణ తదితర అంశాలపై చర్చించి తమ అభిప్రాయాలను వెల్లడించినట్లు తెలిపారు.సదస్సును విజయవంతంగా నిర్వహించిన రాష్ట్ర కమిటీకి జిల్లా ప్రతినిధులు అభినందనలు తెలిపారు.సదస్సులో జిల్లా అధ్యక్షుడు అనంతుల లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి దూలం నట్రాజ్, సంస్థాగత కార్యదర్శి పసునూతి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షురాలు కొండి పద్మజ, సంయుక్త కార్యదర్శి వన్నాల విద్యాసాగర్, నిర్వాహక కార్యదర్శి బాతాల వెంకటేశ్వర్లు, క్రియాశీలక సభ్యురాలు కొండి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం చేయండి పర్యావరణాన్ని కాపాడండి

**నడిగూడెం, జూన్ 26(మీడియా టుడే)-:**




మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి రైతు తమకున్న వ్యవసాయ భూమిలో తమ కుటుంబ ఆరోగ్య అవసరాల కోసం ఒక అర ఎకరంలో ప్రకృతి వ్యవసాయం చేయాలని సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మొలుగూరి గోపయ్య (గోపి ) తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని బృందావనపురం, వేణుగోపాలపురం గ్రామాలలో సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం పై రైతు చైతన్య యాత్ర కార్యక్రమంలో మాట్లాడారు. గత 65 ఏళ్లుగా చేస్తున్న రసాయన వ్యవసాయం తో భూసారం దెబ్బతిన్నదన్నారు. కాబట్టి భూసారం పెరగాలంటే ఇప్పటి నుండే ప్రతి రైతు నేలకు పశువుల పెంట, చెరువు మట్టి తోలుకోవాలన్నారు. జీవామృతం, ఘన జీవామృతం నేలకు వాడాలన్నారు. జీలుగ, పిల్లి పెసర, జనుము లాంటి పచ్చి రొట్ట పంటలను సాగుచేసుకోవాలన్నారు. దీంతో నేల సారం పెరుగుతుందన్నారు. నేల ఆరోగ్యమే పంట అని పంట ఆరోగ్యమే మన ఆరోగ్యమన్నారు. కాబట్టి ప్రతి రైతు సహజ సిద్ద వ్యవసాయం పై మొగ్గ చూపాలన్నారు. చీడ పీడల నివారణకు ఇప్పటి నుండే వేప కాయలను సేకరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఆ గ్రామాల సర్పంచ్ లు కంభంపాటి సరిత, వేల్పుల సోమయ్య, మాజీ సర్పంచ్లు ఆనంతుల ఆంజనేయులు, బెల్లంకొండ హనుమయ్య , రైతులు పాల్గొన్నారు.

# కేజీబీవీలోగెస్ట్ లెక్చరర్ ల నియామకానికి దరఖాస్తులు

**మర్కుక్ జూన్ 26 /మీడియా టుడే**
మర్కుక్ మండలం లోని కేజీబీవీ లో ఇంటర్మీడియట్ అకాడమిక్, విద్యార్థులకు బోధిశీచేందుకు గెస్ట్ లెక్చరర్స్( అతిధి అధ్యాపకుల) నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తు లను ఆహ్వానిస్తున్నట్లు ఏంఈవో ఉదయభాస్కర్ రెడ్డి తెలిపారు.పీజీసీఆర్ టీ( ఇంగ్లీష్ ) అభ్యర్థులు ఏం ఏ ఇంగ్లీష్( బీ ఈ డీ ), పీజీసిఆర్టీ కామర్స్, అభ్యర్థులు ఏం కామ్, బీఈడి చదివి ఉండాలని తెలిపారు.ఈ నెల 29 లోపు దరఖాస్తులు కేజీబీవీ లో అందజేయాలనీ ఆయన సూచించారు.

# పీవీ కాలనీ యూనియన్ బ్యాంక్ ఏటీఎంలో నగదు కొరత

**- కార్మికుల ఇబ్బందులపై వెంటనే స్పందించాలి: నాగెల్లి వెంకటేశ్వర్లు**




**మణుగూరు,జూన్ 26( మీడియా టుడే):**
సింగరేణి పీవీ కాలనీ ఆసుపత్రి ప్రాంగణంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటీఎంలో తరచూ నగదు కొరత, సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం (టిబీజీకేఎస్) ఏరియా వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు తెలిపారు.వేతనాలు జమయ్యే రోజుల్లో, అత్యవసర అవసరాల సమయంలో ఏటీఎంకు వచ్చే కార్మికులకు "నగదు లేదు", "సర్వీస్ అందుబాటులో లేదు" అనే సందేశాలు కనిపిస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. దీంతో ఇతర ప్రాంతాలకు వెళ్లి నగదు తీసుకోవాల్సి వస్తోందని, మహిళలు, వృద్ధులు, ఆసుపత్రికి వచ్చే రోగుల కుటుంబ సభ్యులు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.సింగరేణి కార్మికులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు ఈ ఏటీఎం కీలకమైనదని, ఇక్కడ నగదు కొరత ఉండడం ఆందోళనకరమన్నారు.సంబంధిత బ్యాంకు అధికారులు వెంటనే స్పందించి ఏటీఎంలో ఎల్లప్పుడూ తగినంత నగదు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, సాంకేతిక లోపాలను వెంటనే పరిష్కరించి నిరంతరాయంగా బ్యాంకింగ్ సేవలు అందించాలని నాగెల్లి వెంకటేశ్వర్లు కోరారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలు చేయాలి

**మహిళా కాంగ్రెస్ - మహిళా సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం**

**పటాన్‌చెరులో కాట సుధా ఆధ్వర్యంలో మహిళా కాంగ్రెస్ సమావేశం**



**రామచంద్రాపురం ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 26 :**
మహిళల రాజకీయ, సామాజిక, ఆర్థిక సాధికారతకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని మహిళా కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. మహిళా కాంగ్రెస్ సంస్థాగత బలోపేతం, పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో మరింత విస్తృతం చేసే లక్ష్యంతో పటాన్‌చెరు నియోజకవర్గంలోని రామచంద్రాపురం బాలాజీ గార్డెన్స్‌లో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మహిళా కాంగ్రెస్ ముఖ్య సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి జాతీయ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీమతి కమలాక్షి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ, పటాన్‌చెరు ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు, టీజీఐఐసీ చైర్మన్ శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అంజలితో పాటు పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. సమావేశంలో మహిళా కాంగ్రెస్ సంస్థను గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు మరింత బలోపేతం చేయడం, మహిళల భాగస్వామ్యాన్ని పార్టీ కార్యక్రమాల్లో పెంపొందించడం, రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం వంటి అంశాలపై నాయకులు దిశానిర్దేశం చేశారు. గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు మహిళా కాంగ్రెస్‌ను మరింత పటిష్ఠం చేసి, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లేందుకు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా మహిళలకు శాసనసభలు, పార్లమెంట్‌లో 33 శాతం రిజర్వేషన్ కల్పించే మహిళా రిజర్వేషన్ బిల్లు అమలును కేంద్ర ప్రభుత్వం తక్షణమే చేపట్టాలని నాయకులు డిమాండ్ చేశారు. మహిళల రాజకీయ సాధికారతకు ఈ బిల్లు కీలకమని, ఇప్పటికే చట్టరూపం దాల్చిన ఈ బిల్లును ఆలస్యం చేయకుండా అమలు చేసి మహిళలకు సముచిత రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు.

# సమిష్టి కృషితోనే మాదకద్రవ్యాల నిర్మూలన సాధ్యం

**"అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం"సందర్భంగా యాంటీ డ్రగ్స్ 3కే రన్ నిర్వహణ**

**3కే రన్‌కు జెండా ఊపి ప్రారంభించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఎమ్మెల్యే డా. ఎం. సంజయ్ కుమార్**





**జగిత్యాల మీడియా టుడే- జూన్ 26**
అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ మరియు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో గురువారం యాంటీ డ్రగ్స్ 3కే రన్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్, ఐపీఎస్, జగిత్యాల ఎమ్మెల్యే డా. ఎం. సంజయ్ కుమార్, జిల్లా అధికారులు, వైద్యులు, విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.వివేకానంద స్టేడియం (ఓల్డ్ బస్ స్టాండ్) నుంచి ప్రారంభమైన 3కే రన్‌ను జిల్లా ఎస్పీ, ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. టవర్ సర్కిల్, న్యూ బస్ స్టాండ్ మీదుగా ఐఎంఏ హాల్ వరకు కొనసాగిన ఈ రన్‌లో వందలాది మంది యువత ఉత్సాహంగా పాల్గొని మాదకద్రవ్యాల నిర్మూలనపై తమ వంతుపాత్ర నిర్వహిస్తామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్, ఐపీఎస్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాలు వ్యక్తి జీవితాన్నే కాకుండా కుటుంబం, సమాజం, దేశ భవిష్యత్తును కూడా దెబ్బతీసే అత్యంత ప్రమాదకరమైన వ్యసనమని అన్నారు. ముఖ్యంగా యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి విద్య, క్రీడలు, ఉపాధి, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలో డ్రగ్స్ విక్రయం, రవాణా, వినియోగంపై పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటోందని, ప్రజలు కూడా అనుమానాస్పద సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు అందించి పోలీసులకు సహకరించాలని కోరారు.జగిత్యాల ఎమ్మెల్యే డా. ఎం. సంజయ్ కుమార్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి తమ లక్ష్యాల సాధనపై దృష్టి పెట్టాలని, తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ వారికి సరైన మార్గనిర్దేశం చేయాలని సూచించారు. డ్రగ్స్ నిర్మూలనలో ప్రజలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ శాఖలు సమిష్టిగా పనిచేసినప్పుడే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ "డ్రగ్స్‌కు నో చెప్పుదాం -- ఆరోగ్యవంతమైన, సురక్షితమైన సమాజాన్ని నిర్మిద్దాం" అనే నినాదంతో ప్రతిజ్ఞ చేశారు.అనంతరం 3 కే రన్‌లో విజేతలుగా నిలిచిన యువతకు జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్, ఐపీఎస్ ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజా గౌడ్, , డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, టౌన్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, ఐఎంఏ జగిత్యాల అధ్యక్షులు డా. గుడూరి హేమంత్, కార్యదర్శి డా. ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి డా. కోటగిరి సుధీర్ కుమార్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, వైద్యులు, విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గంజాయి రహిత ఆదిలాబాద్ జిల్లా నిర్మాణానికి పోలీస్ శాఖ ప్రత్యేక కార్యాచరణ

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూన్26**
గంజాయి రహిత ఆదిలాబాద్ జిల్లా నిర్మాణమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ జిల్లా పనిచెస్తుంధని జిల్లాఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ అన్నారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "యాంటీ డ్రగ్ వీక్" మాదకద్రవ్యాల నిర్మూలనకు పలు వినూత్న కార్యక్రమాలు చేపడుతోంది అన్నారు.. డ్రగ్స్ వినియోగం, అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలతో పాటు వ్యసనానికి బానిసైన వారిని గుర్తించి వారికి చికిత్స అందించి సాధారణ జీవితంలోకి తీసుకురావడంపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారిస్తోంది అన్నారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న 20 పోలీస్ స్టేషన్ల పరిధిలో, గతంలో గంజాయి కేసుల్లో పట్టుబడిన వ్యక్తులను గుర్తించి ఆకస్మిక తనిఖీలు చెపట్టినాట్లు వెల్లడించారు. దాదాపు 40 మందికి గంజాయి టెస్టింగ్ కిట్లతో పరీక్షలు నిర్వహించగా, అందులో 10 మందికి గంజాయి సేవించినట్లు పాజిటివ్ వచ్చినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. గంజాయి సేవించినట్లు గుర్తించిన వారిని తదుపరి వైద్య పరీక్షల అనంతరం డి-అడిక్షన్ సెంటర్లకు తరలించి, నిపుణుల పర్యవేక్షణలో కౌన్సెలింగ్, వైద్య చికిత్స అందించనున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 39 మంది వ్యసనాపరులను డి అడిక్షన్ సెంటర్కు తరలించి చికిత్సను అందించడం జరిగిందని తెలిపారు. వ్యసనానికి బానిసైన వ్యక్తులను శిక్షించడం మాత్రమే కాకుండా, వారికి సరైన చికిత్స అందించి కుటుంబ సభ్యులతో కలిసి సాధారణ జీవితం గడిపేలా చేయడం పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్,తెలిపారు. గంజాయి సేవించే వ్యక్తులు స్వచ్ఛందంగా వ్యసన విముక్తి కేంద్రాలను ఆశ్రయించాలని, కుటుంబ సభ్యులు కూడా అలాంటి వారిని గుర్తించి చికిత్సకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా గంజాయి సాగు, అక్రమ రవాణా, విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా జిల్లా పోలీస్ అధికారులకు అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచడంతో పాటు, పండించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. "గంజాయి రహిత ఆదిలాబాద్ జిల్లా" లక్ష్య సాధన కోసం ఇలాంటి ప్రత్యేక తనిఖీలు, అవగాహన కార్యక్రమాలు, కౌన్సెలింగ్, డి-అడిక్షన్ కార్యక్రమాలు జిల్లాలో నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి

**- తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి డా. కావటి సతీష్ యాదవ్**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూన్ 26( మీడియా టుడే)**
హైదరాబాద్‌లో ఈ నెల 28న ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న తెలంగాణ ఉద్యమ కారుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి డాక్టర్ కావటి సతీష్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లాలో సమ్మేళనానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డాక్టర్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం నిర్వహిస్తున్న ఈ ఆత్మీయ సమ్మేళనానికి పెద్దపల్లి జిల్లాతో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి ఉద్యమకారులు భారీ సంఖ్యలో హాజరుకావాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉద్యమకారుల సంక్షేమానికి తగిన ప్రాధాన్యం లభించలేదని ఆయన పేర్కొన్నారు. అయితే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను గుర్తించి, వారి సంక్షేమం కోసం కేకే కమిటీ ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కమిటీ ఛైర్మన్ డాక్టర్ శ్రీధర్ బాబుకు తెలంగాణ ఉద్యమకారుల సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఉద్యమకారులకు ప్రభుత్వం ప్రకటించిన హామీలను త్వరితగతిన అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యంగా ప్రతి అర్హత కలిగిన ఉద్యమకారుడికి 250 గజాల స్థలం, గౌరవప్రదమైన పెన్షన్, ప్రభుత్వ ఉద్యోగాల్లో 10 శాతం రిజర్వేషన్, అలాగే ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమం స్ఫూర్తితో ఏర్పడిన జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో అమలవుతున్న సంక్షేమ విధానాలను ఆదర్శంగా తీసుకుని తెలంగాణలో కూడా సమగ్ర సంక్షేమ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 28న జరిగే ఆత్మీయ సమ్మేళనానికి పెద్దపల్లి జిల్లాలోని తెలంగాణ ఉద్యమకారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యమ అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు ఎలిగేడు సర్పంచ్ కప్పల ప్రవీణ్, వ్యాకలదేవ్‌పల్లి సర్పంచ్ మధ్యల సంపత్, జావేద్ ఖాన్, ఖమ్మం సురేష్, బోయిని సుమన్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబి దాడులతో కలవర పడుతున్న ఎక్సైజ్ అధికారులు

**-ఎక్సైజ్ శాఖలో మామూళ్ల కిక్కు -ప్రతినెల వసూళ్ల డైరీ తెరవాల్సిందే**





**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 26 :**
నిజామాబాద్ జిల్లా ఎక్సైజ్ శాఖకు చెందిన ఓ ఉన్నతాధికారికి సంబంధించి నదిగా ప్రచారంలో ఉన్న ఓ రహస్య డైరీ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారి కలకలం సృష్టిస్తోంది. జిల్లాలోని వైన్స్ షాపులు, కల్లు డిపోలు, బెల్ట్ షాపుల నుంచి ప్రతి నెల అందుతున్న అక్రమ వసూళ్ల లెక్కలు సదరు డైరీలో స్పష్టంగా ఉండటంతో ఇటు సంబంధిత శాఖలో అటు పొలిటికల్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. డైరీలో రూ.2 లక్షల వరకు నెలవారీ వసూళ్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న డైరీ ప్రకారం నిజామాబాద్ జిల్లాలోని కల్లు డిపోలు, వైన్స్ షాపులు, బెల్ట్ షాపులు, యజమానుల నుంచి సదరు అధికారులు ప్రతి నెలా నిబంధనలకు విరుద్ధంగా భారీగా డబ్బు వసూలు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఒక్కొక్కరి నుంచి నెలకు దాదాపు రూ.2 లక్షల వరకు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆ చిట్టాలో లెక్కలు రాసి ఉన్నట్లుగా అదే శాఖలో ప్రచారం జరుగుతోంది. ఎవరు ఎంత ఇచ్చారు. ఏయే ప్రాంతాల నుంచి ఎంత డబ్బు వసూలు అయిందనే పూర్తి డేటా అదే డైరీలో ఉన్నట్లుగా తెలుస్తోంది. మల్లారెడ్డికి ఏసీబీ అరెస్ట్ చేసిన తర్వాత బయటకు కాగా, ఇటీవలే నిజామాబాద్ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి నివాసాలు, కార్యాలయాలపై అవినీతి నిరోధక శాఖ ఏ.సి.బి అధికారులు ఏకకాలంలో దాడులు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఆదాయానికి మించిన ఆస్తులు మల్లారెడ్డి వద్ద ఉండడంతో ఏసీబీ అధికారులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్టు అధికారులు తెలిపారు.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**జూన్ 28న పోలియో బూత్ డే 0-5 ఏళ్ల**

**చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలి**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,జూన్-26:(మీడియా టుడే)**



పెద్దపల్లి జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించి,కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 28న 'బూత్ డే' నిర్వహిస్తున్నట్లు, ఆ తర్వాత 29, 30 తేదీలలో ఇంటింటి సర్వే చేపడుతున్నట్లు జిల్లా వ్యాప్తంగా 62,902 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని, పోలియో చుక్కల పంపిణీ కోసం జిల్లాలో 381 బూత్‌లు, 25 మొబైల్ టీమ్స్, 24 ట్రాన్సిట్ పాయింట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలోని ప్రతి కుటుంబాన్ని సందర్శించి చిన్న పిల్లల వివరాలను సేకరించాలని, ?ముఖ్యంగా వలస కూలీలు, ఇటుక బట్టీలు, నిర్మాణ రంగంలో పనిచేసే వారి పిల్లలు ఈ కార్యక్రమానికి దూరంగా ఉండే అవకాశం ఉన్నందున, వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. రైల్వే స్టేషన్లు, బస్ స్టాండ్ల వంటి రద్దీ ప్రదేశాలలో ట్రాన్సిట్ పాయింట్ల ద్వారా ప్రయాణికులకు కూడా సేవలందించాలని, ?ఈ ప్రక్రియలో వైద్య ఆరోగ్య శాఖతో పాటు విద్యా, మహిళా శిశు సంక్షేమ శాఖల అధికారుల సమన్వయం తప్పనిసరి అని, ఏ ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేయించుకోకుండా మిగిలిపోకూడదని,అధికారులు తమ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# గ్రామదేవతల ఆశీస్సులు ప్రజలపై ఉండాలి

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 26**




విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి.చిన్నశంకరంపేట మండలంలోని రామాయపల్లి గ్రామంలో గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం శుక్రవారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..గ్రామదేవతల కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని, రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులకు మంచి పంటలు పండాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రేణుక తిరుపతి, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్, చెన్నైపల్లి సర్పంచ్ భూమయ్య, మాజీ సర్పంచ్ సాయం పోచయ్య, మండల నాయకులు గోండా స్వామి, పడాల శ్రీనివాస్, కుంట నరేష్, వెంకటరామిరెడ్డి, కిష్టారెడ్డి, మల్లేశం, వెంకటేశం, అత్తెల్లి నాగరాజు, బైండ్ల రాజకుమార్, సంతోష్, రంజిత్‌తో పాటు గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

# ప్రజల అభివృద్ధి పార్టీ లక్ష్యం

**-విద్య, ఆరోగ్యం, గృహాల అభివృద్ధిపై ప్రభుత్వ దృష్టి.**

**- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి.**

**మహబూబ్‌నగర్, జూన్26 మీడియా టుడే ప్రతినిధి:-**



ప్రజల సంక్షేమం, విద్యార్థుల భవిష్యత్తు మరియు గ్రామీణ అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మహబూబ్ నగర్ నియోజకవర్గం లోని మాచన్ పల్లి గ్రామాల్లో బీరప్ప స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే ఎస్డీఎఫ్ నిధులు మరియు ముడా నిధులతో నిర్మించిన బీరప్ప స్వామి దేవాలయ మండపాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడిన ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం, పిల్లల విద్య మరియు గృహాల నిర్మాణం ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని స్పష్టం చేశారు. ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలంటే సమయానికి వైద్యం అందించాల్సిన అవసరం ఉందని, ప్రజలు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అదే సమయంలో పిల్లలు చదువులో మెరుగైన స్థాయికి చేరుకోవాలని, భవిష్యత్తులో ఉన్నత స్థానాలు సాధించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యా రంగంలో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం, గురుకులాల్లో నాణ్యమైన విద్య అందించడం, విద్యార్థులకు పోషకాహారం అందించడం వంటి చర్యలు అమలు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ప్రస్తుతం పాఠశాలల్లో ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించడం వల్ల విద్యార్థుల హాజరు పెరిగిందని ఆయన చెప్పారు. సాంప్రదాయ వృత్తులపై ఆధారపడిన కుటుంబాలు కూడా తమ పిల్లలను ఉన్నత విద్య వైపు దారి చూపించాలని ఆయన సూచించారు. "పిల్లలు కేవలం పాత వృత్తులకే పరిమితం కాకుండా, ఉన్నత చదువులు పూర్తి చేసి మంచి ఉద్యోగాలు, వ్యాపారాల్లో ఎదగాలి" అని పేర్కొన్నారు. అవసరమైతే పెద్ద స్థాయిలో ఆధునిక పద్ధతులతో వ్యాపారాలు చేయాలని సూచించారు. గ్రామీణ అభివృద్ధిలో భాగంగా ప్రతి కుటుంబానికి స్థిరమైన ఆదాయం, ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పెన్షన్లు అందించడమే కాకుండా, ప్రజలు స్వయం ఉపాధి ద్వారా స్థిరంగా ఎదగాలని ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. ఇక గృహ నిర్మాణంపై మాట్లాడుతూ, గ్రామాల్లో గుడిసెలు, పెంకుటిల్లు లేకుండా ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇప్పటికే గ్రామంలో 25 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, తాజాగా మరో 50 మంది దరఖాస్తులు స్వీకరించినట్లు వెల్లడించారు. అర్హులైన అందరికీ త్వరలో గృహ నిర్మాణానికి సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయంతో ప్రజలు తమ ఇష్టానికి అనుగుణంగా ఇళ్లు నిర్మించుకునేలా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ విధానం ద్వారా గ్రామాల్లో నిర్మాణ రంగం కూడా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. "ప్రజల జీవితాల్లో శాశ్వత మార్పు తీసుకురావడమే మా లక్ష్యం" అని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గొర్రెల కాపరులు సహకార సంఘం అధ్యక్షులు శాంతన్న యాదవ్, మాచన్ పల్లి గ్రామ సర్పంచ్ మన్యంకొండ, పొతన్ పల్లి గ్రామ సర్పంచ్ మాధవ రెడ్డి, రామచంద్రాపురం గ్రామ సర్పంచ్ బాబురావు , మాచన్ పల్లి ఉపసర్పంచ్ కృష్ణయ్య , నాయకులు సాయిలు యాదవ్, భాస్కర్ రెడ్డి, గోవింద్ యాదవ్, నర్సింహులు యాదవ్, సాయిలు, శ్రీశైలం, సత్యం మల్లేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



# నిర్లక్ష్యమా... నిద్రలే! శిథిలమైన మినరల్ వాటర్ ప్లాంట్‌కు జవాబు దారెవరు

**లక్షల ప్రజాధనం బూడిదలో పట్టించుకోని సింగరేణి యాజమాన్యం**

**పంజాబ్‌గడ్డ మినరల్ వాటర్ -ప్లాంట్ శిథిలావస్థలో -- ప్రజల ఆగ్రహం**




**భద్రాద్రి కొత్తగూడెం : రామవరం జూన్ 26 వినోద్ మీడియా టుడే**

రామవరం ఓసీ ప్రభావిత ప్రాంతంలోని పంజాబ్‌గడ్డలో సింగరేణి యాజమాన్యం ట్రేడ్ యూనియన్ల వినతుల మేరకు ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ప్రస్తుతం శిథిలావస్థకు చేరింది. పగిలిపోయిన రేకులు, తాళం లేని తలుపులు, రక్షణ లేకుండా వదిలేయడంతో ప్లాంట్ నిర్లక్ష్యానికి ప్రత్యక్ష నిదర్శనంగా నిలుస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.లి అభివృద్ధికి నోచుకోని రామవరం :దశాబ్దాలుగా రామవరం ప్రాంతం అభివృద్ధికి నోచుకోకపోగా, ప్రజల అవసరాల కోసం ఏర్పాటు చేసిన ఈ ప్లాంట్ కూడా అధికారుల నిర్లక్ష్యంతో మూతపడిందని విమర్శిస్తున్నారు. ప్రజల ఒత్తిడితో ఏర్పాటు చేసిన పథకాన్ని నిర్వహించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపిస్తున్నారు. కోతుల బెడదతో ఇల్లులు అతలాకుతలం : ఇటీవల కోతుల బెడదతో కార్మికుల ఇళ్లపై రేకులు పగిలినా వెంటనే చర్యలు తీసుకునే సింగరేణి అధికారులు, లక్షల రూపాయల విలువైన మినరల్ వాటర్ ప్లాంట్ శిథిలమవుతున్నా పట్టించుకోకపోవడం విడ్డూరమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ ఆస్తి సింగరేణి కార్మికుల శ్రమతో సమకూరిన ప్రజాధనమనే విషయం అధికారులకు గుర్తులేదా అని నిలదీస్తున్నారు.మరోవైపు రామవరంలో సింగరేణి తాగునీటి సరఫరా సక్రమంగా లేకపోవడం, కిన్నెరసాని నీరు ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితుల్లో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రజలకు ఎంతో ఉపయోగపడేదని, దానిని వెంటనే మరమ్మతులు చేసి తిరిగి ప్రారంభించాలని స్థానికులు కోరుతున్నారు. యువకులు తప్పుదారి : అదే సమయంలో ప్రాంతంలో ఉపాధి లేక కొందరు యువకులు మాదకద్రవ్యాలకు బానిసలవుతున్నారని, రక్షణ లేకుండా ప్రభుత్వ ఆస్తులను వదిలేయడం వల్ల దొంగతనాలకూ అవకాశం ఉంటుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రజలకు ఉపయోగపడేలా పంజాబ్‌గడ్డ మినరల్ వాటర్ ప్లాంట్‌ను వెంటనే పునరుద్ధరించి అందుబాటులోకి తీసుకురావాలని సింగరేణి అధికారులు ప్రజాప్రతినిధులు తక్షణ చర్యలు తీసుకోవాలని రామవరం పరిరక్షణ కమిటీ డిమాండ్ చేసింది.

# టియుడబ్ల్యూజే (ఐజేయు) పినపాక నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నిక

**- ?అధ్యక్ష, కార్యదర్శులుగా పిండిగ వెంకట్, బర్ల జోషి.**



**మణుగూరు,జూన్ 26( మీడియా టుడే):**

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్( టియుడబ్ల్యూజే- ఐజేయు) పినపాక నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. శుక్రవారం మణుగూరులోని అంబేద్కర్ సెంటర్ లో గల డివిఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఈ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. జాతీయ కౌన్సిల్ సభ్యులు బివి రమణ రెడ్డి, జిల్లా అధ్యక్షులు జాగు వెంకటరత్నం, కార్యదర్శి జానుమాల రమేష్ ల సమక్షంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విభాగాలకు నూతన కమిటీలను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల వివరాలను జిల్లా కార్యవర్గ సభ్యులు పూజారి చందు అధికారికంగా వెల్లడించారు.పినపాక నియోజకవర్గం ?ప్రింట్ మీడియా నూతన కమిటీ?అధ్యక్షులుగా పిండిగ వెంకట్ (వార్త), ?కార్యదర్శిగా బర్ల జోషి (ప్రజాపక్షం), ?ఉపాధ్యక్షులుగా మహేష్ రెడ్డి (సాక్షి), యదారి శివరామకృష్ణ (తెలంగాణ వాణి), తిప్పని శ్రీనివాస్ (ఆంధ్రజ్యోతి,)?గౌరవ సలహాదారులుగా వంగూరి నాగేశ్వరరావు (ప్రజాపక్షం), ?కోశాధికారిగా సనప భరత్ (ఆంధ్రప్రభ),?సహాయ కార్యదర్శిగా కనుకు రమేష్ (భారతశక్తి),,?కమిటీ సభ్యులుగా శ్రీరామ్ బృహస్పతి(నవతెలంగాణ), కొల్లు నాగేశ్వరరావు (మెట్రో ఈవినింగ్), పి. నర్సింహారెడ్డి (మన భద్రాద్రి), అంజం యాకన్న (విశాలాంధ్ర), నక్క సురేష్ (ఎన్ -24), వుల్లోజు బాబూరావు (దిశ), జిల్లపల్లి ఓం ప్రకాష్. అలాగే పినపాక నియోజకవర్గం ?ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ ?అధ్యక్షులుగా పంపన రమేష్ (10 టివి),?కార్యదర్శిగా జిన్నే ఉపేందర్ (రాజ్ న్యూస్),?కోశాధికారిగా రవి కిరణ్ (ఐ న్యూస్),?సహాయ కార్యదర్శిగా మద్రి సాంబిరెడ్డి (ప్రైమ్ 9 న్యూస్),?ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా గుర్రం రవి (హెచ్‌ఎమ్ టివి), దాసరి వెంకట్ (బిగ్ టివి). ఈ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు నియోజకవర్గ పరిధిలోని జర్నలిస్టులు, పలువురు ప్రముఖులు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం నూతన కమిటీ నిరంతరం కృషి చేస్తుందని ఎన్నికైన ప్రతినిధులు తెలిపారు .

# ఈనెల 28,29 న జరిగే రైతు మేళాను రైతులు వినియోగించుకోవాలి

**-జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ - 150 స్టాళ్లతో అధునిక వ్యవసాయ పద్దతులపై అవగాహన ప్రదర్శనలు**

**-జూన్ 30న నిర్వహించే రైతు ఆశీర్వాద సభ కు పకడ్బందీగా ఏర్పాట్లు**

**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన కు కట్టుదిట్టమైన భద్రత.**

**చింతకాని మండలం జగన్నాథపురం వద్ద స్టాల్స్, స్టేజి, భోజనం వసతులు, పార్కింగ్ ఏర్పాట్ల పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలం జగన్నాథపురం వద్ద ఈ నెల 28, 29, 30 తేదీల్లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి రైతు మేళా, ముఖ్యమంత్రి రైతు ఆశీర్వాద సభ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కార్యక్రమ ప్రాంగణంలోని స్టాళ్లు, ప్రధాన వేదిక, భోజనశాలలు, పార్కింగ్ స్థలాలు, ప్రజల రాకపోకల మార్గాలు, పారిశుధ్య ఏర్పాట్లు, తాగునీటి వసతులు తదితర అంశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ, జూన్ 28, 29, 30 తేదీల్లో నిర్వహించే రైతు మేళాలో 150కు పైగా స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక, మత్స్య, పాల ఉత్పత్తి, సేంద్రీయ వ్యవసాయం, వ్యవసాయ యాంత్రీకరణ, ఆధునిక సాగు పద్ధతులు, విలువ ఆధారిత ఉత్పత్తులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వంటి విభిన్న రంగాలకు సంబంధించిన ప్రదర్శనలు రైతులకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల రైతులు సద్వినియోగం చేసుకొని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలుసుకోవాలని పిలుపునిచ్చారు.రైతులకు ప్రత్యక్ష అనుభవం కలిగేలా ఆధునిక వ్యవసాయ యంత్రాల ప్రదర్శనలు, అధిక దిగుబడులు అందించే సాగు పద్ధతులపై ప్రత్యేక డెమోలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులతో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించి రైతుల సందేహాలకు ప్రత్యక్షంగా సమాధానాలు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రైతు మేళాకు వచ్చే ప్రతి రైతుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, మరుగుదొడ్లు, వైద్య శిబిరాలు, భోజన వసతులు, సమాచార కేంద్రాలు, తగిన సంఖ్యలో కౌంటర్లు, విశాలమైన పార్కింగ్ సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. మహిళా రైతులు, వృద్ధులకు సౌకర్యాలను ప్రత్యేకంగా దృష్టిలో ఉంచుకుని ఏర్పాట్లు చేయాలని సూచించారు.జూన్ 30న నిర్వహించే ముఖ్యమంత్రి రైతు ఆశీర్వాద సభకు భారీ సంఖ్యలో రైతులు, ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి ఏర్పాట్లను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట రెవెన్యూ, పోలీసు, వ్యవసాయ, పశుసంవర్ధక, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, విద్యుత్, వైద్య ఆరోగ్య, మిషన్ భగీరథ, ఇంజినీరింగ్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్ పై కొత్తపల్లిలో బిఎల్ఏలకు అవగాహన సదస్సు

**బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు - వడ్లసంతోష్ చారి**

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్26**



: పాపన్నపేట మండల పరిధిలోని కొత్తపల్లిలో శుక్రవారం నాడు సర్ పై మండల బిఎల్ ఏ లకు అవగాహన సదస్సు నిర్వహించినట్లు బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు వడ్ల సంతోష్ చారి తెలిపారు.ఈ కార్యక్రమానికి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఎస్ఐఆర్ మీద కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలూ అవగాహన రాహిత్యంతో ప్రజలకు తప్పుడు సమాచారం ఇచ్చి అయోమయానికి గురి చేస్తున్నాయని ఆరోపించారు. ఒక ఓటరుకు ఒకే ఓటు ఉండాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం కేంద్ర ఎన్నికల కమిషన్ ఎస్ఐఆర్(సర్) తీసుకువచ్చిందని,అన్ని రాష్ట్రాలలో ఇది సత్ఫలితాలను ఇస్తుందని నాయకులకు వెల్లడించారు. ఈవిషయంలో ప్రజలు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదనీ,ఒక ఓటరుకు వేరు వేరు చోట్లలో ఒకటి కన్నా ఎక్కువ ఓట్లు ఉన్నట్లయితే ఆ ఓటరు అనుమతితో వారు ఎక్కడ కోరుకుంటారో అక్కడ ఓటు హక్కును కల్పిస్తారని, అదేవిధంగా మిగిలిన చోట్లలో ఆ ఓటు తొలగించడం జరుగుతుందనీ సూచించారు. అంతే తప్ప వారి ఓట్లకు వచ్చిన ప్రమాదం ఏమీ లేదనీ, చట్టబద్ధంగా ఒకే ఓటు కలిగి ఉండడం భారతీయుల హక్కుఅని పేర్కొన్నారు.ఇతర దేశాల నుండి,ఇతర ప్రాంతాల నుండి వచ్చి ఒక్క ఓటరు రెండు,మూడు చోట్లలో ఓట్లు కలిగి ఉండడాన్ని ఎస్ఐ ద్వారా తొలగిస్తున్నారని బిజెపి నాయకులు వెల్లడించారు. ప్రతి గ్రామంలో బిఎల్ఓ ఎన్యుమరేటర్లతోపాటు బిజెపి నుండి ఒక బిఎల్ఏ ఉంటారని ఏదైనా ఓటర్లకు సందేహం కలిగినచో వారు నివృత్తి చేస్తారని ఈ సందర్భంగా అధ్యక్షులు సంతోష్ చారి తెలిపారు.2002 ఎస్ఐఆర్ ప్రామాణికంగా ఓట్ల మ్యాపింగ్ ఉంటుందనీ,భారతీయ మూలాలు ఉన్న ఏఒక్కరి ఓటు కూడా తొలగించడం జరగదనీ చెప్పారు.ఒకే వ్యక్తి రెండు,మూడు చోట్ల కలిగి ఉన్న ఓట్లను తొలగించి ఒకే చోట ఓటు హక్కును కలిగించడమే ఈకార్యక్రమ ఉద్దేశం అని బిజెపి నాయకులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి పాపన్నపేట మండల నాయకులు,బిఎల్ఏలు పాల్గొన్నారు.

# అభివృద్ధి బాటలో కొత్తూరు.. సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శ్రీకారం

**సర్పంచ్ జాటోత్ వినోద్ కుమార్ చేతుల మీదుగా పనుల ప్రారంభం**



**వరంగల్ జిల్లా బ్యూరో జూన్ 26,మీడియా టుడే.**

ఖానాపూర్ మండలం కొత్తూరు,గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ కొత్తూరు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులను సర్పంచ్ జాటోత్ వినోద్ కుమార్ ప్రారంభించారు. తోట బిక్షపతి ఇంటి స్థలం నుంచి మనుబోతుల నరసయ్య ఇంటి వరకు చేపట్టనున్న సైడ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడం, వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవడం, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు. గ్రామాభివృద్ధికి అవసరమైన ప్రతి పనిని దశలవారీగా పూర్తి చేస్తామని, ప్రజల సహకారంతో కొత్తూరును ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆరె సంపత్ కుమార్, వార్డు సభ్యులు భైరబోయిన సురేష్, మద్దూరి ఐలయ్య, జేరిపోతుల అజయ్, నాయకులు జాటోత్ వసురామ్, లావుడియా కుమారస్వామి, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొని అభివృద్ధి పనులకు మద్దతు తెలిపారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

## - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, జూన్26 (మీడియా టుడే):-** మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని మాచన్‌పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి. ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా గుడిసెలు లేని గ్రామాలను నిర్మించడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి పేద కుటుంబం కూడా గౌరవంగా జీవించేలా పక్కా ఇళ్లు కల్పించడం ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా, రేవంత్ రెడ్డి సారథ్యంలో నడుస్తున్న ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. "ప్రతి ఒక్కరికీ గౌరవప్రదమైన జీవనం కల్పించడమే మా ప్రభుత్వ లక్ష్యం" అని ఆయన అన్నారు. గ్రామాల్లో గుడిసెలు, పెంకుటిల్లు లేకుండా పక్కా ఇళ్లు నిర్మించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సహాయం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గొర్రెల కాపరులు సహకార సంఘం అధ్యక్షులు శాంతన్న యాదవ్, మాచన్ పల్లి గ్రామ సర్పంచ్ మన్యంకొండ, పోతన్ పల్లి గ్రామ సర్పంచ్ మాధవ రెడ్డి, రామచంద్రాపురం గ్రామ సర్పంచ్ బాబురావు , మాచన్ పల్లి ఉపసర్పంచ్ కృష్ణయ్య , నాయకులు సాయిలు యాదవ్, భాస్కర్ రెడ్డి, గోవింద్ యాదవ్, నర్సింహులు యాదవ్, సాయిలు, శ్రీశైలం, సత్యం మల్లేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు శాస్త్రీయ దృక్పథాన్ని చేరవేయడంలో కమ్యూనిస్టులదే కీలక పాత్ర

## ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

**రంగారెడ్డి జిల్లా మీడియా టుడే ప్రతినిధి జూన్ 26** – సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ, సమాజంలో శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించడం, మూఢనమ్మకాలను నిర్మూలించడం కమ్యూనిస్టు ఉద్యమం ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రపంచంలో మనిషి పుట్టుకకు సంబంధించిన వాస్తవాలను మత విశ్వాసాల ఆధారంగా కాకుండా, శాస్త్రీయ పరిశోధనల ఆధారంగా ప్రజలకు తెలియజేస్తున్నది కమ్యూనిస్టు ఉద్యమమేనని పేర్కొన్నారు. శాస్త్రవేత్తల పరిశోధనల ప్రకారం ఆధునిక మానవ జాతి మూలాలు ఆఫ్రికా ఖండంలో ఉన్నాయని, అక్కడి నుండి ప్రపంచవ్యాప్తంగా మానవుడు విస్తరించాడని వివరించారు. శాస్త్రీయ దృక్పథాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. దేశ, ప్రపంచ రాజకీయ పరిణామాలను విశ్లేషిస్తూ, సామ్రాజ్యవాద, కార్పొరేట్ విధానాలు ప్రపంచవ్యాప్తంగా శ్రామిక వర్గంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని అన్నారు. కార్మికులు, రైతులు, యువత, విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం వామపక్ష ఉద్యమాలు నిరంతరం పోరాడుతున్నాయని పేర్కొన్నారు. దేశంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం, నిరుద్యోగాన్ని పెంచడం, నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయడంలో విఫలం కావడం, ప్రజాస్వామ్య హక్కులను బలహీనపరిచే చర్యలను ప్రభుత్వం కొనసాగిస్తోందని అన్నారు. కార్మికుల దశాబ్దాల పోరాట ఫలితంగా సాధించుకున్న హక్కులను నిర్వీర్యం చేసే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం నాలుగు కార్మిక కోడ్‌లు (నాలుగు నల్ల చట్టాలు) తీసుకొచ్చిందని తీవ్రంగా విమర్శించారు. ఈ చట్టాల ద్వారా పని గంటలు పెంచడం, ఉద్యోగ భద్రతను బలహీనపరచడం, యాజమాన్యాలకు అధిక అధికారాలు కల్పించడం, ట్రేడ్ యూనియన్ హక్కులను పరిమితం చేయడం, కార్మికుల సంక్షేమాన్ని దెబ్బతీయడం వంటి చర్యలకు ప్రభుత్వం పాల్పడుతోందని ఆరోపించారు. ఈ నాలుగు నల్ల చట్టాలను వెంటనే




ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులు, రైతులు, యువత, ప్రజాస్వామ్య శక్తులు ఐక్యంగా పోరాడి ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ విలువలు, లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థ, శాస్త్రీయ దృక్పథం, సామాజిక న్యాయం, సమానత్వ పరిరక్షణ కోసం కమ్యూనిస్టు ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఉదయం క్లాసు ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు ఎండి యూసుఫ్ మధ్యాహ్నం క్లాసు ఏఐటియుసి రాష్ట్ర ఉపాధ్యాయులు సింగ్ నరసింగరావు. క్లాసులకు హాజరై ప్రతినిధులకు బోధించారు కార్యక్రమంలోసిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యుడు పుస్తకాల నర్సింగ్ రావు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు కే రామస్వామి. బుద్ధుల జంగయ్య టి రామకృష్ణ.ముత్యాల యాదిరెడ్డి ఓరుగంటి యాదయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు వివిధ మండలాల కార్యదర్శులు జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్ యాదగిరి శంషాబాద్ మండల కార్యదర్శి నరగిరి తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ ప్రైవేటీకరణ ఆపాలని,లేబర్ కోడ్స్ రద్దు చేయాలని

# విబిజిరామ్‌జీ పథకాన్ని రద్దు చేయాలని ఐక్యంగా పోరాడుదాం

### జూలై 4 న జిల్లా సదస్సు, జూలై 10 న విద్యుత్ ఎస్. ఈ ఆఫీస్ ముందు ధర్నా,ఆగస్టు 10 న జైల్ బరో జయప్రదం చేద్దాం

**వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొప్పని పద్మ**



**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 26** కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దు, ఉపాధి కూలీల పొట్ట కొట్టే వి.బి.జి.రామ్. జీ పథకం రద్దు, విద్యుత్ సంస్కరణ,విత్తన బిల్లుల రద్దు చేసే వరకు పోరాటాలు కొనసాగిస్తామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బొప్పని పద్మ పిలుపునిచ్చారు.శుక్రవారం నాడు కేవల్ కిషన్ భవన్ లో సి. ఐ.టి.యూ, రైతుసంఘం,వ్యవసాయ కార్మిక సంఘాల సంయుక్త సమావేశం లో పద్మ ముఖ్య అతిథిగా గా హాజరై ప్రసంగించారు.దేశ వ్యాప్త పిలుపులో బాగంగా జూలై ఆగస్టు నెలల్లో కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలను చైతన్యం చేస్తూ పోరాటాలకు సాన్నద్దం చేయాలని పిలుపునిచ్చారు.నాడు బ్రిటిష్ నిరంకుశ పాలన దేశ సహజ సంపదను ఇంగ్లాడుకు దోచుకు పోతే దానికి వ్యతిరేకంగా 1947 ఆగస్టు 9 న క్విట్ ఇండియా ఉద్యమం నిర్వహించిన తర్వాత బ్రిటిష్ వాడు దేశాన్ని ఆగస్ట్ 14 అర్ధ రాత్రి వదిలి పారిపోయారన్నారు.నేడు దేశంలో నరేంద్ర మోదీ పరిపాలన కూడా పేదల పొట్టలు కొట్టి, దేశ సంపద సహజ వనరులు అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్ శక్తుల పరం చేస్తుందన్నారు.కార్మిక చట్టాలు, ఉపాధి హామీ చట్టం రద్దు, విత్తన విద్యుత్ సంస్కరణ చట్టం చేయడం దీనికి నిదర్శనం అన్నారు.తెలంగాణ లోని రేవంత్ రెడ్డి నాయకత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కేంద్ర జి.జె.పి బాటలోనే నడుస్తూ రరేంద్ర మోడీ తెచ్చిన లేబర్ కోడ్స్, వి.బి. జి.రామ్.జీ, పథకం అమలు కు చర్యలు, విద్యుత్ సంస్కరణ లు అమలుకు చర్యలు తీసుకోవడం చేస్తే స్పష్టంగా అర్థం అవుతుందన్నారు. ఈ దేశంలో మోడీ సర్కారు,కార్పొరేట్ బంధాన్ని విడదీయాలంటే క్విట్ ఇండియా ఉద్యమం మాదిరిగా క్విట్ కార్పొరేట్ ఉద్యమాన్ని ఈ దేశంలో నిర్వహించాల్సిన అవసరం ఏర్పడిందని వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు పద్మ అన్నారు.వ్యవసాయ, కార్మిక సంఘాలన్నీ ఏకమై పోరాటంలో బాగంగా ఆగస్టు 10 న జరిగే జైల్ బరో కార్యక్రమంలో జిల్లా లోని కార్మికులు కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తెస్తున్న విద్యుత్ సంస్కరణ లు, రాష్ట్ర ప్రభుత్వం తెస్తానంటున్న రైతు డిస్కమ్ కు వ్యతిరేకంగా ప్రజలు, వినియోగ దారులను చైతన్య పరుస్తూ మండల స్థాయిలో సదస్సులు నిర్వహిస్తామని, జూలై 10 న విద్యుత్ ఎస్.ఈ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహిస్తామని పిలుపునిచ్చారు.జిల్లాలోని కార్మికులు కర్షకులు, మేధావులు, అన్ని తరగతుల ప్రజలు ఈ ఉద్యమంలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.బలమని, ఏ.మల్లేశం, వ్యవసాయ కార్మిక సంఘం జిలా అధ్యక్ష కార్యదర్శులు గోరయ్య, కే.మల్లేశం, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మీనర్సయ్య,వివిధ సంఘాల నాయకులు లచాగౌడ్,రరేందర్, పోచమ్మ, శేఖర్,యేసు తదితరులు పాల్గొన్నారు...

# నిర్మాణంలో ఉన్న రోడ్డు సమస్యను పరిష్కారం చేయాలి

**బి ఆర్ ఎస్ నేత బూర్కుంట సతీష్**

### రోడ్డు నిర్మాణం త్వరగా కాకపోవడంతో ప్రమాదానికి గురైతున్న వాహనాదారులు




**రంగారెడ్డి జిల్లా మీడియా టుడే ప్రతినిధి జూన్ 26** శంషాబాద్ మండలం నర్కూడ వద్ద శంషాబాద్- షాబాద్ రోడ్డుపై ఆ చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు బైఠాయించి పెద్ద ఎత్తున ధర్నా చేశారు దీంతో షాబాద్ - శంషాబాద్ రోడ్డుపై వాహనాలు పెద్ద ఎత్తున నిలిచిపోయాయి విషయం తెలిసిన శంషాబాద్ రూరల్ పోలీసులు రంగ ప్రవేశం చేసి ధర్నా చేస్తున్న వారితో మాట్లాడి ఆ తర్వాత వారందరినీ పక్కకు జరిపి నిలిచిపోయిన వాహనాలను పంపించి ట్రాఫిక్ క్లియర్ చేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి బుర్కుంటా సతీష్ మాట్లాడుతూ.. గతంలో ఈ రోడ్డును మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి నిధులు కేటాయించి నిర్మించాలని ఆ రోడ్డును ప్రభుత్వం మారడంతో ఫోర్ లైన్ రోడ్డు చేస్తామని చెప్పి పనులు ప్రారంభించి ఆ పనులు పూర్తి చేయకుండానే గత కొన్ని నెలలుగా నిలిపివేయడంతో రోడ్డు పలు ప్రాంతాల్లో పూర్తిగా చెడిపోయి అనేక ప్రమాదాలు జరిగి విద్యార్థులు రైతులు గాయాలపాలు అవుతున్నారని ఇటీవల రెండు మూడు ప్రమాదాలు జరిగి దాదాపు 12 మంది వరకు శతఘాతులయ్యారన్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పట్టించుకోని వెంటనే రోడ్డును బాగు చేయాలని లేని పక్షంలో రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ రోడ్డుకు దాదాపు పక్కగానే రేడియో నిర్మాణం చేపట్టారని ఆ పనులు కూడా నత్త నడకన సాగుతున్నాయని ఇలా అర్థం పడటం లేని విధంగా రోడ్ల నిర్మాణం పూర్తి చేయకపోవడంతో ప్రజలు తీవ్ర అవస్థలకు గురవుతున్నారని ఆరోపించారు.బైటు బుర్కుంటా సతీష్ మాజీ జెడ్పిటిసి

# పోలీసుల ఆధ్వర్యంలో 2కే రన్ నిర్వహించిన అధికారులు

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 26 :** ఆర్మూర్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా నుంచి ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మామిడిపల్లి చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు 2కె రన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు ఈ మాట్లాడుతూ భారతదేశంలో మత్తు పదార్థాల గురించి సమాజంలో ఎక్కువ శాతం యువత వాడుతున్నారని దీనికి తల్లిదండ్రులు పిల్లలకు వారి యొక్క ప్రవర్తన గమనించకపోవడం దీనికి ముఖ్యమైన కారణం అందుకు బానిసలు అయిన యువత చదువును ఉద్యోగాన్ని కోల్పోయి నేరాల వైపు వెళ్లే ప్రమాదం ఉందని అందుకు తల్లిదండ్రులు వారిని గమనిస్తూ ఉండాలని ముఖ్యంగా తల్లిదండ్రులు వారి యొక్క పిల్లలకు ఏమైనా ఇంట్లో




ప్రవర్తనలో మార్పులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని లేదా డి అడిక్షన్ సెంటర్లో ద్వారా కౌన్సిలింగ్ ఇప్పించాలని తెలిపారు. ముఖ్యంగా సమాజంలో మార్పు రావాలంటే యువత వలన ఉంది అని తెలిపారు. కళాశాలలో వెళ్లే విద్యార్థులు సెంటర్ వద్ద ఎటువంటి మత్తు పానీయాలు ఉండకూడదని అందుకు యువతకు సరైన అవగాహన కుటుంబ సభ్యుల పర్యవేక్షణలో డ్రగ్స్ రహిత సమాజ కోసం అందరూ కలిసికట్టుగా పోరాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆర్మూర్ మున్సిపల్ చైర్మన్ గోనె లహరి హాజరు కావడం జరిగింది.

## ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ సజావుగా నిర్వహించాలి: సబ్ కలెక్టర్ ఉమా హారతి



**నారాయణఖేడ్, జూన్ 27:** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (SIR--2026) ప్రక్రియను పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని పోలింగ్ స్టేషన్లు నంబర్ 169, 176లలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే (హౌస్-టు-హౌస్ మ్యాపింగ్)తో పాటు ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్ స్థాయి అధికారులతో మాట్లాడిన సబ్ కలెక్టర్, అర్హులైన ప్రతి ఓటరుకు ఎన్యుమరేషన్ ఫారం అందేలా చర్యలు తీసుకోవాలని, ఓటరు నమోదు ప్రక్రియను ఎలాంటి లోపాలు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రజలు కూడా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగస్వాములు కావాలని, అవసరమైన వివరాలను అధికారులకు అందించి సహకరించాలని కోరారు.

ఈ పరిశీలనలో మున్సిపల్ కమిషనర్ ప్రశాంతి, నారాయణఖేడ్ నాయబ్ తహసీల్దార్ రాజు పాటిల్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## కొత్తూరులో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమానికి శ్రీకారం

### ప్రతి అర్హుడూ ఓటరుగా నమోదు కావాలని పిలుపు



**వరంగల్ జిల్లా జూన్ 26, మీడియా టుడే.** ఖానాపూర్ మండలం కొత్తూరు,భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా జూన్ 25 నుంచి జూలై 24 వరకు నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని కొత్తూరు గ్రామంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్, ఖానాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హుడూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటరు జాబితాలో పేర్లు, చిరునామా, ఇతర వివరాల్లో మార్పులు లేదా సవరణలు అవసరమైతే ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో ప్రతి ఓటరు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు సర్పంచ్ జాటోత్ వినోద్ కుమార్, బోటిమీది తండా సర్పంచ్ భూక్య భాను ప్రసాద్, ఉపసర్పంచ్ ఆరె సంపత్ కుమార్, బీఎల్‌వో కాసు యాకయ్య, బీఎల్ఏ జాటోత్ జవహార్ లాల్, మద్దూరి మొగిలి, నాయకులు జాటోత్ వసురం, గోవిందు రవి, లావుడియా కుమారస్వామి, వల్లే రవి, కోరే రాములు, నాంచారి కుమారస్వామి, దొంతరబోయిన రవి, బాల్గు రాము, అమ్మ రమేష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై అవగాహన పొందారు.

## భూ పోరాటాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన తెలంగాణ రక్షణ సేన



**సంగారెడ్డి జిల్లా, నారాయణఖేడ్:** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలో తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో జూలై 2న హైదరాబాద్‌లో నిర్వహించనున్న భారీ భూ పోరాట కార్యక్రమం పోస్టర్లను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి నారాయణఖేడ్ ఇంచార్జ్ బాపు మాల్ శెట్టి నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ ఆశయాల సాధన, భూ సమస్యల పరిష్కారం, పేదలకు భూముల పంపిణీ, ప్రభుత్వ భూముల పరిరక్షణ వంటి కీలక అంశాల సాధన కోసం ఈ భూ పోరాటాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర నలుమూలల నుంచి ఉద్యమకారులు, రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జూలై 2న హైదరాబాద్‌లో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన నారాయణఖేడ్ ఇంచార్జ్ బాపు మాల్ శెట్టి, సీనియర్ నాయకులు కృష్ణ మాస్టర్, రాష్ట్ర జేఏసీ నాయకులు భవాని, కవిత, శివశంకర్, నియోజకవర్గ నాయకులు మాణిక్యం ముదిరాజ్, ఎండి అరిఫ్, నాగిరెడ్డి, తెలంగాణ ఉద్యమకారులు దిలీప్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రసిద్ధ రుయ్యాడి దైవ క్షేత్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాబాద్ జూన్26** రుయ్యాడి గ్రామంలో గల సుప్రసిద్ధ దైవ క్షేత్రం హస్సేన్ హుస్సేన్ దైవాలను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ శుక్రవరం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామస్తులు డప్పు వాయిద్యాలతో జిల్లా ఘనంగా స్వాగతం పాలికారు. హస్సేన్ హుస్సేన్ దైవదర్శనాన్ని చేసుకుని శాలువాతో అలంకరించడం జరిగింది. తదుపరి గ్రామస్తులు తో కలిసి గ్రామం సమావేశ మందిరం లో గ్రామ చరిత్ర,సంస్కృతి, ఆచారాలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా మాట్లాడుతూ గ్రామస్తులంతా కలిసికట్టుగా పండుగలు నిర్వహించడం సంతోషంగా ఉందని తెలియజేశారు. ప్రజలందరికీ మొహరం పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ,ప్రతి ఒక్కరూ అన్ని పండుగలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకావాలని తెలిపారు. గ్రామంలో పండుగ దృష్ట్యా పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ దైవ క్షేత్రం సర్వమత సమేతంగా నిర్వహించడం అభినందనీయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ విజయ డైరీ ఛైర్మెన్ లోక భూమా రెడ్డి, డి.ఎస్.పి. ఎల్ జీవన్ రెడ్డి, రూరల్ సీఐ రహీం పాషా, తలమడుగు ఎస్ఐ డి రాధిక, సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మొహర్రం త్యాగం, ఐక్యత, మతసామరస్యానికి ప్రతీక రామచంద్రాపురంలో పీర్లను దర్శించుకున్న కాంగ్రెస్ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్



**రామచంద్రాపురం ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 26** మొహర్రం పండుగ త్యాగానికి, ఐక్యతకు, మతసామరస్యానికి ప్రతీక అని, సమాజంలో సోదరభావాన్ని పెంపొందించే ఇటువంటి పండుగలను ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా జరుపుకోవాలని పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మొహర్రం పర్వదినాన్ని పురస్కరించుకుని రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని రామచంద్రాపురం జడ్ పి హెచ్ ఎస్ స్కూల్ వద్ద నిర్వహించిన మొహర్రం వేడుకల్లో గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీర్లను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం మత పెద్దలు, నిర్వాహకులు కాట శ్రీనివాస్ గౌడ్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశ గొప్పతనం భిన్నత్వంలో ఏకత్వమని, అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవం, ప్రేమాభిమానాలతో జీవించడమే నిజమైన సామరస్యానికి నిదర్శనమన్నారు.

మీడియా టుడే
శనివారం,జూన్ 27, 2026

# గాలిపల్లి కరీంనగర్ డైరీ నూతన పాలకవర్గం ఎన్నిక

## అధ్యక్షుడిగా బద్దం రవీందర్ రెడ్డి ఎన్నిక




**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ మీడియా టుడే, జూన్ 26:** గాలిపల్లి గ్రామంలో కరీంనగర్ డైరీ సైట్ సూపర్వైజర్ రాంరెడ్డి ఆధ్వర్యంలో నూతన పాలకవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో బద్దం రవీందర్ రెడ్డి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పాడి రైతుల సమక్షంలో నిర్వహించిన సమావేశంలో నూతన పాలకవర్గాన్ని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ పాడి రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ ఎన్నికల్లో కార్యదర్శి గా జిర్ర అనీల్ కుమార్ , డైరెక్టర్లుగా దురుముట్ల చంద్రయ్య,తూర్పు తిరుపతి రెడ్డి, ఏడవెల్లి రాజు, పీసు మల్లారెడ్డి, లక్మి నర్సయ్య లను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో పాడి రైతులు పాల్గొన్నారు

# అర కొర వసతులతో విద్యార్థుల అవస్థలు పట్టించుకోని అధికారులు

**ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మహాదేవపూర్ ఎస్ టి బాయ్స్ హాస్టల్ సర్వేలో బయటపడ్డ నిజాలు"**

**హాస్టల్ లో150 మందికి పైగా విద్యార్థులు ఉన్న**

**కవలం2 టాయిలెట్స్3 బాత్రూమ్స్ మాత్రమే ఉన్నాయి"**

**హాస్టల్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సంబంధించిన సమస్యలను**

**తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వానికి డిమాండ్"**

**హాస్టల్లో ఉండబడిన పాత బిల్డింగ్ డిమాలిష్ చేసి సరిపడ**

**టాయిలెట్స్ బాత్రూమ్స్ నిర్మించాలి"**


**గతంలో తాత్కాలిక మరమతుల పేర్లతో లక్షల రూపాయలు వృధా చేసి**

**చేతులు దులుపుకున్న కాంట్రాక్టర్ పట్టించుకోని అధికారులు"-ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూన్ 26:** జిల్లాలోని మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఎస్టీ బాలుర వసతి గృహంలో శుక్రవారం అరకొర వసతులతో ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు ఎదుర్కొంటున్న మౌలిక సదుపాయాల సమస్యలను సంబంధిత శాఖఅధికారులు, ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. హాస్టల్ విద్యార్థుల సమస్యలను హాస్టల్ వార్డెన్ దృష్టికి తీసుకువెళ్లి వారు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని శరవాణిలో వివరించడం జరిగిందన్నారు. ఐటిడిఏ పిఓ కు హాస్టల్లో ఉన్న మౌలిక సమస్యలను తెలియజేసి తక్షణమే తగు చర్యలు తీసుకునేందుకు తమ ప్రయత్నం చేస్తానని శరవాణిలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు గణేష్ హాస్టల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ రిసెప్షన్ వేడుకలో పాలుగొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూన్26**
తలమడుగు మండలం ఉండం గ్రామంలోని ఆయుషా గార్డెన్స్‌లో శుక్రవారం జరిగిన బైరెడ్డి లక్ష్మి వెంకట్ రెడ్డి దంపతుల కుమారుడు నరేందర్ రెడ్డి ,సుస్మిత ల వివాహ రిసెప్షన్ వేడుక ఘనంగా జరిగింది. వేడుక కు ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించరు. ఆయన వెంట సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి , సీనియర్ నాయకులు భూమా రెడ్డి గ తదితరులు పాల్గొన్నారు.

# మహా లక్ష్మీ ఆలయానికి సీసీ రోడ్డు



నిర్మల్ జిల్లా జామ్: 26/06/2026 మీడియా టుడే
సారంగాపూర్ మండలం జామ్ గ్రామం లో మహా లక్ష్మీ ఆలయానికి శుక్రవారం సర్పంచ్ కరిపే రవళి విలాస్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ఎంజీఎన్ ఆర్ ఈజి ఎస్ నిధులతో మహా లక్ష్మీ ఆలయానికి భక్తులకు ఇబ్బంది కలుగకుండా చేపట్టబోయే రోడ్డునిర్మాణానికి భూమి పూజ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ , ఉపసర్పంచ్ బింగి గంగాధర్, వార్డు మెంబర్లు, గ్రామస్థులు ఉన్నారు.

# ఏటూరునాగారం నూతన సిఐగా జి. సూర్యప్రకాశ్ బాధ్యతల స్వీకరణ

**ములుగు జిల్లా ఏటూరునాగారం జూన్26(మీడియా టుడే)**



ఏటూరునాగారం నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సి.ఐ.)గా జి. సూర్యప్రకాశ్ బాధ్యతలు స్వీకరించారు. బదిలీలపై ఇక్కడికి వచ్చిన ఆయన, పోలీస్ స్టేషన్‌లో బాధ్యతాయుతంగా బాధ్యతలను స్వీకరించి విధుల్లో చేరారు. అనుభవజ్ఞుడైన అధికారి:జి. సూర్యప్రకాశ్ గారు 2012 పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ బ్యాచ్‌కు చెందిన అధికారి. ఆయనకు గతంలో వివిధ ప్రాంతాల్లో పనిచేసిన సుదీర్ఘ అనుభవం ఉంది. గతంలో ఆయన:ములుగు జిల్లాలో ఇంటలిజెన్స్ విభాగంలో పనిచేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో స్పెషల్ బ్రాంచ్ (ఎస్బీ) సిఐగా సేవలందించారు. వరంగల్ పరిధిలోని వర్ధన్నపేట సిఐగా బాధ్యతలు నిర్వర్తించారు. మహబూబాబాద్ జిల్లా గూడూరు సిఐగా కూడా విజయవంతంగా పనిచేశారు. శాంతిభద్రతలకు ప్రాధాన్యం:బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఏటూరునాగారం సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజలకు, పోలీసులకు మధ్య సత్సంబంధాలు కొనసాగేలా చూస్తామని, ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు

# చీకటయపాలెం టీచర్స్ అసోసియేషన్స్ (టీచ్ )ఆధ్వర్యంలో

# ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం




**తొర్రూర్, జూన్ 26 (మీడియా టుడే)** మండలంలోని చీకటాయపాలెం గ్రామంలో చీకటయపాలెం టీచర్స్ అసోసియేషన్ (టీచ్)ఆధ్వర్యంలో 2025-2026 విద్య సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలలో చదివిన పదవ తరగతి ఫలితాల్లో చీకటాయపాలెం గ్రామం నుండి పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను మరియు నీట్ లో ర్యాంకు సాధించిన ఎం.బి.బి.ఎస్ విద్యార్థులను టీచ్ అధ్యక్షులు పల్లె యాకమల్లయ్య అధ్యక్షతన ఈ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ చిదురాల కృష్ణమూర్తి ఉప సర్పంచ్ పొడకంటి సరస్వతి శేఖర్ , యు.పి.ఎస్ చీకటయపాలెం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,టీచ్ అధ్యక్షులు ఎస్.రాములు, ప్రధాన కార్యదర్శి కొండ యాకయ్య,కోశాధికారి బి.యాకన్న , నగదు ప్రోత్సాహక దాత మరియు టీచ్ సభ్యులు పల్లె మదన్ మోహన్,టీచ్ సీనియర్ సభ్యులు పులి ముత్తిలింగం , ఎం.డి యాకుబ్ పాషా ,బి.యాక మధు,పి.అనిల్, ఎం.శోభ పాల్గొని నీట్ లో ఉత్తమ ర్యాంక్ పొంది ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎం.బి.బిఎస్ సీటు సాధించిన మహమ్మద్ సానియా , పులి సాయి మన్విత మరియు 2025-2026 విద్య సంవత్సరం పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన వేల్పుగొండ ఐశ్వర్య, ఉడుత ఐశ్వర్య, పాండవుల జస్వంత్ ను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచి ఉప సర్పంచ్ మాట్లాడుతూ ఫలితాలు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ విద్యా ద్వారా ఏదైనా సాధించవచ్చు మరియు మా పదవి బాధ్యుల ఉన్నప్పుడు మన గ్రామంలో ఇటువంటి కార్యక్రమం చేయడం చాలా సంతోషకరమైనదనీ టీచ్ కు అభినందనలు తెలియజేసినారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఈ గ్రామంలో ఉన్న విద్యార్థిని విద్యార్థులు కూడా మీ గ్రామ టీచర్లను ఆదర్శంగా తీసుకొని మీరు కూడా ఉన్నతమైన స్థానంలో ఉండాలని మరియు ఈ రోజుల్లో ఎవరి స్వార్థం వారు చూసుకుంటున్న మరియు వ్యక్తిగత జీవితంలో చాలా బిజీగా ఉన్నా కూడా ఇటువంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం మరియు ఒక గ్రామ పౌరునిగా గ్రామం గురించి ఆలోచించి ఈ గ్రామ విద్యార్థులకు మార్గదర్శకంగా ఉపయోగపడే ఇటువంటి కార్యక్రమం చేయడం టీచ్ సభ్యులను అభినందించినారు. టీచ్ సభ్యులు మాట్లాడుతూ ఇక్కడ ఈ సమావేశంలో మీ ముందు ఉన్న టీచర్లమందరం కూడా ఈ గ్రామం నుండి పుట్టి, పెరిగిన వారు మేమందరం కూడా చిన్నతనంలో బాగా కష్టపడి చదివి ఆర్థిక సమస్యలను ఎదుర్కొని ఈ ఉన్నతమైన వృత్తి లోకి రావడం జరిగింది మీరు కూడా చిన్నప్పటి నుండి పాఠశాలలో చెప్పిన పాఠ్యాంశాలను చదివి సాధన చేసి పై తరగతులు చదివి మీరు భవిష్యత్తులో మంచి ఉన్నతమైన స్థానంలో ఉండాలని అది కూడా విద్య ద్వారానే సాధ్యమైతుందని దీన్ని మార్గదర్శకత్వంగా తీసుకోవాలని విద్యార్థులను కోరడం జరిగింది. అదేవిధంగా పిల్లల తల్లిదండ్రులు కూడా మీ పిల్లల్ని,మీరు కష్టపడుతూ పిల్లల్ని చదివించి మంచి మార్గంలో నైతిక విలువలతో కూడిన పెంపకాన్ని అందించవలసిందిగా తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ విద్యావంతులు, యువకులు, విద్యార్థిని విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిని ఎడారిగా మార్చిన పాపం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబుదే

**కాలేశ్వరం బ్యారేజీల గేట్లు మూసి గోదావరిలో నీటిని నిల్వ చేయాలి**

**రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి**

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**మంథని జూన్ 26 (మీడియా టుడే ):**
కెసిఆర్ పాలనలో నిండుకుండలా ఉండే గోదావరి నది నేడు కాంగ్రెస్ పాలన లో ఎండిపోయి దర్శనమిస్తుందని, నిండుకుండ లాంటి గోదావరి నదిని ఎడారిగా మార్చిన పాపం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు దేనని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్ ఆరోపించారు. శుక్రవారం మంథని గోదావరి నదిని సందర్శించి అనంతరం మీడియాతో మాట్లాడుతూ కాలేశ్వరం ప్రాజెక్టులోని అన్నారం, సుందిళ్ల బ్యారేజీల గేట్లను వెంటనే మూసివేసి గోదావరిలో నీటిని నిల్వ చేయాలని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని అన్నారు. వాతావరణ శాఖ ముందుగానే ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉంటుందని హెచ్చరించినప్పటికీ ప్రభుత్వం కాలేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులు చేపట్టలేదని ఆరోపించారు. జూలై నెల ప్రారంభం కానున్నా గోదావరిలో నీటి నిల్వలు లేక ఎడారిని తలపించే పరిస్థితి ఏర్పడిందని, ప్రజలు గంగాస్నానం చేయడానికి కూడా చెలిమెలు తవ్వుకునే పరిస్థితి వచ్చిందని అన్నారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకువస్తే లక్షల ఎకరాలకు సాగునీరు అందేదని, కానీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. రైతుల కంటే ఇసుక తవ్వకాలపైనే ప్రభుత్వం ఎక్కువ దృష్టి సారిస్తోందని విమర్శించారు. సన్న రకాల వరికి బోనస్‌ను ఏడు రకాలకే పరిమితం చేయడం వల్ల రైతులు నష్టపోతారని పేర్కొంటూ, నీటి కొరతతో ఈసారి వరి సాగు కూడా తీవ్రంగా ప్రభావితమయ్యే ప్రమాదం ఉందని అన్నారు. తాగునీటి సమస్య కూడా తీవ్రరూపం దాల్చుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల గేట్లను తక్షణమే మూసివేసి, అవసరమైన చోట సిల్ట్ తొలగించి గోదావరిలో నీటిని నిల్వ చేసే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు. రైతుల ప్రయోజనాలను విస్మరించి ప్రభుత్వం వ్యవహరిస్తే ప్రజలే తగిన సమయంలో సమాధానం చెబుతారని హెచ్చరించారు ,కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# జిల్లా ఎస్పీ ఆకస్మికంగా పోలీస్ స్టేషన్ తనిఖీ




**లక్ష్మణ్‌చందా జూన్ 26 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**
జిల్లా పోలీస్ అధికారి ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ నిర్మల్ జిల్లా లక్ష్మణ్‌చందా మండలం కేంద్రంలోని ఉన్న పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులు, పెండింగ్ కేసుల వివరాలు, సిబ్బంది హాజరు, శాంతిభద్రతల నిర్వహణ, ఫిర్యాదుల నమోదు విధానాన్ని పరిశీలించారు. అనంతరం పోలీసు అధికారులతో సమావేశమైన ఎస్పీ, ప్రజలకు సత్వర సేవలు అందించాలని, ఫిర్యాదులను పారదర్శకంగా నమోదు చేసి వేగంగా విచారణ పూర్తి చేయాలని సూచించారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, మహిళలు, వృద్ధులు, బాధితులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్పీ సూచించారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, నేరాల నియంత్రణకు మరింత అప్రమత్తంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం, లక్ష్మణ్‌చందా పోలీస్ స్టేషన్‌కు నూతనంగా నిర్మిస్తున్న భవనాన్ని కూడా ఎస్పీ పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ తనిఖీలో సంబంధిత పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపీ జాతీయ అధ్యక్షుని పర్యటన జయప్రదం చేయాలి

## బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్



**తొర్రూర్,జూన్ 26 (మీడియా టుడే)** భారతీయ జనతాపార్టీ (బీజేపీ) జాతీయ అధ్యక్షులు గౌ శ్రీ నితిన్ నభీన్ ఈనెల 29వ తేదీన ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటన విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్ పిలుపునిచ్చారు. ఈరోజు తొర్రూరు మండలం లోని అమ్మాపురం గ్రామంలో బీజేపీ తొర్రూరు రూరల్ మండల అధ్యక్షుడు గట్టు రాంబాబు ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈసమావేశంలో బీజేపీజిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నభీన్ మొట్టమొదటి సారిగా ఉమ్మడి వరంగల్ జిల్లా లో పర్యటిస్తున్న సందర్భంగా ఈ నెల 29వ తేదీన హన్మకొండ లో బూత్ కమిటీ అధ్యక్షులు,బీఎల్ఏ 2, రాష్ట్ర నాయకులు, జిల్లా అధ్యక్షులు, జిల్లా పదాది కారులు,మండల అధ్యక్షులు, వివిధ మోర్చాల బాధ్యులు, సీనియర్ నాయకులు అందరూ పెద్ద ఎత్తున తరలి వచ్చి వారి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రంలో బీజేపీ పార్టీ పటిష్టత, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం కోసం కార్యకర్తలను సంసిద్ధం చేయడం ప్రణాళిక సిద్ధం చేయడంలో భాగంగా జాతీయ అధ్యక్షులు నితీన్ నభీన్ గారు మొట్టమొదటి సారిగా ఉమ్మడి వరంగల్ జిల్లా లో పర్యటిస్తున్నారని, ఉమ్మడి వరంగల్ జిల్లా లో బీజేపీ కి పూర్వ వైభవం తెచ్చేందుకు వారి పర్యటన ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఉమ్మడి జిల్లా లోని జనగామ జిల్లా కేంద్రంలో జాతీయ అధ్యక్షులు నితీన్ నభీన్ గార్కి ఘన స్వాగతం పలుకుతూ స్వాగత కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. ఈసమావేశంలో బీజేపీ జిల్లా నాయకులు అమ్మాపురం గ్రామ ఉప సర్పంచ్ సిరిపాటి విశాల్, మండల ప్రధాన కార్యదర్శి గుగులోత్ భాస్కర్ నాయక్, మండల నాయకులు బూత్ కమిటీ అధ్యక్షులు బీఎల్ఏ 2 నాయకులు బండి శ్రీనివాస్,తాడిశెట్టి నవీన్, కిన్నెర రాజ్ కుమార్, కిన్నెర శ్రీనివాస్, పురాణపు బాబా మహేష్, కిన్నెర హన్మంతు, కిన్నెర సాయి కిరణ్, సిరిపాటి వెంకటేష్, ఊర శివ తదితరులు పాల్గొన్నారు

# హక్కుల సాధనే లక్ష్యం.. రాష్ట్ర సదస్సులో ఉద్యోగుల గళం.

**రాష్ట్రస్థాయి పద్మశాలి ఉద్యోగుల సదస్సులో భద్రాద్రి జిల్లా ప్రతినిధులుసంఘ బలోపేతానికి రాష్ట్ర సదస్సు దోహదం చేస్తుంది.**

**జిల్లా అధ్యక్షుడు అనంతుల లక్ష్మీనారాయణ**




**భద్రాద్రి కొత్తగూడెం : జూన్ 26 వినోద్ మీడియా టుడే**
తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ( టి పి యుస్) రాష్ట్ర సంస్థాగత అధ్యక్షుడు ఈగ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి పద్మశాలి ఉద్యోగుల సదస్సులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకత్వం పద్మశాలి ఉద్యోగుల ఐక్యతను మరింత బలోపేతం చేస్తూ, ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సంక్షేమ కార్యక్రమాల అమలు, సేవా కార్యక్రమాల విస్తరణకు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి హాజరైన ప్రతినిధులతో కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులు సంఘ బలోపేతం, ఉద్యోగుల సంక్షేమం, భవిష్యత్ కార్యాచరణ, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై జరిగిన చర్చల్లో పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. రాష్ట్రస్థాయి సదస్సు సంఘ బలోపేతానికి దోహదపడుతుందని జిల్లా అధ్యక్షుడు అనంతుల లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. రాష్ట్ర సదస్సును విజయవంతంగా నిర్వహించిన రాష్ట్ర కమిటీకి జిల్లా కార్యవర్గ సభ్యులు అభినందనలు తెలిపారు. ఈ సదస్సులో జిల్లా అధ్యక్షుడు అనంతుల లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి దూలం నట్రాజ్, సంస్థాగత కార్యదర్శి పసునూతి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షురాలు కొండి పద్మజ, సంయుక్త కార్యదర్శి వన్నాల విద్యాసాగర్, నిర్వాహక కార్యదర్శి బాతాల వెంకటేశ్వర్లు, క్రియాశీలక సభ్యురాలు కొండి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ తాజుద్దీన్ ను ఘనంగా సన్మానించిన ఏటూరునాగారం జామియా మసీదు కమిటీ..



**ములుగు జిల్లా ఏటూరునాగారం జూన్26( మీడియా టుడే)**

ఇటీవలే ములుగు జిల్లా మైనార్టీ జిల్లా అధ్యక్షుడు గా ఎన్నికైన మహమ్మద్ తాజుద్దీన్ ను ఏటూరు నాగారం జామియా మసీదు కమిటీ ఘనంగా సన్మానించింది.ఈ సందర్భంగా జామియా మసీదు కమిటీ అధ్యక్షుడు సయ్యద్.అఫ్జల్ పాషా మాట్లాడుతూ.. ఏటూరు నాగారం మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ తాజుద్దీన్ ను మైనార్టీ జిల్లా అధ్యక్షుడు గా నియమించినందుకు చాలా సంతోషంగా ఉందని,మైనార్టీ అభివృద్ధికి తాజుద్దీన్ పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు మహబూబ్ ఖాన్,రజాక్, ఆరిఫ్, సలీం, సులేమాన్, షఫీ, వాజిద్, గుడ్డు,అబ్దుల్లా,యాకుబ్, అబూ బకర్ తదితరులు పాల్గొన్నారు.

## జూలై 5న భువనగిరిలో జరగనున్న "రాజ్యాధికార సమరభేరి"సభకు ఎస్సీ ఎస్టీ బీసీలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపు !

### టి ఆర్ పి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్



**భూపాలపల్లి మీడియా టుడే జూన్ 26**

జిల్లాలోని భూపాలపల్లి రూరల్ మండలంలోని కొంపల్లి, గొర్లవీడు గ్రామాల్లో శుక్రవారం తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ పర్యటించారు.ఈ సందర్భంగా గ్రామాల్లోని పలు కుల సంఘాల ప్రతినిధులను కలిసి, జూలై 5న భువనగిరిలో జరగనున్న "రాజ్యాధికార సమరభేరి" సభకు ఆహ్వాన పత్రికలనుఅందజేశారు. ఈ సభకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లాడుతూ, బీసీలకు జరుగుతున్న అన్యాయాలను వివరిస్తూ, రాబోయేరోజుల్లోరాజ్యాధికారమే లక్ష్యంగా ప్రతి కుల సంఘం నాయకుడు పనిచేయాలని పిలుపునిచ్చారు.78 ఏళ్ల స్వతంత్ర భారత చరిత్రలో, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాల్లో ఇప్పటివరకు ఒక్క బీసీ కూడా ముఖ్యమంత్రి కాలేదని పేర్కొన్నారు.2028 ఎన్నికల్లో 90 శాతానికి పైగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల ప్రజలు ఐక్యంగా నిలిచి బీసీముఖ్యమంత్రిసాధించేందుకు కృషి చేయాలని,సమాజంలోని ప్రతి వర్గానికి సముచితన్యాయం జరిగేలాఅందరూకలిసిపని చేయాలనిఆయనఅన్నారు. అనంతరంకులసంఘాల ఎద్దలుమాట్లాడుతూ,తీన్మార్ మల్లన్న చేస్తున్న పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. రాబోయే రోజుల్లో బీసీ ముఖ్యమంత్రి సాధన కోసం అందరినీ కలుపుకొని ముందుకు సాగితే 2028లో లక్ష్యాన్ని తప్పకుండా సాధించగలమని వారు విశ్వాసం వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలో టీఆర్పీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, కుల సంఘాల ప్రతినిధులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా ధార్మిక సెల్ లో నూతనశీగా నియమితులైన నాయకులు

### పార్టీ బలోపేతానికి సమన్వయంతో పని చేయాలని

### అధ్యక్షులు దీనేష్ పటేల్ కులాచారి ఆదేశం



**నిజామాబాదు జూన్26 (మీడియా టుడే ప్రతినిధి):**

భారతీయ జనతా పార్టీ ధార్మిక సెల్ విభాగంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన నాయకులు, ఈరోజు జిల్లా బీజేపీ అధ్యక్షులు దీనేష్ పటేల్ కులాచారి ని మర్యాదపూర్వకంగా కలిశారు. తమకు పార్టీలో కీలక బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, ధార్మిక కార్యక్రమాలను మరింతగా ప్రజల్లోకి తీసుకువెళ్తామని వారు ఈ సందర్భంగా తెలిపారుబీజేపీ ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్ –మెఘ సుబేదార్ , బీజేపీ ధార్మిక సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ – నవీన్ గున్నాల జిల్లా ధార్మిక సెల్ కో–కన్వీనర్లు – రాజేష్ చూడామణి శ్రీనివాస్ వర్మా , జిల్లా ధార్మిక సెల్ జాయింట్ కన్వీనర్లు – చంద్రకాంత్ బేరిడే , ప్రవీణ్ గున్నాల , ప్రతిభ భోస్లె కలిశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దీనేష్ పటేల్ కులాచారి నూతనంగా నియమితులైన నాయకులకు అభినందనలు తెలియజేసి, పార్టీ బలోపేతానికి సమన్వయంతో పని చేయాలని సూచించారు.

# యువత, విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

### తమ భవిష్యత్ ప్రణాళిక వైపు పయనించాలి - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

### హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ - జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ

### ఆలోచింపజేసిన విద్యార్థుల ప్రదర్శనలు



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ మీడియా టుడే, జూన్ 26**

డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈగల్ ఫోర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల్లో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలతో కలిగే నష్టాలపై జిల్లావ్యాప్తంగా విద్యాలయాల్లో వారం రోజులుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం, మాదక ద్రవ్యాల దుష్ప్రభావాల దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కార్యక్రమాన్ని అంబేద్కర్ చౌరస్తా వద్ద శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా నుంచి గాంధీ మీదుగా పద్మనాయక కల్యాణ మండపం వరకు నిర్వహించారు. అనంతరం మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలు, నష్టాలపై స్కూల్ విద్యార్థులు, సిరిసిల్ల నర్సింగ్ కళాశాల విద్యార్థుల ప్రదర్శనలు అందరినీ ఆలోచింపజేశాయి. డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. వివిధ స్టాళ్లను అతిథులు పరిశీలించి.. వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లల భద్రత.. డ్రగ్స్ కు అడ్డుకట్ట సే నో టూ డ్రగ్స్.. సే ఎస్ టూ లైఫ్ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని ప్రకటన చేశారని గుర్తు చేశారు ఇందులో భాగంగా డ్రగ్స్ ను నిర్మూలించేందుకు రాష్ట్రంలో ఈగల్ ఫోర్స్ ఏర్పాటు చేసి విస్తృతంగా దాడులు చేస్తుందని తెలిపారు. యువత, విద్యార్థులకు డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వివరించారు.యువత సన్మార్గంలో వెళ్లేలా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. యువత, విద్యార్థులు మత్తు పదార్థాల బాట ను వీడండి.. మైదానం బాట పట్టండి అని సీఎం పిలుపు నిచ్చారని గుర్తు చేశారు. యువత సన్మార్గంలో నడవాలని పిలుపు నిచ్చారు. ఈగల్ ఫోర్స్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా డ్రగ్స్ పై దాడులు, డ్రగ్స్ కు వ్యతిరేకంగా ర్యాలీలు, కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వివరించారు. పోలీస్ శాఖ శాంతి భద్రతల తో పాటు పోలీసులు రోడ్డు భద్రతా చర్యలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టారని, హెల్మెట్ ధరించాలని కార్లలో ప్రయాణించేవారు సీటు బెల్ట్ పెట్టుకోవాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహించారని, సామాజిక బాధ్యతగా డ్రగ్స్ వ్యతిరేక చర్యలు తీసుకుంటున్నారని అభినందించారు. యువత, విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో రాణించేలా ఒలింపిక్స్ లో పతకాలు సాధించేలా రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి స్పోర్ట్స్ యూనివర్సిటీ తీసుకువచ్చారని తెలిపారు. అలాగే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశారని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో సీఎం కప్ పేరిట జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆధ్వర్యంలో వివిధ ఆటల పోటీలు నిర్వహించి నైపుణ్యం ఉన్న క్రీడాకారులు వెలుగులోకి వచ్చేలా కృషి చేశారని అభినందించారు. యువత, విద్యార్థులు ఏదో ఒక హాబీ తో ఉండాలని సూచించారు.

### డ్రగ్స్ రహిత జిల్లా కోసం కార్యాచరణ

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. యువత, విద్యార్థులు తమకు నచ్చిన అంశాల్లో రాణించాలని పేర్కొన్నారు అందరికీ శారీరక, మానసిక ఆరోగ్యం చాలా అవసరమని వివరించారు. దేశంలో యువత ఎక్కువగా ఉన్నారని తెలిపారు. వారు అందరూ దేశ నిర్మాణంలో భాగస్వామ్యులు కావాలని పిలుపు నిచ్చారు. డ్రగ్స్ కు బానిస కావద్దని పేర్కొన్నారు. యువత, విద్యార్థులు ఖాళీగా ఉండవద్దని, తమకు నచ్చిన అంశాల్లో సమయం కేటాయించాలని సూచించారు. విద్యార్థులు చదువులో.. యువత తాము ఎంచుకున్న రంగం లేదా ఉద్యోగంలో ఉండాలని సూచించారు. ఎవరైనా మానసికంగా ఇబ్బంది పడితే సైకాలజిస్ట్ ను సంప్రదించాలని తెలిపారు. డ్రగ్స్ కు బానిస అయిన వారిని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి లో ఏర్పాటు చేసిన డీ అడిక్షన్ కౌన్సెలింగ్ కేంద్రం కు తరలించాలని సూచించారు. డ్రగ్స్ వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా డ్రగ్స్ తీసుకున్నట్లు దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. విద్యార్థులు యువత తమ అనుకున్న లక్ష్యాలు సాధించాలని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. జిల్లాలోని అన్ని విద్యాలయాలు, అన్ని గ్రామాలు మున్సిపాలిటీలు డ్రగ్స్ రహితం కావాలని పేర్కొన్నారు. ఆ దిశగా పక్కా కార్యాచరణ ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. ఈగల్ ఫోర్స్ టోల్ ఫ్రీ నంబర్ 1908, కంట్రోల్ రూం నంబర్ 8712671111, 112 నంబర్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీధర్ బాబు, డీఎస్పీలు నాగేంద్రచారి, శ్రీనివాసులు, ఎస్ బీ డీఎస్ పీ వెంకటేశ్వర్లు, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, తహసీల్దార్ మహేష్, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

# రౌడీషీటర్లకు డీఎస్పీ అరుణ్ కుమార్ కౌన్సిలింగ్

### - పద్ధతి మార్చుకోండి.. లేకపోతే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు

**భద్రాచలం, జూన్ 26 (మీడియా టుడే):**

భద్రాచలం పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు భంగం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్ హెచ్చరించారు. శుక్రవారం భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్‌లో రౌడీషీటర్లకు ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించి వారి ప్రవర్తన, జీవన విధానంపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఒక్కో రౌడీషీటర్‌తో వ్యక్తిగతంగా మాట్లాడిన డీఎస్పీ, ప్రస్తుతం వారు అనుసరిస్తున్న జీవన విధానం, గతంలో నమోదైన కేసులు, భవిష్యత్తులో వారి ప్రవర్తన ఎలా ఉండాలనే అంశాలపై ఆరా తీశారు. గత నేరాలను పూర్తిగా విడిచిపెట్టి సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా జీవించాలని సూచించారు.పట్టణంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలు, బెదిరింపులు, గొడవలు, వసూళ్లు, ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రతి రౌడీషీటర్ కదలికలపై పోలీసులు నిరంతరం నిఘా ఉంచుతున్నారని, చట్టాన్ని ఉల్లంఘించే ప్రయత్నం చేసినా వెంటనే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మంచి ప్రవర్తన కనబరిచి, సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించే వారిని రౌడీషీటర్ల జాబితా నుంచి




తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అయితే పాత పద్ధతినే కొనసాగిస్తూ నేరాలకు పాల్పడితే కఠిన చర్యలతో పాటు రౌడీషీట్‌ను మరింత కట్టుదిట్టంగా అమలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీఐ నాగరాజు, ఎస్ఐలు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు భరోసా పొందాలంటే బ్యాంకు వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలి

### - రైతులకు వ్యవసాయ శాఖ కీలక సూచనలు

**మణుగూరు, జూన్ 26(మీడియా టుడే)**

తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం ప్రయోజనాలు సకాలంలో రైతులకు అందేలా బ్యాంకు ఖాతా వివరాలను వెంటనే నమోదు చేయాలని మణుగూరు మండల వ్యవసాయ శాఖ సూచించింది. అర్హులైన రైతులు తమ సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) వద్ద అవసరమైన పత్రాలతో బ్యాంకు వివరాలను నమోదు లేదా సవరణ చేయించుకోవాలని కోరింది.కొత్తగా పట్టాదార్ పాస్‌బుక్ పొందిన రైతులు, గత సీజన్‌లో డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) చెల్లింపులు విఫలమైన రైతులు, నాలుగు సీజన్లకు పైగా బ్యాంకు ఖాతా వివరాలు నమోదు చేయని రైతులు, పాత పట్టాదార్ పాస్‌బుక్ కలిగి ఉండి ఇప్పటివరకు బ్యాంకు వివరాలు నమోదు చేయని రైతులు తప్పనిసరిగా తమ బ్యాంకు వివరాలను సమర్పించాలని అధికారులు తెలిపారు.అలాగే కొత్తగా జారీ అయిన పట్టాదార్ పాస్‌బుక్ కలిగిన రైతులు, ప్రస్తుతం నమోదు చేసిన బ్యాంకు ఖాతాను మార్చుకోవాలనుకునే రైతులు ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్‌బుక్, బ్యాంకు పాస్‌బుక్ జిరాక్స్ ప్రతులతో సంబంధిత ఏఈఓను సంప్రదించి బ్యాంకు వివరాలను నమోదు లేదా సవరణ చేయించుకోవాలని సూచించారు.రైతు భరోసా పథకం నిధులతో పాటు ఇతర ప్రభుత్వ ప్రోత్సాహకాలు నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ కావాలంటే సరైన బ్యాంకు వివరాలు నమోదు చేయడం తప్పనిసరి అని వ్యవసాయ శాఖ స్పష్టం చేసింది. అర్హులైన రైతులందరూ ఆలస్యం చేయకుండా తమ వివరాలను నమోదు చేసుకుని ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందాలని కోరింది.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రాహుల్ రెడ్డి, మణుగూరు వ్యవసాయ విస్తరణ అధికారి డాక్టర్ కొమరం లక్ష్మణరావు, వ్యవసాయ విస్తరణ అధికారి హారిక రైతులకు పథకంపై అవగాహన కల్పించారు.

## ఘనంగా డాక్టర్ బి.వి.చారి జన్మదిన వేడుకలు

### హమాలీ ఆవిర్భావ సభకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని

### కేటీఆర్‌ను ఆహ్వానించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ జూన్ 26( మీడియా టుడే):**

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాజీ మంత్రి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ని మర్యాదపూర్వకంగా కలిసి, జూలై 6 వ మల్లాపూర్‌లోని వీఎన్ఆర్ గార్డెన్ విఎన్ఆర్ గార్డెన్ లో నిర్వహించనున్న హమాలీ ఆవిర్భావ సభకు ముఖ్య అతిథిగా హాజరై సభను విజయవంతం చేయాలని ఆహ్వానించారు.ఈ సందర్భంగా హమాలీ కార్మికుల సంక్షేమం వారి సమస్యలు, సంఘం చేపడుతున్న కార్యక్రమాల గురించి కేటీఆర్ కి వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, హమాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హమాలీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హబ్సిగూడ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు డాక్టర్. బి. వి. చారి పుట్టిన రోజు సందర్భంగా కేటీఆర్ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా పీర్ల పండుగ

**మహబూబ్‌నగర్. జూన్26(మీడియా టుడే):-**

మహబూబ్‌నగర్ జిల్లా గండిడ్ మండల పీర్ల పండుగ ఒక విశిష్టమైన స్థానాన్ని కలిగి ఉంది. ముస్లింల పండుగ అయినప్పటికీ ఇక్కడ పల్లెల్లో హిందూ ,ముస్లిం కలిసికట్టుగా ఈ పండుగను జరుపుకోవడం ప్రత్యేకత. ఫీర్లు అంటే యుద్ధంలో అమరులైన వీరుల జ్ఞాపకార్థం విగ్రహా రూపాలను పీర్లు లేదా ఆహం అని పిలుస్తారు. పీర్లు గ్రామంలో అత్యంత వైభవంగా డబ్బులతో గ్రామాల్లో ఊరేగింపు గా బొడ్డెమ్మలు, ఆటపాటలతో నిప్పుల గుండంపై నడుచుకుంటూ తమ భక్తిని చాటుకుంటారు, పలు గ్రామాల్లో లౌకికత్వాన్ని ఆకట్టుకునే విధంగా ఈ పండుగను జరుపుకోవడం విశేషము అని గండేడ్ సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు భగవంతు రెడ్డి తెలిపారు.



# డ్రగ్స్ నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

## ఎస్ఐ రామన్ గౌడ్



**మీడియా టుడే న్యూస్ జూన్ 26**

డ్రగ్స్ వంటిమహమ్మారిని నిర్మూలించడంలో ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని ఎస్ఐ రామన్ గౌడ్ పిలుపు నిచ్చారు. డ్రగ్స్ నిర్మూలనలో భాగంగా శుక్రవారం చిన్నంబావి మండల కేంద్రమైన వివేకానంద పాఠశాల విద్యార్థులతో పోలీసులుమానవహారం చేపట్టి డ్రగ్స్ నిర్మూలించడం కోసం ప్రతి ఒక్కరం బాధ్యతతో నడుం బిగించాలని విద్యార్థులు ప్రతిజ్ఞ చేస్తూ ప్రజలను కోరారు. సందర్భంగా ఎస్ఐ రామన్ గాడు మాట్లాడుతూ.. డ్రగ్స్ సేవించడం వల్ల యువత చెడు వ్యసనాలకు లోనై మత్తులో పడి కన్న తల్లిదండ్రులను కుటుంబ సభ్యులను మరిచి వారి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని నేటి యువత రేపటి భావితరాలకు ఆదర్శం కావాలని అన్నారు. డ్రగ్స్ వాడడంతో కుటుంబాలకు దూరమై తన జీవితాన్ని వారి చేతుల ద్వారా నాశనం చేసుకోవడం జరుగుతుందని భారతదేశానికి వెలుగునిచ్చే యువత జీవితాలు చీకట్లో మగ్గరాదని ఆదర్శంగా ఉండాలని డ్రగ్స్ నిర్మూలించాలని కోరారు.గ్రామాలలో యువత ఎవరైనా డ్రగ్స్ ను వాడుతున్నట్లు గ్రామ ప్రజలకు సమాచారం తెలిసిన వెంటనే నేరుగా పోలీస్ స్టేషన్కు ఫోన్ చేసి సమాచారం అందించడంతో మీరు కూడా నిర్మూలనకు సహకరించినట్లేనని ఆయన అన్నారు." సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచబడుతుందని సమాచారం అందించి గ్రామ ప్రజల ఆరోగ్యాలను కుటుంబాలను కాపాడడం కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.డ్రగ్స్ నిర్మూలన కోసం ర్యాలీ తీస్తున్న పోలీసులు విక్రయించిన సేవించిన వారిపై ప్రభుత్వపరమైన కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గ్రామాలలో యూనిఫామ్ లేని పోలీసులు యువకులు అని యువకులు గ్రామానికి ఆదర్శంగా ఉండాలని గ్రామాలలో కల్తీ విక్రయాలను అరికట్టడం కోసం యువత ముందుండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పోలీసులు రాంబాబు. పార్వతి .పాఠశాల ప్రిన్సిపల్ లింగస్వామి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రైతు భరోసా రావాలంటే జూలై 05 లోపు బ్యాంక్ ఖాతా వివరాలు నవీకరించుకోవాలి

## వ్యవసాయ అధికారి" పి. హరిప్రసాద్ బాబు

**మీడియా టుడే న్యూస్, గీసుగొండ,జూన్ 26**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా వానాకాలం 2026 పథకం కింద అర్హులైన రైతులందరూ తమ బ్యాంక్ ఖాతా వివరాలు, మొబైల్ నంబర్ల వివరాలను జూలై 05, 2026 లోపు తప్పనిసరిగా నవీకరించుకోవాలని గీసుగొండ మండల వ్యవసాయ అధికారి" పి. హరిప్రసాద్ బాబు" కోరారు.ప్రభుత్వం ఎకరానికి సంవత్సరానికి రూ.12,000 పెట్టుబడి సహాయాన్ని నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో డీబీటీ ద్వారా జమ చేయనున్నట్లు తెలిపారు.గత సీజన్లలో సాంకేతిక కారణాలతో రైతు భరోసా అందని రైతులు,కొత్తగా పట్టాదారు పాసుపుస్తకాలు పొందిన రైతులు, గత నాలుగు సీజన్లుగా బ్యాంక్ ఖాతా వివరాలు నమోదు చేయని పాత పట్టాదారులు.వీరందరూ తమ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి ని సంప్రదించి వివరాలు నమోదు చేయించుకోవాలి.సమర్పించాల్సిన పత్రాలు1. పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్2. బ్యాంక్ పాస్‌బుక్ మొదటి పేజీ జిరాక్స్, మొబైల్ నంబర్ వివరాలు.ూజుూ నమోదు చేసిన వివరాలను 24 గంటల్లోపు మండల వ్యవసాయ అధికారి ధృవీకరించాల్సి ఉంటుంది. కాబట్టి రైతులు ఆలస్యం చేయకుండా వివరాలు అందజేయాలి.ూజుూల సంప్రదింపు వివరాలు:1. గీసుగొండ క్లస్టర్ -- ఏఈఓ ఎం. కావ్య 92810082842. ధర్మారం క్లస్టర్ -- ఏఈఓ ఎం. కావ్య76718755583. ఎలుకుర్తి హవెలి క్లస్టర్ -- ఏఈఓ పి. స్మిత 99597994484. మొగిలిచర్ల క్లస్టర్ -- ఏఈఓ రాజేష్ 92810082885. విశ్వనాధపురం క్లస్టర్ -- ఏఈఓ అఖిల 7842588366అర్హులైన రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఓటర్లు తమ సూక్ష్మ వివరాలను సార్ లో పొందుపరచుకోవాలి

## సర్పంచ్, భగవంతు రెడ్డి.

**మహబూబ్‌నగర్. జూన్26(మీడియా టుడే):-**





ఓటర్లు తమ వివరాలను ఏన్యూమరేషన్ పత్రాలలో పొందుపరచుకోవాలి అని సర్పంచ్ భగవంతు రెడ్డి. శుక్రవారం గండీడ్ మండల కేంద్రంలోని ఇంటింటికి తిరిగి ఓటర్లు ఏన్యూమరేషన్ పంపిణీ చేశారు. ఓటర్లు తమ ఓటర్ వివరాలలో తప్పులు సరిదిద్దుకోవడం. మరణించిన వారి పేర్లను శాశ్వతంగా తొలగించడం. ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా పొందుపరిచే విధంగా బి ఎల్ ఓ నహేదాబేగం, వేపూరి చెన్నమ్మ లకు ఇంటింటి తిరిగి ఓటర్ అభ్యర్థుల సూక్ష్మ సమాచారంను నమోదు చేసే విధంగా ప్రతి ఒక్కరు వారికి సహకరించాలని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్ చెన్నయ్య, బాబ్రీ, జగన్మోహన్ గౌడ్ ర్యాకం కేశవులు, వెంకటయ్య, అత్తర్ మహ్మద్ హుస్సేన్, జిలాని, సిరాజ్ , సాజిద్ ,సలీం తదితరులు పాల్గొన్నారు.

# దాచారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పెయింటింగ్ కోసం (గ్రీన్ కో ఎనర్జీస్ ఫౌండేషన్) 1,33000 విలువగల సామాగ్రి ఆర్థిక సహాయం



ఇల్లంతకుంట మండల రిపోర్టర్ మీడియా టుడే, జూన్ 26:
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల దాచారం కు గ్రీన్ కో ఎనర్జీస్ ఫౌండేషన్ రూపాయలు 1,33,000 /- విలువగల పెయింటింగ్ సామాగ్రిని అందజేసారు.పెయింటింగ్ కోసం సహకరించిన గ్రీన్ కో ఎనర్జీస్ ఫౌండేషన్ కు గ్రామ సర్పంచ్ కుడుముల రేణుక నాగరాజు, పాలకవర్గం సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ కుడుముల రేణుక నాగరాజు ఉప సర్పంచ్ అనిత గ్రీన్ కో ప్రతినిధులు అజిత్, గణేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల గౌడ్ , గ్రామస్తులు రమేష్ సురేష్, రమాకాంత్, హారిక పాల్గొన్నారు

# ఊట్కూర్ జనసంద్రం

**ఊట్కూరు, జూన్ 26**

నారాయణపేట జిల్లా ఊట్కూరులో మొహర్రం ఉత్సవాలు శుక్రవారం వైభవంగా జరిగాయి. తెల్లవారు జామున 5 గంటలకు ప్రారంభమైన పగలు సవారీ గ్రామ వీధుల గుండా కొనసాగుతూ 10 గంటల వరకు కొనసాగింది. సాయంత్రం 6 గంటలకు ప్రారంభమైన రాత్రి సవారీ రాత్రి 10 గంటల ప్రాంతంలో చెరువు కట్ట అలుగు వద్దకు చేరడంతో ఉత్సవాలు ముగిశాయి. ఉత్సవాల కోసం వలస పోయిన వారు, ఇతర రాష్ట్రాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో పీర్ల మసీదు ప్రాంతం గురువారం రా త్రి నుంచే భక్తులతో కిటకిటలాడింది. సవారీలకు భ క్తులు తరలొచ్చి, మొక్కులు చెల్లించుకున్నారు. పొ ట్టేళ్లు కోశారు. కొందరు భక్తులు వెండి ఊయలలు, ద ట్టీలను సమర్పించారు. డప్పు దరువులు, బ్యాండ్‌మేళాలతో ఊరేగింపు ఉత్సాహంగా సాగింది. తమ్ముడు హుస్సేన్ వెంట అన్న హసన్ పీరు వెళ్తుంటే దారి పొడవుగా భక్తులు కాళ్లకు నీళ్ళుపోస్తూ, దీవెనలు పొందారు. అనంతరం నారాయణ పాఠశాల సమీపంలో పీర్లలను పట్టేవారి వంశంలో పుట్టిన మగబిడ్డను ఏటా మాదిరిగా ఊయలలో వేసే ఘట్టం ఆకర్షణగా నిలిచింది. రాత్రి సవారి ఊరేగింపు అనంతరం పెద్ద చెరువు అలుగు కట్టపై విషాదకరమైన వాతావరణంలో ఉత్సవాలు ముగిశాయి. ప్రాణత్యాగం చేసిన హసన్-హుస్సేన్‌లతో పాటు మృతి చెందిన తమ కుటుంబ సభ్యులను తలుచుకుని మహిళా



భక్తులు బోరున విలపించారు. రోషన్ అలీ దర్గాను భక్తులు దర్శించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే చిట్టెంతో పాటు కాంగ్రెస్ మండల నాయకులు పీర్లలకు పూల చాద ర్లు, దట్టీలను సమర్పించారు. పులిమామిడి, పెద్దజట్రం, నిడుగుర్తి గ్రామాల్లోనూ పీర్ల ఉత్సవాలు వైభవంగా జరిగాయి. నారాయణపేట డీఎస్పీ లింగయ్య, మఖ్తల్ సీఐ రాంలాల్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ఊట్కూర్ ఎస్ఐ రమేశ్, వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

# కార్తెలు పోయే.. కాలం రాదాయే..

**, కరీంనగర్ :**మృగశిర కార్తె ఆరంభంలోనే కురిసే ఒకటిరెండు వానలతో పత్తి విత్తనాలు విత్తుకొని రైతులు సాగు పనులకు శ్రీకారం చుడతారు. మృగశిర పోయి ఆరుద్ర కార్తె వచ్చి మూడు రోజులు గడిచినా వర్షాల జాడలేదు. రుతుపవనాలు రాష్ట్రమంతా విస్తరించాయని, ఈవారం విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ ప్రకటించింది. జిల్లాలో ఎక్కడో ఒక చోట ఒకటిరెండు మిల్లీమీటర్ల వర్షం తప్ప సాగుకు అవసరమయ్యే వర్షాలు పడకపోవడంతో పత్తి విత్తనాలు వేసే పరిస్థితి లేదు. ప్రతియేటా జూన్ నెలాఖరు వరకు ఒకవైపు విత్తనాలు వేయడం పూర్తయ్యేది. 50 శాతం విత్తనాలు మొలకెత్తే పరిస్థితి ఉండేది. ఈ సంవత్సరం అందుకు భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయి. జూలై 10వరకు వర్షాలు పడి విత్తనాలు వేయడం పూర్తికాని పక్షంలో కాలం ఎత్తిపోయే అవకాశముంది. ఇదే జరిగితే పత్తిసాగు స్థానే ప్రత్యామ్నాయ సాగు చేపట్టవలసి వస్తుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### జిల్లాలో రెండో ప్రధాన పంట

జిల్లాలో వరి తర్వాత వర్షాకాలం పత్తిని ప్రధాన పంటగా సాగు చేస్తారు. యాసంగిలో మొక్కజొన్న, పత్తి స్థానంలో సాగవుతుంది. జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో వర్షాకాలం పత్తి సాగు చేసి దానిని తీసిన తర్వాత మొక్కజొన్న సాగు చేస్తారు. జూన్ మొదటిరెండు వారాల్లో పత్తి విత్తనాలు పడితేనే ఆ తర్వాత మొక్కజొన్న సాగుకు వీలవుతుంది. ప్రస్తుతం జూలై 15 వరకు కూడా పత్తి విత్తనాలు పడతాయో లేదో అన్నది ప్రశ్నార్థకంగా మారడంతో రెండుపంటలు తీసే రైతులు మక్కసాగుపై ఆశలు వదులుకుంటున్నారు. జిల్లాలో సాధారణ పత్తి సాగు విస్తీర్ణం 48 వేల నుంచి 54 వేల ఎకరాల వరకు ఉంటుంది. పత్తి విత్తనాలు వేయడానికి ఎద్దైనా ఒక ప్రాంతంలో కనీసం 60 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైతేనే భూమి పదనుకు వచ్చి విత్తనాలు మొలకెత్తే అవకాశముంటుంది. ప్రస్తుతం నైరుతి రుతు పవనాలు వచ్చిన తర్వాత జిల్లాలోని 16 మండలాల్లో వర్షాలు కురిసి సగటు వర్షపాతం 6 సెంటీమీటర్లు కూడా నమోదు కాలేదు. దీంతో పత్తి విత్తనాలు వేయలేక పోయారు. మృగశిర కార్తెలో కొందరు అడపాదడపా కురిసిన చిరుజల్లులకు విత్తనాలు వేశారు. ఆ విత్తనాలు ఇప్పుడు మొలకెత్తకుండా డబ్బులు వృ?థా అయిపోయాయి. ప్రస్తుత ఎల్‌నినో వాతావరణ పరిస్థితుల్లో మరో 15 రోజులు గడిచినా వర్షాలు పడకపోతే పత్తిసాగుపై



ఆశలు వదులుకోవలసిందే.

### విత్తనాలు కొనేవారే లేరు

జిల్లాలో ఈసీజన్‌లో 52,938 ఎకరాలు పత్తి సాధారణ సాగు విస్తీర్ణం కాగా 48వేల ఎకరాలలో పత్తి సాగు చేస్తారని వ్యవసాయశాఖ అంచనా వేసింది. గత వానా కాలంలో 46,348 ఎకరాల్లో సాగుకావడంతో ఈ అంచనాకు వచ్చింది. ఈ విస్తీర్ణంలో సాగు కోసం 450 గ్రాముల విత్తనాల ప్యాకెట్లు 1,20,000 అవసరమవుతాయని వ్యవసాయశాఖ భావించింది. ఆ మేరకు విత్తన వ్యాపారులు విత్తనాలను అందుబాటులో ఉంచారు. వర్షాభావపరిస్థితుల నేపథ్యంలో ఇప్పటి వరకు 10 నుంచి 15శాతం విత్తనాలు మాత్రమే అమ్ముడైనట్లు వారు తెలిపారు.

### ప్రత్యామ్నాయ సాగు కూడా అనుమానమే..

వర్షాలు ఆలస్యమైతే జిల్లాలో 5,294 ఎకరాల్లో పతి సాగుకు బదులుగా కందులు, పెసర, బబ్బెర్ల సాగుకు మారాలని వ్యవసాయశాఖ సూచిస్తున్నది. 882 ఎకరాల్లో 71 క్వింటాళ్ల కంది, 2,647 ఎకరాల్లో 265 క్వింటాళ్ల బబ్బెర విత్తనాలు అవసరమవుతాయని వ్యవసాయ శాఖ భావించింది. ఆ మేరకు విత్తనాలను అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించింది. 50 వేల ఎకరాల సాగుకు బదులు ఐదు వేల ఎకరాల ప్రత్యామ్నాయ సాగునే వ్యవసాయశాఖ ప్రతిపాదించింది. వర్షాలు కురిసి సాగు పూర్తిగా జరిగితేనే తప్ప ప్రత్యామ్నాయ సాగుతో ఫలితమేమి పెద్దగా ఉండదని రైతులు అంటున్నారు.

# అర్హుల లెక్క తేలుతోంది..



**, సిరిసిల్ల :** బడుగు, బలహీన వర్గాలకు జాతీయ, సాంఘిక భద్రతా పథకం ద్వారా అందిస్తున్న చేయూత పింఛన్‌దారుల్లో మరణించిన వారికి సంబంధించిన పింఛన్ సొమ్ము కుటుంబ సభ్యులు పొందుతున్న సందర్భాలు ఉన్నాయి. మరోవైపు వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు వివిధ వృత్తుల్లో ఉన్నవారు పొందుతున్న చేయూత పింఛన్లలో అనర్హులను గుర్తించే దిశగా ప్రభుత్వం తాజాగా సజీవ నిర్ధారణ సర్వే (లైవ్ అథెంటిఫికేషన్) నిర్వహిస్తోంది. ఈనెల 15తోనే గడువు ముగిసినా ప్రభుత్వం ఈనెల చివరి తేదీ 30వరకు సర్వే కొనసాగించే విధంగా ఆదేశాలు ఇచ్చింది. రాజన్న సిరిసిల్ల జిల్లా రాష్ట్రస్థాయిలో లైవ్ అథెంటిఫికేషన్ ద్వారా నిర్ధారణ సర్వేలో ముందు వరుసలో నిలిచింది. జిల్లాలో ఇప్పటికే 98.59 శాతం సర్వేను పూర్తి చేశారు. సర్వేలో రాజన్న సిరిసిల్ల జిల్లా రాష్ట్రంలో మూడో స్థానంలో ఉంది. సర్వేలో మరణించిన వారు, స్థానికంగా ఆచూకీ లభించని పింఛన్ లబ్ధిదారులను గుర్తించారు. మృతిచెందిన వారి పింఛన్ లబ్ధిదారుల సొమ్మును జూలై మాసంలో నిలిపివేయనున్నారు.

### జిల్లాలో మృతిచెందిన లబ్ధిదారులు 2551 మంది

జిల్లాలో చేయూత పింఛన్లు పొందుతున్న వారిలో అనర్హులను లెక్క తేల్చి అసలైన లబ్ధిదారులను గుర్తించే ప్రక్షాళన చివరి దశకు చేరుకుంది. జిల్లాలో 260 గ్రామాలు, సిరిసిల,?ల వేములవాడ మున్సిపాలిటీలో గ్రామీణ ప్రాంతాలు, సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలో పకడ్బందీగా చేయూత పింఛన్ల పునఃపరిశీలన ప్రక్రియ మరో నాలుగు రోజుల్లో ముగుస్తోంది. ప్రతి పింఛన్‌దారుల గుర్తింపు కోసం లైవ్‌నెస్ అథెంటిఫికేషన్ యాప్ విధానం తీసుకొచ్చింది. ఇప్పటివరకు గ్రామీణ ప్రాంతాల్లో పోస్ట్ ఆఫీస్‌ల ద్వారా అందించే పింఛన్లు ఫేస్ రికగ్నేషన్ సాఫ్ట్వేర్(ఎఫ్ఆర్ఎస్), బయోమెట్రిక్ ద్వారా పింఛన్ ఇస్తున్నారు. బ్యాంకుల్లో పింఛన్ తీసుకునే వారికి ప్రతినెల సాంకేతిక తనిఖీలు లేకుండానే ఖాతాలో జమవుతున్నాయి. ఇందులో ఎక్కువగా మరణించిన వారి, జిల్లా నుంచి వెళ్లిపోయిన వారి ఖాతాల్లోనూ డబ్బులు జమవుతున్నాయి. వాటిని ఇతరులు తీసుకుంటున్న సందర్భాలు వెలుగుచూశాయి. ఈ క్రమంలోనే సాంకేతిక ఆధారంగా పింఛన్ డబ్బులు అందించే విధంగా చర్యలు మొదలు కావడంతో అనర్హుల పింఛన్లు తొలగిపోనున్నాయి. జిల్లాలో చేయూత పథకంలో 1,08,986 వివిధ రకాల పింఛన్ లబ్ధిదారులు ఉన్నారు. ప్రభుత్వం జరుపుతున్న సజీవ నిర్ధారణ సర్వేలో 99,597 మంది పింఛన్ లబ్ధిదారుల అర్హులుగా ఉన్నారు. సర్వేలో 2,551 మంది పింఛన్ లబ్ధిదారులు మృతిచెందినట్లు గుర్తించారు. వివిధ కారణాలతో పరిశీలనలో 7,850 పింఛన్లు ఉన్నాయి. బయోమెట్రిక్, ఫేస్ రికగ్నైజేషన్ ద్వారా కాని వారు 2,336 మంది ఉన్నారు, నిర్ధారణ కానివి 948 మంది, ఆధార్ ధ్రువీకరణ సరిగా లేనివి 101 మందివి ఉన్నాయి. చేయూత పింఛన్ల సర్వేలో వివిధ కారణాలతో కాని లబ్ధిదారులు కూడా ఆందోళన పడాల్సిన అవసరం లేదని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం కేవలం మరణించిన వారి పింఛన్లు మాత్రమే జాబితాల నుంచి తొలగించి మిగతా వాటిని పరిశీలించిన అనంతరమే తొలగిస్తారు.జిల్లాలో పింఛన్ సజీవ నిర్ధారణ సర్వే వివరాలివీ..మండలం లబ్ధిదారులు అర్హులు మృతులుఇల్లంతకుంట 7,997 7,431 191రుద్రంగి 2,848 2,533 101వేములవాడ రూరల్ 2,785 2,592 32కోనరావుపేట 9,123 8,420 214గంభీరావుపేట 11,221 10,089 182బోయిన్‌పల్లి 6,706 6,043 215సిరిసిల్ల మున్సిపాలిటీ 20,512 19,064 482ముస్తాబాద్ 10,425 9,426 202ఎల్లారెడ్డిపేట 11,065 10,162 276వీర్నపల్లి 2,088 1,891 76వేములవాడ 1,775 1,501 76తంగళ్ళపల్లి 8,903 8,166 159చందుర్తి 6,888 6,277 153వేములవాడ మున్సిపాలిటీ 6,650 6,002 192మొత్తం 1,08,986 99,597 2,551

# మీసేవలో డిజిటల్ రసీదులు

**సిద్దిపేట:** మీసేవ కేంద్రాల్లో సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకున్నప్పుడు ఇచ్చే కాగితపు రసీదులకు కాలం చెల్లింది. పారదర్శకమైన, వేగవంతమైన పేపర్‌లెస్ పాలనలో భాగంగా జిల్లా యంత్రాంగం కీలక నిర్ణయం తీసుకుంది. ఎలక్ష?ట్రనిక్ సర్వీస్ డెలివరీ (మీసేవ) కమిషనర్ ఆదేశాల మేరకు, ఈ నెల 19 నుంచి కాగితపు రసీదుల స్థానంలో డిజిటల్ రసీదుల విధానాన్ని ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది. జిల్లాలోని 192 మీసేవ కేంద్రాల్లో ఇకపై కాగితపు ప్రింట్లు ఇవ్వకూడదని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

### మొబైల్‌కే అక్నాలెడ్జ్‌మెంట్ లింక్

కొత్త విధానంలో భాగంగా, దరఖాస్తుదారులు ఇకపై తమ మొబైల్ నంబర్లను మీసేవ ఆపరేటర్లకు స్పష్టంగా అందించాల్సి ఉంటుంది. దరఖాస్తు ప్రక్రియ పూర్తయిన వెంటనే, దరఖాస్తుదారుని రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు ఎస్ఎంఎస్ ద్వారా ఒక హైపర్‌లింక్ చేరుతుంది. అందులో అప్లికేషన్ నంబర్, సేవ పేరు, చెల్లించిన ఫీజు వంటి పూర్తి వివరాలు ఉంటాయి. పౌరులు ఆ లింక్‌పై క్లిక్ చేసి తమ రసీదును ఎప్పుడైనా వీక్షించవచ్చు, డౌన్‌లోడ్ చేసుకోవచ్చు లేదా అవసరమైతే ప్రింట్ తీసుకోవచ్చు. సర్టిఫికెట్ చేతికి అందే వరకు ఈ ఎస్ఎంఎస్?ను సురక్షితంగా ఉంచుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

### ంతీస1.యజూస్త్రరీసెండ్ సౌకర్యం అందుబాటులో

మొబైల్‌కు వచ్చిన ఎస్ఎంఎస్ పొరపాటున డిలీట్ అయినా లేదా సాంకేతిక కారణాలతో పోయినా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు స్పష్టం చేశారు. మీసేవ అప్లికేషన్‌లో అటువంటి ఎస్ఎంఎ?సను తిరిగి పంపించే వెసులుబాటును అందుబాటులోకి తెచ్చారు. దరఖాస్తుదారులు కోరితే, సంబంధిత మీసేవ ఆపరేటర్లు మళ్లీ ఆ మెసేజ్‌ను పంపేలా సాంకేతిక సహాయం అందిస్తారు. జిల్లాలో నెలకు సుమారు 6 వేల వరకు క్యాస్ట్, ఇన్కమ్ వంటి సర్టిఫికెట్ల కోసం వచ్చే దరఖాస్తుదారులకు ఈ డిజిటల్ విధానం ఎంతో మేలు చేకూర్చనుంది.

### మీ సేవ కేంద్రాల్లో పేపర్ రసీదుకు స్వస్తి

మీ సేవ కేంద్రాల్లో పేపర్ రసీదు ఇచ్చే పద్ధతికి స్వస్తి పలుకుతున్నాం. కాగిత రహిత పాలనే ధ్యేయంగా నూతన విధానం అమలు చేస్తున్నాం. దీనికి సంబంధించిన ఉత్తర్వులను ఇప్పటికే మీ సేవ కేంద్రాల నిర్వాహకులకు అందజేశాం. దరఖాస్తుదారులు స్కాన్ చేసి తమ పత్రాలతో మీసేవ నిర్వాహకులు దరఖాస్తు చేస్తారు. దరఖాస్తుదారులు పత్రాలను తిరిగి ఆ కార్యాలయాల్లో ఇవ్వకూడదు.